

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 312 • పేజీలు : 12 • ఆదివారం 4 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00

Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


- అర్జీలు సమర్పించేందుకు భారీగా జనం రాక
- ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి వినతులు స్వీకరించిన సీఎం చంద్రబాబు
- ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి హామీ...
- అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదు
- వినతులు అన్నింటినీ పరిష్కరించడమే తమ లక్ష్యం
- ఎక్కువగా రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులేనని వెల్లడి..
- కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటాం..
- రికార్డులను తారుమారు చేశారు
- రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు..
- వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం.
- రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తాం.
- సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తాం.
- వినతులు స్వీకరించిన అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు





## ప్రజలందరి సమస్యలు



# తీరుస్తా..

ఫిర్యాదులు సమర్పించేందుకు వచ్చిన ప్రజలతో కిటకిటలాడి ఎన్టీఆర్ భవన్..

**అమరావతి, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చారు. ఆయన్ను కలిసి వినతి పత్రాలు సమర్పించేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన వారితో ఎన్టీఆర్ భవన్ కిటకిటలాడింది. ప్రతి ఒక్కరి దగ్గరికి వెళ్లి చంద్రబాబు వినతులు స్వీకరించారు. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నామంటూ పలువురు ఆయనకు - మిగతా 7లో

## భారత్‌లో వ్యవసాయానికి

# పెద్దపీట

- అంతర్జాతీయ వ్యవసాయ ఆర్థికవేత్తల సదస్సు
- సదస్సులో పాల్గొన్న 75 దేశాల ప్రతినిధులు
- ప్రపంచ ఆహార భద్రతకు భారత్ కృషి చేస్తోంది
- భారత్‌లో ఆహార నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి
- సమగ్ర వ్యవసాయ విధానంపై ఫోకస్ పెట్టాం
- ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ,ఆగస్టు 3: ఆహార నిల్వలు భారత్‌లో సమృద్ధిగా ఉన్నాయని, ప్రపంచ ఆహార భద్రతకు దేశం కృషి చేస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దిల్లీలో నిర్వహిస్తున్న 32వ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చర్ ఎకనామిక్స్ (ఐసీఏఈ) సదస్సుని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. కేంద్రం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్లో సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించామన్నారు. ప్రస్తుతం పాలు, పప్పుదినుసులు, సుగంధ ద్రవ్యాల - మిగతా 7లో



## డిబేట్‌కు సై..



అధ్యక్ష అభ్యర్థుల మధ్య చర్చ

కమలతో చర్చకు సిద్ధమన్న ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 3 :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమోక్రటిక్ పార్టీ తరఫున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమెతో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీకరించారు. ఈ విషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. సెప్టెంబరు 4న ఫాక్స్ న్యూస్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారిస్‌తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఏబీసీ - మిగతా 7లో

## హెల్త్ వర్సిటీ పేరు మార్పు

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీగా గెజిట్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

**అమరావతి,ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** వైఎస్సార్ హెల్త్ యూనివర్శిటీ పేరు మార్పుపై ఏపీ ప్రభుత్వం శనివారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇక నుంచి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ పేరుతో కార్యకలాపాలు కొనసాగనున్నాయి. గతంలో - మిగతా 7లో




## కూచిపూడి నర్తకి యామినీ కృష్ణమూర్తి కన్నుమూత



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నర్తకిగా ఖ్యాతి గాంచిన యామినీ కృష్ణమూర్తి (84) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో గత కొంతకాలంగా బాధపడుతున్న ఆమె.. దిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చికిత్సపొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. ఆంధ్రప్రదేశ్‌లోని మదనపల్లెలో 1940లో జన్మించారు. యామినీకి 1968లో పద్మశ్రీ, 2001లో పద్మభూషణ్, 2016లో పద్మ విభూషణ్ పురస్కారాలతో కేంద్ర ప్రభుత్వం సత్కరించి ంది. గతంలో తితిదే ఆస్థాన నర్తకిగా కూడా ఆమె సేవలందించారు. దిల్లీలో 'యామినీ స్కూల్ ఆఫ్ డ్యాన్స్' స్థాపించి ఎంతో మంది యువత కు భరత నాట్యం, కూచిపూడి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. ఏ ప్యాషన్ ఫర్ డ్యాన్స్ పేరుతో పుస్తకం రచించారు.

## కౌలు రైతు చట్టం రద్దు.. త్వరలో

# కొత్త చట్టం

- సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు
- పారదర్శకంగా సేవల అమలుకు కృషి
- కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం
- ఆప్కాబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రి అచ్చన్నాయుడు



**విజయవాడ ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** సహకార వ్యవస్థను గాడిలో పెట్టి సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా సేవలందిస్తామని.. అందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, - మిగతా 7లో



## త్వరలోనే మహిళలకు

# ఉచిత బస్సు

- సూపర్ సిక్స్ అమలుకు సీఎం చంద్రబాబు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఉచిత బస్సు విధానాన్ని అధ్యయనం చేస్తున్నాం
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

7లో

## అమరావతిలో ఐఐటీ బృందం

# పర్యటన

- శాశ్వత సచివాలయం,అసెంబ్లీ, హైకోర్టు పునాదుల పరిశీలన
- పునాదుల పటిష్ఠత, సామాగ్రి నాణ్యత పరిశీలించిన బృందం

7లో

## రేషన్‌లో కందిపప్పు

# అందిస్తాం



రేషన్ మాఫియా వెనుక బడాబాబులు ఉన్నారు- నాదెండ్ల

7లో



## తృటిలో చేజారిన

# పతకం

- ఫైనల్‌లో మను భాకర్ ఓటమి..
- 4వ స్థానంలో నిలవడంతో పోటీ నుంచి ఎలిమినేట్..
- టాప్-3లో ఉంటేనే పతకం...

7లో



## ఆత్మాహుతి

# దాడి

- మొగదీషులోని లిడో బీచ్ హోటల్లోకి ఉగ్రవాదులు
- పౌరులే లక్ష్యంగా జరిగిన దాడి
- బీభత్సంలో 32 మంది మృతి
- మరో 63 మంది గాయాలు
- దాడికి పాల్పడింది మేమేనని ప్రకటించుకున్న అల్ షబాబ్ ఉగ్ర సంస్థ

7లో

## హిమాచల్‌లో వరదల

# విలయం



- ఒక్క ఇల్లును మిగిల్చి.. గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద
- ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం
- తెలియాల్సిన 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ
- ఒకే కుటుంబంలో 14 మందిని కడతేర్చిన వరద..

7లో



## పశ్చిమాసియాలో ఉద్రిక్త

# పరిస్థితులు

- ఇజ్రాయిల్‌లో భారతీయులు అప్రమత్తంగా ఉండాలి
- భద్రతా నియమాలను పాటించండి
- అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండండి..
- హెచ్చరికలు చేసిన భారత ప్రభుత్వం

**టెల్‌అవీవ్, ఆగస్ట్ 3:** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పలు విమానయాన సంస్థలు తమ సర్వీసులను - మిగతా 7లో

## కేంద్ర నిధుల కోసం

# ప్రయత్నిస్తా..



- ఎర్ర కాలువ, కొవ్వాడ, తాడిపూడి కాలువల వరద ముంపు నివారణ చర్యలు
- కొవ్వాడ ఎర్ర కాలువలను ఆధునీకరణ
- పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుని వారికి అండగా ఉంటాం.
- ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి

**రాజమహేంద్రవరం, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** ఎర్ర కాలువ, కొవ్వాడ, తాడిపూడి కాలువల వరద ఉధృతికి ముంపు బారిన పడిన పంట పొలాల రక్షణకు, ముంపు సమస్య శాశ్వత పరిష్కారం చేసే దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతులకు అండగా -మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# కట్టు కట్టుకున్న కాళ్ళతో ప్రధానికి స్వాగతం పలికిన మండలి

ప్రజల ఓట్లతో విజయం సాధించి, ఉన్నత పదవులనధిరోహించే సమయంలో కూడా సామాన్య ప్రజానీకానికి మేలు చేయాలని పరితపించి అసలైన నాయకుడనిపించుకున్నారు. అలా నాయకుడనిపించుకున్న వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు 1972లో ఆయన రాష్ట్రమంత్రిగా బాధ్యతలు చేపట్టి 1977 వరకూ కొనసాగారు. 1977 నవంబరు 17న పెను తుఫాను వచ్చింది. కృష్ణా, గుంటూరు జిల్లాలను అతలాకుతలం చేసింది. వేలాది మందిని బలి తీసుకుంది. లక్షల పశువులు మరణించాయి. కోట్ల ఆస్తి నష్టం వాటిల్లింది. అన్నదాతలు సైతం హాహాకారాలు చేసే పరిస్థితి పలు గ్రామాల్లో నెలకొంది. ఆ ఉప్పెన ఉపద్రవం వచ్చేనాటికి మండలి వెంకట కృష్ణారావు రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. 1972లో ఆయన అవనిగడ్డ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికై రాష్ట్రమంత్రిగా కొనసాగుతున్న కాలంలో ఉవ్వెత్తున వచ్చిన ఉప్పెన అవనిగడ్డ నియోజకవర్గంలోని పలు గ్రామాలు నీటిలో కొట్టుకుపోయేలా చేసింది. మరునాటికి ఉప్పెన శాంతించినా, బాధిత ప్రజల హాహాకారాలు మిన్నంటుతూనే ఉన్నాయి. చిన్నతనం నుంచి గ్రామ ప్రజల కష్టాలు, కడగండ్లు తిలకించిన వెంకట కృష్ణారావు ఉప్పెన ప్రభావంతో నిరాశ్రయులైన ప్రజల బాధలను చూసి విఒచలించిపోయారు. రహదారులన్నీ జలమయం కావటంతో అధికారులు ఏ పనీ చేయటం సాధ్యంకావటం లేదు. పెక్కు గ్రామల్లో ప్రజానీకానికి మంచినీళ్ళు కూడా దొరకని దుస్థితి



ఏర్పడింది. చివరకు గుట్టలుగా పడి ఉన్న శవాలను తొలగించటం లేదా కాల్చివేయటం లాంటివి కూడా చేయలేని దుస్థితిలో అధికారులు ఉండిపోయారు. మార్గం కనిపించక అచేతనులైన మంత్రి తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు కాగితం మీద రాసి భావదేవరపల్లి (వారి స్వస్థలం)లోని దేవాలయంలో దేవుని ముందు దాన్ని ఉంచి, గ్రామాల్లో పర్యటించటానికి బయలుదేరారు. ఏ గ్రామం వెళ్ళాలన్నా కాలినడకే గత్యంతరం. కాళ్ళకు చెప్పులు వేసుకొనే అవకాశం కూడా లేదు. వీలున్నంత వరకూ గ్రామాలు సందర్శిస్తూ ప్రజలను ఓదారుస్తూ ముందుకు సాగారు. తుఫాను విషయం ఆకాశవాణి ద్వారా తెలుసుకున్న ఆనాటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హుటాహుటిన బయల్దేరి అవనిగడ్డకు విచ్చేశారు. కృష్ణారావు చెప్పులు లేకుండా అలా గ్రామాలు పర్యటిస్తూ, పొలం గట్లమీద నడిచారు. అధికారుల్లో కదలిక వచ్చిన తరువాత వెంకట కృష్ణారావును ఆసుపత్రికి తీసుకు వెళ్ళి, పరీక్ష చేయిస్తే వారి కాళ్ళల్లో 36 ముళ్ళు వున్నాయట. వాటిని తొలగించిన డాక్టర్లు రెండు కాళ్ళకు కట్లు కట్టి, తిరగకుండా విశ్రాంతి తీసుకోవాలని చెప్పినా వినకుండా ఆ కట్ల కాళ్ళతోనే మళ్ళీ గ్రామాలు పర్యటించటం ప్రారంభించారు. "నా ఆరోగ్యం కన్నా నా ప్రజలను ఆదుకోవటం నాకు ముఖ్యం" అంటూ గ్రామాలకు వెళ్ళటం ప్రారంభించారు. ఉప్పెన ఉపద్రవం ప్రదేశాలను తిలకించటానికి ఢిల్లీ నుంచి భారత రాష్ట్రపతి డా? నీలం సంజీవరెడ్డి, భారత ప్రధాని మొరార్జీ దేశాయ్ వంటి ప్రముఖులు విచ్చేశారు. కట్టుకట్టిన కాళ్ళతోనే నడిచి వెళ్ళి వారికి స్వాగతం పలికారు మండలి వెంకట కృష్ణారావు. ముఖ్యమంత్రి వెంగళరావు స్వయంగా వెళ్లి రాజీనామాను ఉపసంహరించుకోమని కోరటంతో కొంచెం ఉపశమనం కలిగి, రాజీనామాను వెనక్కి తీసుకున్నారు. ప్రజలకు సహాయసహకారాలు అందించటం కోసం అహర్నిశలూ శ్రమించిన మండలి వెంకట కృష్ణారావు జన్మదినం ఆగస్టు 4వ తేదీన.

# ప్రపంచం ముందు సవాళ్లు!

మన దేశమే కాదు, ప్రపంచ దేశాలన్నింటినీ కొన్ని అంశాలు భయపెడుతున్నాయి. వాటి స్థాయి, స్థానం ఒక్కొక్క దేశంలో ఒక్కొక్కరకంగా ఉన్నప్పటికీ అవి విసిరే సవాళ్లకు మనం సమాధానాలతో, పరిష్కార మార్గాలతో సిద్ధం కావాలి. ఆర్థిక,రాజకీయ అవినీతి, నేరాలు, హింస, ఆర్థిక మాంద్యం, ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, పర్యావరణంలో మార్పులు, కాలుష్యం, ధరల పెరుగుదల, పేదరికం, సాంఘిక అసమానతలు మొదలైనవి ప్రధానంగా కనిపిస్తున్నాయని వివిధ అధ్యయన నివేదికలు హెచ్చరిస్తున్నాయి. ఇవి చాలావరకూ అన్ని దేశాల్లో ఉన్నప్పటికీ,కొన్ని దేశాలను కొన్ని సమస్యలు మరీ ఇబ్బంది పెడుతున్నాయి.ఫ్రాన్స్, కెనడా, అమెరికా, అర్జంటీనా, ఆస్ట్రేలియా, జర్మనీ, బ్రిటన్, పోలాండ్, సింగపూర్, టర్కీతో మొదలైన దేశాలతో పాటు భారత్‌లోని పరిస్థితులపైన కూడా అధ్యయనాలు జరిగాయి, పరిశోధనలు జరుగుతున్నాయి. కోవిడ్ ముప్పు, రష్యా –ఉక్రెయిన్ యుద్ధం మొదలైనవి తెచ్చిన కష్టాలు, చూపిన ప్రభావాలు అన్నీఇన్నీ కావు. మధ్యమధ్యలో వచ్చే వరదలు, భారీ వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు కూడా అదనపు తలనొప్పులుగా మారుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల కొన్ని వస్తువులు, వ్యవసాయ దిగుబడుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నేరాలు, హింసతో ఫ్రాన్స్ ఉక్కిరిబిక్కిరవుతోంది. కెనడాలో పర్యావరణంలో వస్తున్న మార్పులు పెనుసవాళ్లు విసురుతున్నాయి. అర్జెంటీనా నుంచి భారత్ వరకూ అనేక దేశాలుద్రవ్యోల్బణాన్ని, ధరల పెరుగుదలను ఎదుర్కొంటున్నాయి. కోవిడ్ కాలంలో అమలుచేసిన ఉద్దీపన పథకాలు మన దేశంలో ద్రవ్యోల్బణం, అధికధరల సమస్యలను సృష్టించాయి. నిరుద్యోగం మన దేశం ఎదుర్కొంటున్నవాటిలో రెండో సమస్య. సంఘటిత రంగాల్లోనూ, అసంఘటిత రంగాల్లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇంకా ఎంతో మెరుగుపడాల్సివుంది. జాబ్ మార్కెట్‌లో పోటీ పెరుగుతోంది. ఉద్యోగార్థుల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది. దానితో సమానంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ కల్పన జరగడం లేదు.నాణ్యత కూడా సవాలుగానే మారుతోంది. వీటన్నింటి విషయంలో ఇటీవల కాలంలో కొంత మెరుగుదల కనిపిస్తున్నా,అది సరిపోదు. వచ్చే త్రైమాసికంలో ఉద్యోగ ఉపాధి రంగాల్లో, ద్రవ్యోల్బణంలో కొన్ని సత్ఫలితాలు రావచ్చునని కొందరు నిపుణులు జోస్యం చెబుతున్నారు. ప్రపంచంలోని 29దేశాలు ఆర్థికంగా మంచిదారిలోనే ప్రయాణం చేస్తున్నాయని వినవస్తున్న మాటలు కొంత ఆనందాన్ని కలిగిస్తున్నాయి. అందులో మనం కూడా వున్నామన్న సంగతి మరింత సంతోషాన్నిస్తోంది. సింగపూర్, భారతదేశం, ఇండోనేషియా దేశాల ఆర్థిక ప్రయాణంపై ప్రపంచ ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారు. అందులో మనది అతిపెద్ద మార్కెట్. జపాన్, కొరియా దేశాల పరిస్థితి ఏమాత్రం బాగాలేదు. టర్కీ, నెదర్లాండ్స్ పరిస్థితి కూడా అంతే.అమెరికా,స్పెయిన్, కొలంబియాలో కొంత మెరుగైన వాతావరణం అలుముకుంటున్నా, ఆర్థికమాంద్యం భయపెడుతూనే వుంది. ఏదిఏమైనా 2023–24 ఆర్థిక సంవత్సరం సవాళ్ళను విసిరింది. 2024–25 ప్రపంచం ప్రగతి వైపు నడుస్తుందని ఆకాంక్షిద్దాం. దీనికి తోడు సమాజం, పర్యావరణం, ప్రకృతి, మానవప్రకృతి ఎప్పటికప్పుడు కొత్త పాఠాలు నేర్పుతూనే వున్నాయి. ప్రస్తుతం,ఆర్థికంగా మనదేశం ఐదవ స్థానంలో వుంది. ఇక్కడి నుంచి నాల్గవ స్థానం త్వరలోనే చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మూడవ స్థానానికి ఎదగడానికి కూడా ఎక్కువ కాలం పట్టదని అభిలషిద్దాం.అగ్రస్థానం చేరాలన్నది మన మహదాశయం. ఆశనిరాశలు, వెలుగునీడల మధ్య సాగే కాలగమనంలో లోకమంతా చల్లగా వుండాలని కోరుకుందాం. సర్వేజనా సుఖినో భవంతు.

# జనాభా లెక్కలతోనే అభివృద్ధి సంక్షేమం



దేశ అభివృద్ధికి కావలసిన మానవ వనరులను అందించడంలో దేశ జనాభా బహుముఖ పాత్ర పోషిస్తుంది. జనగణన చట్టం ప్రకారం భారత దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు సేకరిస్తారు. ప్రతి పది ఏళ్ళకు ఒక సారి లెక్కించే జనాభా లెక్కల సేకరణ.వల్ల జనాభా ఎంత మేరకు పెరిగిందో తెలుసుకోవచ్చు. జన గణన ఆధారంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అభివృద్ధి ప్రణాళిక, అభివృద్ధి పథకాలు ప్రాజెక్టుల నిర్మాణం విద్య వైద్య రంగాల అభివృద్ధి పథకాలు, ప్రజా సంక్షేమ పథకాల రూపకల్పన జరుగుతుంది. జనాభా లెక్కలు సకాలములో చేపట్టక పోవడం వల్ల పేదరికం' నిరుద్యోగం' ప్రాంతీయ అసమానతలు 'ఆర్థిక అసమానతలు ఆదాయ అసమానతలు స్త్రీ 'పురుష అసమానతలు 'లింగ వివక్ష 'బాల కార్మికులు ' శ్రామికుల వలస వికలాంగుల సంక్షేమం మున్నగు సమస్యల పరిష్కారంపై ప్రత్యక్ష పరోక్ష ప్రభావం ఉంటుంది. జనాభా పెరిగిన దేశం (నిష్పత్తిలో) ప్రభుత్వ రంగంలో పెట్టుబడులు పెరగక పోవడం వల్ల రాజ్యాంగ లక్ష్యమైన ఆర్థిక న్యాయం పంపిణీ న్యాయం ఎండమావిగానే మారింది. జాతీయ శాంపిల్ సర్వే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఆర్థిక సర్వే మొదలగు కీలక అధ్యయనాలకు జనాభా లెక్కలు కీలకం అయినప్పటికీ జనాభా గణన 3 యేళ్లు ఆలస్యమైంది. కరోనా మహమ్మారి కారణంగా జనాభా లెక్కల సేకరణ ఆలస్యమైంది. పరిస్థితులు చక్కబడినప్పటికి కేంద్ర ప్రభుత్వం జనాభా గణన పట్ల అంతగా ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం జనాభా గణన నిర్వహణ పట్ల స్పష్టత ఇవ్వడం లేదు. జనాభా లెక్కలను వాయిదా వేయడం మీద చూపించే శ్రద్ధ నిర్వహణ పట్ల దృష్టి పెట్టని స్థితి నెలకొనడం వల్ల ప్రజా సంక్షేమం అటకెక్కింది. జనాభా గణన చరిత్ర మన దేశంలో బ్రిటిష్ వారు తొలి జన గణన 1881 సం" లో నిర్వహించారు. బ్రిటిష్ వాళ్ళ పాలన కాలంలో దేశంలో కొన్ని విపత్తులు సంభవించినప్పటికి జనాభా గణన వాయిదా పడలేదు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో జనాభా లెక్కలు సేకరించారు .వాయిదా వేయలేదు. దేశంలో 1918లో దేశవ్యాప్తంగా స్పానిష్ ఫ్లూ ఏర్పడి ప్రజారోగ్యం దెబ్బతిన్న జనగణన ఆగిపోలేదు. 1921 లో రిజిస్ట్రార్ జనరల్ జనాభా లెక్కల కమిషనర్ కార్యాలయం జన గణన సకాలములో పూర్తి చేసింది. 1947లో దేశ విభజన జరిగి పాకిస్థాన్ భారత దేశంగా విడిపోయినప్పటికీ జనాభా లెక్కలు ఆగిపోలేదు. బ్రిటిష్ వారి నుండి భారతీయులకు అధికార బదిలీ గందరగోళ పరిస్థితులు ఉన్నప్పటికీ 1951లో జన గణన యదా విధంగా జరిగింది. జనాభా లెక్కలు సేకరణ నిర్వహణకు ఒక సంవత్సరం ముందు నుండే ప్రణాళికలు రూపొందించి ఆ ప్రణాళిక ప్రకారం 2020 ఏప్రిల్ సెప్టెంబర్ మధ్య దేశం లోని అన్ని గృహాలకు వెళ్లి గృహాల లో నివాసం ఉంటున్న వ్యక్తుల వివరాలు సేకరించి తర్వాత సంవత్సరం ఫిబ్రవరిలో దేశములోని మొత్తం జనాభా లెక్కిస్తారు కాని దేశంలో విజృంభించిన కరోనా మహమ్మారి వల్ల జన కదలిక మీద విధించిన నిబంధనలు అమలు వల్ల జనాభా గణన వీలు పడలేదు. కరోనా అనంతరం జనాభా గణన వాయిదా పడుతూనే వుంది. గతంలో జనాభా గణన సరిగ్గా జరుగలేదని సేకరించిన వివరాలు కచ్చితంగా లేవని జనాభా గణన కొత్త పద్ధతిలో చేపడతామని నూతన సాంకేతిక ఎలక్ట్రానిక్ పద్ధతిలో చేపట్టనున్నట్లు దేశ కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు ఈ సారి జనాభా గణనలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా 35 కంటే ఎక్కువ సామాజిక ఆర్థిక కొలమానాల ఆధారంగా జనాభా లెక్కలు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. జన గణన ఆధారంగా జనాభా రిజిస్టర్ ఎలక్టోరల్ రోల్ రిజిస్టర్ 'ఆధార్ కార్డు రేషన్ కార్డు 'పాస్ పోర్ట్ ' డ్రైవింగ్ లైసెన్స్ కు సంబంధించిన వివరాలను డాటాను అప్డేట్ చేసి నవీకరించడానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పడం గమనార్హం. దేశంలో 2024 న లోకసభకు సార్వత్రిక ఎన్నికలు జరుగుతాయి .ఎన్నికల వల్ల జనాభా లెక్కల సేకరణ చేపట్టే అవకాశాలు లేవు. దేశంలో లోక్ సభ 'రాష్ట్ర విధాన సభల్లో మహిళా రిజర్వేషన్ బీసీ రిజర్వేషన్ జనగణనలో కుల గణన చేపట్టాలని డిమాండ్ బలంగా వున్నందున 2027 లో జరిగే జనాభా లెక్కల్లో పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. జనాభా లెక్కల ప్రకారం లోకసభకు రాష్ట్ర విధాన సభలకు ఎస్సీ 'ఎస్టీ 'మహిళా' బీసి రిజర్వేషన్ నిర్ధారించడం లోక్ సభ 'విధాన సభ నియోజక వర్గాల పరిధిని నిర్ణయించడం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విడివిడిగా ప్రవేశ పెట్టే వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ ఎస్.ట్టీల బీ.సీల సంక్షేమానికి వ్యవసాయ "పారిశ్రామిక ' సేవా రంగాలకు నిధుల కేటాయింపు జనాభా నిష్పత్తి ప్రకారం చెయ్యాలి. జన గణనతో ఆర్థిక వ్యవస్థలో వృధి' అభివృద్ధి స్థాయిలను అంచనా వేయవచ్చును. దేశంలో వెనుక బడిన ప్రాంతాలు పర్వత ప్రాంతాల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి సమస్యల పరిష్కారం కోసం జనాభా గణన దిక్సూచి లాగా పనిచేస్తుంది.. ప్రభుత్వం జనాభా లెక్కలను నిర్దిష్ట కాలంలో నిర్వహించకపోవడం వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. దొంగ ఓట్ల బెడద ప్రభుత్వం జనాభా లెక్కలను సకాలంలో నిర్వహించి వుంటే జనాభా జాబితాతో ఓటర్ల జాబితాను సరిచుకునేది. దీని వల్ల దొంగ ఓటర్ల బెడద నమోదును అడ్డుకునే అవకాశం ఉండేది. దేశవ్యాప్తంగా అనేక నియోజక.వర్గాలలో ఒకే ఓటరు గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతాల నియోజక వర్గాలలో ఓటర్లుగా నమోదైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ ఓటర్లు అధిక సంఖ్యలో రిజిస్టర్ అయినట్లు తెలుస్తోంది. ఇంటి నెంబర్ "నో " అనే పేరు మీద వందల ఓటర్లు నమోదు అయినట్లు తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరో వైపు నకిలీ ఆధార్ కార్డులు పెరిగి పోతున్నాయి. ఆధార్ కార్డ్ రేషన్ కార్డ్ జన్ దన్ ఖాతాలు ఆధార్ కార్డుతో అనుసంధానించడం వల్ల అనేక ప్రభుత్వ ప్రాయోజిత పథకాల ప్రయోజనాలు అసలు లబ్ధిదారులకు అందడం లేదు. నకిలీ వ్యక్తులు ప్రయోజనం పొందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో జనాభా లెక్కలు సేకరిస్తే ఇలాంటి నష్టాలను అరికట్టవచ్చును. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో అటవీ కొండ ప్రాంతాల్లో నివసించే వారికి ఆధార్ కార్డును అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా వున్న వారిని అభివృద్ధి సంక్షేమ పథకాలలో భాగస్వాములను చేయాలంటే జనాభా లెక్కలు సేకరించాలి. ఇప్పటికీ దేశంలో 2011లో నిర్వహించిన జనాభా లెక్కల ప్రకారమే రేషన్ కార్డులు జారీ చేయడం వల్ల 10 కోట్ల మంది అసలైన లబ్ధిదారులు నష్ట పోతున్నారు ఒక అధ్యయనంలో వెల్లడైంది. జనాభా గణన ఆలస్యం అయితే కోట్లాది లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం వుంది. ప్రభుత్వం త్వరిత గతిన సకాలములో జనాభా లెక్కలు పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలు చేపట్టాలి. జనగణన పైననే జన సంక్షేమం అభివృద్ధి ఆధారపడి వుంది.

# సమగ్ర వ్యవసాయ ప్రణాళికలు ముఖ్యం

రుణమాఫీ యావత్తు ప్రక్రియ పంద్రాగస్ట్ నాటికి పూర్తవుతుందని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలో ఇక రైతులకు ఏం చేస్తే మంచిదో ఆలోచన చేయాలి. అదేపనిగా రుణమాఫీలు లేకుండా వ్యవసాయాన్ని పరిశ్రమగా చేయగలగాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను ప్రోత్సహించాలి. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇవ్వాలి. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి. పెరుగుతున్న పప్పులు, బియ్యం, ఉల్లిగడ్డలు, అల్లం వెల్లుల్లి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఆ పంటలను ప్రోత్సహించాలి. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటుల ఎక్కడెక్కడ పండుతాయో ప్రణాళికలు సిద్ధం చేసి, రైతులు ఆయా పంటలు పండిచేలా చేయాలి. భూసార పరీక్షలు జరిపించి, సేంద్రియ ఎరువులను సిద్దంచేసి రైతులకు అందుబాటులోకి తేవాలి. దీంతో వారు కూడా ఆయా పంటలు వేయడానికి సిద్ధం అవుతారు. అవసరమైతే రైతులకు పంటలపై అవగాహనా శిబిరాలు నిర్వహించాలి. ఇలా చేయడం వల్ల ఆహారా ధాన్యాల కొరతను అధిగమిస్తాం. రైతులకు కూడా పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కుతాయన్న భరోసా కలుగుతుంది. నిజానికి దేశవ్యాప్తంగా ఇలాంటి ప్రణాళిక రావాలి. కనీసం తెలుగు రాష్ట్రాల్లో అయినా ఇలాంటి ప్రణాళికలు వస్తే దేశానికి ఆదర్శంగా ఉంటుంది. వ్యవసాయం బాగుపడాలంటే కొంతవరకు రైతులను ఆదుకోవాల్సిందే. వారికి అండగా నిలవాల్సిందే. అన్నింటికి మించి వ్యవసాయ పరంగా అన్ని రకాల సాయం అందించాల్సిందే. ఇదే సందర్భంలో వారు స్వయం సమృద్ధి సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ప్రధానంగా వారు ఏ పంటలు వేయాలో ప్రభుత్వమే సూచించాలి. అలాగే పండించిన పంటలకు మద్దతు ధరలను ఇచ్చి కొనుగోలు చేయడంవల్ల సగం సమస్యలు తీరుతాయి. ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచడం, వరదలు, అకాల వర్షాల వంటి సమయాల్లో బీమా వర్తించేలా సమగ్ర బీమా పథకం ప్రవేశపెట్టి ఆదుకోవాల్సి ఉంది. మార్కోట్లో దోపిడీని ఆరికట్టాలి. ఇవన్నీ సమయా నుకూలంగా జరిగితే రైతులకు అంతకుమించిన సాయం అక్కర్లేదు. కాని ఇవన్నీ పక్కన పెట్టి రైతులకు ఏం చేయాలో అది చేయకుండా ప్రకటనలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. వీలైతే వడ్డీలేని రుణాలకు అవకాశం ఇవ్వాలి. సహకార వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా వారికి అండగా నిలవాలి. ఇవన్నీ పక్కన పెట్టి ఎన్నికల సమయంలో తాయిలాలు ప్రకటించడం జరుగుతోంది. నిజానికి రుణమాఫీ అవసరం లేని విధంగా రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదపడాలి. ఉచిత విద్యుత్ పాటు, రుణమాఫీలు లేని విధానాలు రావాలి. ఈ క్రమంలో ఉచిత విద్యుత్ అన్నది కూడా సమీక్షించాలి. ఎలాంటి రైతులకు ఇవ్వాలి. ఎంతవరకు ఇవ్వాలన్నది కూడా ముఖ్యమే. దీంతో విద్యుత్ ఆడిటింగ్ జరగాలి. వ్యవసాయం పంపుసెట్లకు ఇస్తున్న విద్యుత్‌లో ఎలాంటి పంటలు వేస్తున్నారో చూడాలి. దానికి లెక్కాపత్రం ఉండాలి. లేకుంటే దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉంది. ఇదే సందర్భంలో వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగింపు ద్వారా విద్యుత్ ఆడిటింగ్ ప్రక్రియను చేపట్టాలి. ఉచిత విద్యుత్ పొందుతున్న రైతు..ఏ పంపట పండిస్తున్నాడో లెక్కలు వేయాలి. విద్యుత్ ఉచితమే అయినా ఆడిట్ జరగాల్సిందే. ఏ రైతు ఎంత విద్యుత్ వాడుతున్నాడో తెలియాలి. అలాగే ఎంత విద్యుత్ ఖర్చవుతుందో తెలుసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. విద్యుత్ పేరుతో ఇతరత్రా పనులకు విద్యుత్ వినియోగిస్తున్నారా అన్నది కూడా తెలుసు కోవాలి. విద్యుత్ అక్రమాలు జరగకుండా చూసుకోవాల్సిందే. ఉచిత విద్యుత్‌ను కేవలం వ్యవసాయానికే వాడాలి. ఇందులో కూడా పారదర్శకత రావాలి. దీంతో పాటు ఒక్కో రైతుకు ఎంత భూమి ఉంది. ఏయే పంటలు వేస్తున్నారన్నది ఆరా తీయాలి. నిజంగానే ఉచిత విద్యుత్ సద్వినియోగం అవుతుందా లేదా అన్నది కూడా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి. ఏ పథకం కూడా దుబారా కారాదు. ఇలా కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఈ ఉచిత విద్యుత్ ఖర్చులో ప్రజల భాగస్వామ్యం ఉంది. మీటర్ల విషయంలో రైతుల ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మీటర్లు బిగించినా ఉచిత విద్యుత్ కొనసాగుతుందని ప్రభుత్వం భరోసా ఇవ్వాలి. ఒకవేళ దీనిని నిలిపివేస్తే అప్పుడు ఆందోళనలు చేయాలి. నిజానికి మీటర్లు బిగించి రైతులకు అకౌంటబులిటీ విధించాల్సిందే. వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్ మీటర్లు బిగిస్తే జరిగే ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించాలి. ఏ రాష్ట్రం అయినా పారదర్శక విధానాలు అవలంబించాలి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణాలు, వాటికి అవసరమయ్యే విద్యుత్ వంటి విషయాల్లో నిజాయితీ ఉండాలి. ఓ అవగాహన ఉండాలి. ప్రాజెక్టుల పనులు వేగంగా సాగుతున్న నేపథ్యంలో విద్యుత్ ప్లాంట్ల పనులు అదేస్థాయిలో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఇరు తెలుగు రాష్ట్రాలపై ఉంది. రాష్ట్రంలో ఉన్న విద్యుత్ అవసరాల దృష్ట్యా నిర్మాణ పనుల్లో వేగం పెంచాల్సి ఉంది. రైతులకు ఏంకావాలో వారినే అడగాలి. ఎలాంటి సాయం కవాలో వారినుంచే సమాచారం తీసుకోవాలి. వ్యవసాయరంగం బలోపేతానికి ఇలాంటి చర్యలు దోహదపడతాయి. వాటినే అమలు చేస్తే వారు ఆనందిస్తారు. విత్తనాలు మొదలు, ఎరువులు, నీటి లభ్యత, పంటలు తదితర అంశాల సమచారమంతా ఎప్పటికప్పుడు రైతులకు చేరవేయాలి. అన్ఇనంటికి మించి అవసరమైన పంటలు వేసేలా రైతులను సిద్ధం చేయాలి. అలాగే వేసిన పంటలను కొనుగోలు చేసేలా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇలా సమగ్ర వ్యవసాయ విధానాలను రాష్ట్రాలు అమలు చేస్తే వ్యవసాయ సంక్షోభాలు రావు.

# ఓటమి ఎరుగని నాయకురాలు నందిని సత్పతి

**- ఆగస్టు 4న.. నందిని సత్పతి వర్ధంతి**



ఆమె ముఖ్యమంత్రి. దేశంలో ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన ద్వితీయ మహిళ. ఐదున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఓటమి ఎరుగని ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న నాయకురాలు. భారత దేశాన్ని అప్రతి హతంగా కొంతకాలం ఏలిన దేశ తొలి తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీకి అత్యంత సన్నిహితురాలు, విశ్వస నీయురాలు. ఆమెనే ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశాగా పేరెన్నిక గన్న నందిని సత్పతి. నందిని సత్పతీ (1931 జూన్ 9 ఎ 2006 ఆగస్టు 4), జూన్ 1972 నుంచి డిసెంబరు 1976 వరకు ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారు. 1931 జూన్ 9న ఆమె జన్మించారు. ఆమె తండ్రి పద్మభూషణ్ కలాండి చరణ్ పాణిగ్రాహి ఒడిశాకు చెందిన సుప్రసిద్ధ వ్యక్తి. ఆమె తాత స్వనేశ్వర్ పాణిగ్రాహి గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు. ఆమె మామ భగవతి చరణ్ పాణిగ్రాహి ఒడిశాలో కమ్యూనిస్ట్ పార్టీ స్థాపకులు. ఆమె రెండుసార్లు ధెంకనల్ నుండి ఎంపీగా ఎన్నికయ్యారు. 1972 లో, సార్వత్రిక ఎన్నికల్లో నలుగురు మాజీ ముఖ్య మంత్రులతో ఆమె ఒంటరి పోరాటం చేసి విజయం సాధించారు. రావెన్షా కళాశాలలో ఒడియాలో ఆర్ట్స్ లో మాస్టర్స్ డిగ్రీ చదివేటప్పుడు, ఆమె కమ్యూనిస్ట్ పార్టీ విద్యార్థి శాఖ అయిన స్టూడెంట్ ఫెడరేషన్ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనేవారు. 1951లో కళాశాల విద్యకు రుసుములు పెరిగిన నేపథ్యంలో ఒడిశాలో విద్యార్థులు నిరసన ఉద్యమం ప్రారంభించారు. ఆ తరువాత అది దేశవ్యాప్త ఉద్యమంగా రూపుదాల్చింది. ఆ ఉద్యమానికి నందిని నాయకత్వం వహించారు. ఆ సమయంలో ఆమెపై లాఠీ చార్జి కూడా జరిగింది. మిగిలిన ఆందోళన కారులతో పాటు నందినిని కూడా జైలులో పెట్టారు. అక్కడే మరో విద్యార్థి నాయకుడు దేవేంద్ర సత్పతీని కలిశారు ఆమె. తరువాత వారిద్దరూ వివాహం చేసుకున్నారు. దేవేంద్ర ధేన్కనల్ నియోజకవర్గం నుంచి లోక్ సభకు ఎంపిగా రెండు సార్లు ఎన్నికయ్యారు. నందిని సత్పతి 1962 లో రాజ్యసభలో ప్రవేశించారు. ఇందిరా గాంధీ ప్రధాని అయిన తరువాత, నందిని సత్పతిని తన మంత్రివర్గంలో సమాచార, ప్రసార ఉప మంత్రిగా, తదుపరి మంత్రిగా నియమించు కున్నారు. నందిని సత్పతిని ప్రధానమంత్రి ఇందిరా గాంధీ రాజకీయములో కుడి భుజంగా భావించే వారు. బిజు పట్నాయక్ మరికొంత మంది కాంగ్రెస్ పార్టీ నుండి నిష్క్రమించిన కారణంగా 1972 లో నందిని సత్పత్తి ఒడిశాకు తిరిగి వచ్చి, ముఖ్యమంత్రి (జూన్ 1972 నుండి 1976 డిసెంబర్వ) అయ్యారు. అలా ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రిగా ఉన్నారు. భారత దేశంలో ముఖ్యమంత్రి అయిన రెండవ మహిళగా చరిత్రలో నిలిచారు. ఆమె వ్యక్తిత్వంలో ఫైర్ బ్రాండ్ నాయకత్వాన్ని గుర్తించిన ఇందిరా గాంధీ ఆశీస్సులతో నందిని ముఖ్యమంత్రిగా తొలి సారిగా జూన్ 14, 1972 లో బాధ్యతలు స్వీకరించారు. భారత దేశంలో ఎమర్జెన్సీ విధించినప్పుడు ఆమె పదవీకాలం ఒక సంవత్సరంలో ముగిసింది. మార్చి 6, 1973 నుండి డిసెంబర్ 16, 1976 వరకు ఆమె రెండవసారి తిరిగి ఎన్నికయ్యారు. నందిని సత్పత్తిని 'ఐరన్ లేడీ ఆఫ్ ఒడిశా' అని 1998 పిలిచేవారు. నందిని సత్పతి రాజకీయాలలోనే లోనే గాక ఒక రచయితగా గుర్తింపు పొందారు. ఆమె తస్లిమా నస్రీన్ నవల లజ్జాను ఒడియాలోకి అనువదించారు. అది చేసిన ప్రధాన సాహిత్య రచన. నందిని సాహిత్య రచనలు ఇతర భాషల లోనికి అనువదించబడి ప్రచురించ బడ్డాయి. సాహిత్యానికి ఆమె చేసిన కృషికి, 1998లో సాహిత్య భారతి సమ్మన్ అవార్డును అందుకుంది. ఆమె ముఖ్య మంత్రిగా పని చేసినప్పుడు ఓడియా జాతీయ అత్యవసర పరిస్థితి ఆమె రాజకీయ జీవితంలో కష్టతరమైన సవాలు. కొందరు రాజకీయ నాయకులను అరెస్టు చేయడంతో ఆమె విమర్శలు ఎదుర్కొన్నారు. అల్లకల్లోల సమయంలో ఆమె చేసిన మితిమీరిన చర్యలకు ఆమె ఎప్పుడూ మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆమె చేసిన పనితీరు దాదాపు ప్రతి రంగంలోనూ వృద్ధిని సాధించింది. ముఖ్యంగా, మహిళల సాధికారత, గ్రామీణ వృద్ధి, కళ, సంస్కృతి, విద్య వంటి రంగాలలో, ఆమె విశేషమైన చర్యలు తీసుకున్నారు. కార్యక్రమాలు నేటి వరకు ప్రజల జ్ఞాపకాలలో మరవలేనిది రాజకీయ పరిశీకులు పేర్కొంటారు. రైతులు లేదా వ్యవసాయ దారులు కాని భూములను తమ ఆధీనంలో ఉంచిన కొద్దిమంది వ్యక్తుల చేతుల నుండి భూములను విడిపించే ప్రత్యేకమైన భూ సంస్కరణలు చట్టాన్ని తీసుకురావడం ఒక చరిత్రగా ఒడిశా రాష్ట్ర ప్రజలలో మిగిలి పోతుంది. నందిని సత్పతి 2006 ఆగస్టు 04 న భువనేశ్వర్ లోని తన నివాసంలో అనారోగ్యంతో మరణించారు.

# నూతన జాతీయ విద్యా విధానం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వరం



**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** 'ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ విద్యా విధానం-2020 అమలు, సవాళ్లు' అనే అంశంపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమినార్ లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ వెల్లడి"నూతన జాతీయ విద్యా విధానం -2020" ఉపాధ్యాయులు, విద్యార్థులకు వరం లాంటిదని, ఈ విధానం విద్యార్థుల బంగారు భవిష్యత్ కు బాటలు వేస్తుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ వెల్లడించారు. 'ఉన్నత విద్యాసంస్థల్లో జాతీయ విద్యా విధానం-2020 అమలు, సవాళ్లు' అనే అంశంపై అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ శనివారం సంయుక్తంగా నిర్వహించిన రెండు రోజుల సదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అన్ని రంగాల్లోనూ సమున్నత స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంగా గౌరవ ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోదీ ప్రారంభించిన గొప్ప కార్యక్రమాల్లో 'జాతీయ విద్యా విధానం-2020' ఒకటని పేర్కొన్నారు. బట్టీ విధానానికి స్వస్తి పలికి సృజనాత్మకత పెంపొందించడం, ప్రతి ఒక్కరూ చదువుకునేలా చేయడం నూతన విద్యావిధానం ప్రధాన ఉద్దేశమన్నారు. విద్యార్థి దశలోనే నైపుణ్య శిక్షణ, తద్వారా స్వయం ఉపాధితోపాటు చదువుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఏ దేశంలో అయినా విద్యాభివృద్ధి ఉంటేనే ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇది సాకారమవ్వాలంటే భారతీయ విలువలతో కూడిన విద్యావిధానం అవసరమని పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం-2020 అచ్చంగా అలాంటిదే అని అభివర్ణించారు. ప్రస్తుతం ఉన్న విద్యావ్యవస్థ విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఆర్థిక పరిస్థితులు, ఇతర ఇబ్బందులు ఉన్నవారికి కూడా ఈ నూతన విద్యా విధానం ద్వారా ఎక్కడైనా చదువుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎనిమిదో తరగతి నుంచి ఇతర దేశాల భాషలు నేర్చుకునే అవకాశం కూడా నూతన విద్యా విధానంలో ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు నూతన విద్యా విధానంలో వచ్చిన ఫలితాలు కేంద్రం వల్లే అని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత కారణంగా మంచి ఉద్యోగాలు సాధించే అవకాశాలు పెరిగాయన్నారు. ఈ విధానం వల్ల భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందన్నారు. కష్ట తరమైన విద్య నుంచి నూతన టెక్నాలజీ పరిజ్ఞానంతో ఉండే విద్యా విధానం అందుబాటులోకి రావటం వల్ల విద్యార్థులకి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం అభివృద్ధిలో ఈ నూతన జాతీయ విద్యా విధానం పాలసీది కీలక పాత్ర అన్నారు. నూతన విద్యా విధానం అమల్లో కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్న మాట వాస్తవమేనని సత్యకుమార్ తెలిపారు. వాటిని అధిగమిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రం తెచ్చిన ఈ కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు



ఆమోదించడమే మొట్టమొదటి సవాల్ గా మంత్రి సత్య కుమార్ యాదవ్ అభిప్రాయపడ్డారు. విద్య కోసం రాష్ట్రాలు తమ వంతు బాధ్యతగా ఖర్చు చేయాల్సి ఉంటుందని, వీటిని అధిగమిస్తే నూతన విద్యావిధానం ఒక సరికొత్త ఒరవడి సృష్టిస్తుందని భావిస్తున్నానన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 29 జాతీయ విద్యా



సంస్థలను కేంద్రం ఇచ్చిందన్నారు. భారతీయ విలువను జోడించి, కొత్త విద్యా విధానం అమలు చేయాలన్నారు. సమస్యలను, అవరోధాలను అధిగమించి ముందుకు సాగేలా విద్యా విధానం ఉండాలని సూచించారు. విద్యా విధానం సమగ్రంగా ఉండాలని, విద్యార్థిలో సృజనాత్మకతను వెలికి తీసే విధంగా ఉండాలి అన్నారు. గతంలో ఉన్న విద్యావవస్థల ద్వారా ఇతరదేశాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఉండేదన్నారు. కొన్నేళ్ల పాటు ఉపాధి కోసమే కాదు విద్య కోసం వలసలు పోయారని తెలిపారు. గత పాలకులు సరైన విద్యా విధానం, ఆర్థిక విధానం తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. దిగువ మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చినందువల్ల తాను ఇంజనీరింగ్ పూర్తి చేయలేక పోయానని మంత్రి గుర్తు చేసుకున్నారు. అందరూ ప్రభుత్వ ఉద్యోగులే కావాలంటే సాధ్యం కాదని, ప్రైవేటు సంస్థలలో రాణించాలంటే నైపుణ్య శిక్షణ చాలా అవసరమని సూచించారు. భాష ఏదైనా మాతృభాషను మరిచిపోవద్దన్నారు. మాతృభాషతోనే రాణించిన దేశాలున్నాయన్నారు. ఉదాహరణకు చైనా, జపాన్ లు పారిశ్రామికంగా ఎలా ఎదుగుతున్నారో పరిశీలించాలన్నారు. ప్రాథమిక విద్య మొత్తం మాతృ భాషలో ఉంటేనే వారిలో సృజనాత్మకత బయటకు వస్తుందన్నారు. అన్ని దేశాల్లో ఇది అమలవుతున్నా.. మన దేశంలో మాత్రం పర భాషపై మోజు పెరిగిందన్నారు. సెమినార్ కు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రావాల్సి ఉన్నప్పటికీ మరో అత్యవసర సమావేశం వల్ల రాలేకపోయారని మంత్రి తెలిపారు. గత ఐదేళ్లల్లో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఇలా చేస్తే ఇక విద్యా విధానం ఎలా మెరుగు పడుతుందని ప్రశ్నించారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత మేర నిధులు ఇస్తున్నాయో ఆలోచించాలన్నారు. విద్యార్థుల కోసం కేంద్రంతో పాటు, రాష్ట్రాలు కూడా ముందుకు రావాలని కోరారు. గతంలో భారతీయ విద్యా విధానం ఉంటే దాన్ని రూపుమాపి గత పాలకులు బ్రిటీష్ విద్యను అమలు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు అన్యాయం జరిగిందన్నారు. ఇదే బానిస ఆలోచనలతో కొనసాగితే భారత యువశక్తి ని ఉపయోగించుకునే అవకాశం ఉండదని అభిప్రాయపడ్డారు. నేడు మన దేశం ఆర్థిక వ్యవస్థగా ఎదిగి అగ్ర దేశాలకు ధీటుగా నిలుస్తుందన్నారు. మనదేశంలో ఒక మైక్రోసాఫ్ట్ లాంటి కంపెనీ లు సృష్టించాలంటే టెక్నాలజీ లాంటి విద్య అవసమరని అభిప్రాయపడ్డారు. భారతీయ విలువలతో కూడిన విద్యా విధానం లేకపోవటం తోనే దేశం భ్రష్టు పట్టిందన్నారు. దీన్ దయాల్ లాంటి కార్యక్రమాలతో లోకల్ తయారీ విధానానికి స్వాగతం పలికామన్నారు. సౌత్ కొరియా, అమెరికా లాంటి దేశాలలో విద్య పై ఎక్కువ ఖర్చు పెడుతున్నారని వివరించారు. మన దేశంలో కూడా విద్య పై ఎక్కువ ఖర్చు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతాయన్నారు. చాలా రాష్ట్రాలు విద్య పై ఖర్చు పెడితే మెరుగైన వసతులు, మెరుగైన విద్యని అందించగలగుతామన్నారు. విద్యార్థుల్లో నైపుణ్య శిక్షణ కల్పించేందుకు అనేక కార్యక్రమాలు తీసుకొస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వక్తలు సైతం నూతన విద్యావిధానంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రెండు రోజులు పాటు నూతన విద్యావేత్తలు అందరూ కలిసి ఒక వేదికపైకి వచ్చి జాతీయ విద్యా విధానం -2020పై చర్చించడం ఆనందంగా ఉందని మంత్రి అన్నారు. నూతన విద్యా విధానం గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేసి, అమలయ్యేలా చూడాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నానన్నారు. సెమినార్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ శ్రీకొండ రమేష్, ముఖ్య ఉపన్యాసకులుగా నేషనల్ జాయింట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుంతా లక్ష్మణ్, విశిష్ట అతిథులుగా, యూనివర్సిటీ నిధుల సంఘం(యూజీసీ), ఢిల్లీ జాయింట్ సెక్రెటరీ, అవిచల్ రాజ్ కపూర్ మరియు సిద్ధార్థ అకాడెమీ అకాడమిక్ అడ్వైసర్ నార్ల వినయ్ కుమార్, అఖిల భారతీయ రాష్ట్రీయ సైక్షిక్ మహాసంఘ్ సభ్యులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

- బట్టీ విధానానికి స్వస్తి.. సృజనాత్మకత పెంపొందించడం, ప్రతి ఒక్కరూ చదువుకునేలా చేయడం నూతన విద్యా విధానం ప్రధాన ఉద్దేశం
- విద్యార్థి దశలోనే నైపుణ్య శిక్షణ, తద్వారా స్వయం ఉపాధితోపాటు చదువుకునే వెసులుబాటు
- భారతదేశ అభివృద్ధిలో నూతన జాతీయ విద్యా విధానం పాలసీది కీలక పాత్ర
- కొత్త విద్యా విధానం అమల్లో కొన్ని సమస్యలు, సవాళ్లు ఉన్న మాట వాస్తవమే.. అధిగమిస్తాం
- గత పాలకులు సరైన విద్యా విధానం, ఆర్థిక విధానం తీసుకురావడంలో విఫలం
- గత ఐదేళ్లల్లో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైన మాట వాస్తవం
- దేశాన్ని అన్ని రంగాల్లోనూ సమున్నత స్థానానికి తీసుకెళ్లే లక్ష్యంగా గౌరవ ప్రధాని ప్రారంభించిన గొప్ప కార్యక్రమాల్లో 'జాతీయ విద్యా విధానం-2020' ఒకటి

# నిత్యావసర సరుకులు అందించండి

**ఎండియు ఆపరేటర్లు కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు అందించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా**



**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** ఎండియు ఆపరేటర్లు కార్డుదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు అందించేలా అన్ని చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా ఆదేశించారు. జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులతో కలసి జాయింట్ కలెక్టర్ నిధి మీనా శనివారం స్థానిక సింగ్ నగర్ వద్ద మొబైల్ డిస్పెర్సింగ్ వెహికల్ (ఎండియు) ద్వారా కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు . ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా రేషన్ కార్డుదారులకు నాణ్యమైన నిత్యావసర వస్తువులతో పాటు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా ఈ వ్యవస్థను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతీ నెల 17వ తేదీ లోగా ఎండియూ ఆపరేటర్లు వారి పరిధిలో రేషన్ పంపిణీ చేయడం పూర్తికావాలన్నారు . జిల్లాలో 374 ఎండియూ వాహనాల ద్వారా రేషన్ కార్డుదారులకు నిర్దేశించిన గడువులోగా అందచేయాలన్నారు. ఇప్పటికే ఎండియు వాహనాలకు ఆయా కార్డుదారులతో మాప్పింగ్ నిర్వహించటం జరిగిందన్నారు. పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్లు పంపిణీని పర్యవేక్షించాలన్నారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పంపిణీ పూర్తికావాలని జాయింట్ కలెక్టర్ నిధి మీన స్పష్టం చేసారు.

**రైతు బజార్లో బియ్యం కందిపప్పు అమ్మకాల ప్రత్యేక కౌంటర్‌ను పరిశీలించిన జెసి నిధి మీనా........**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఆదేశాలతో జిల్లాలో రైతుబజార్లు, పెద్ద సంస్థాగత రిటైల్ దుకాణాల్లో సరసమైన ధరల్లో నాణ్యమైన నిత్యావసర సరుకులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఉషోదయ, మెట్రో, రిలయన్స్, డీమార్ట్ తదితర పెద్ద రిటైల్ దుకాణాల్లో ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన సరుకులు పొందవచ్చు నన్నారు.ప్రస్తుతం మార్కెట్లో కిలో కందిపప్పు (దేశవాళి) ధర రూ. 181 ఉండగా, ప్రత్యేక కౌంటర్లలో రూ. 150కే అందుబాటులో ఉంచామని, కిలో బియ్యం (స్టీమ్డ్-బీపీటీ/సోనామసూరి) ధర మార్కెట్లో రూ. 55.85 ఉండగా ప్రత్యేక కౌంటర్లలో రూ. 48కే అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. కిలో బియ్యం (పచ్చి-బీపీటీ/సోనా మసూరి) రూ. 52.40 ఉండగా.. ప్రత్యేక కౌంటర్లలో రూ. 47కే లభిస్తుందని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ నిధి మీనా సూచించారు.పరిశీలనలో జేసీతో పాటు డీఎస్ఓ యం. మోహన్ బాబు, రైతు బజార్ ఎస్టేట్ అధికారి కోటేశ్వరరావు ఉన్నారు.



రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు బూసి వినీత శనివారం జిల్లా కలెక్టర్ డా. జి.సృజనను కలెక్టరేట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి జి. ఉమాదేవి ఉన్నారు.

### కాకాని వెంకట రత్నం జయంతి సందర్భంగా

# గ్రంథాలయానికి ఏసీ బహుకరణ





**గవర్నర్ పేట, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం గారి 124వ జయంతి సందర్భంగా వారి మనవడు శ్రీ కాకాని తరుణ్ గారు తాతగారి యొక్క విశిష్ట సేవలు వాటి గుర్తుగా ఠాగూర్ గ్రంథాలయంకి ఏసీ బహుకరించారు.ఆయన మాట్లాడుతూ విద్యతో పేద విద్యార్థులకు ఎంతో సేవ చేయొచ్చు అని ఆ విదంగా , నలుగురికి సహాయం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ గ్రంథాలయానికి ఒక ఏసీ ని కూడా బహుమతిగా ఇవ్వటానికి ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన శ్రీ నేలపూడి చిరంజీవి గారు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ కమిషనర్ ప్రెసిడెంట్ మరియు జడ్జిగారు మరియు మరొక ముఖ్య అతిథి శ్రీ అక్కి పెద్ది వెంకటరమణ గారు ఎన్టీఆర్ డిస్ట్రిక్ట్ కన్జ్యూమర్ కమిషనర్ కమిషన్ మెంబర్ మరియు జడ్జి గారు మరియు స్థానిక బీజేవైఎం నాయకులు శ్రీ నవీన్ గారు శ్రీ భాను గారు పాల్గొన్నారు 25 సంవత్సరాల క్రితం ఠాగూర్ గ్రంథాలయంలో చదువుకోటానికి వచ్చినప్పుడు సామాన్య పరిస్థితులు ఉండేవని ఇప్పుడు ఎంత అభివృద్ధితో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతూ పేద విద్యార్థులు అందరూ కూడా ఉన్నత స్థాయికి చేరటానికి గ్రంథాలయ సంస్థ మరియు సిబ్బంది ఎంతో కృషి చేయుచున్నారని దానిని మీరు అందరూ సద్వినియోగపరచుకొని ఉన్నత స్థానాలు అందుకోవాలని కోరారు నేలపూడి చిరంజీవి గారు మాట్లాడుతూ విద్యార్థులు భారత రాజ్యాంగంలోని వివిధ ఆర్టికల్స్ ను కూడా శ్రద్ధగా చదివితే మంచి మార్కులు పొంది కాంపిటేటివ్ పరీక్షలలో విజయవంతం అవుతారని కోరారు ఈ యొక్క గ్రంథాలయం ఎంత అధునాతన అధునాతనంగా తయారయ్యి పేద విద్యార్థులు ఎంతో మందికి ఉపయోగపడుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని స్వర్గీయ కాకాని వెంకటరత్నం గారి జయంతి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు కాకాని తరుణ్ మాట్లాడుతూ మా తాత గారి పేరు మీద ఏర్పడిన ఈ గ్రంథాలయంలో రమాదేవి గారు ఏసీలు కావాలని అడిగారని ప్రస్తుతం ఒక ఏసీ ని బహుకరిస్తున్నామని తరువాత ఇంకా కావలసిన ఫర్నిచర్ ను కూడా సహాయం చేయగలమని వెంకటరత్నం గారి పేరుతో ఉన్నటువంటి గ్రంథాలయం ఎంతోమందికి ఉపయోగపడుతున్నందుకు పుట్టినరోజు కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఠాగూర్ గ్రంథాలయం సిబ్బంది మరియు అధికారులు నిస్వార్ధంగా సేవ చేస్తున్నందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నామని తెలియజేశారు. ఏసీని బహుమతిగా ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు ఠాగూర్ గ్రంథాల అధికారిని శ్రీమతి కే రమాదేవి గారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్దులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ రెండవ విడత ఎంపిక జాబితా రిలీజ్




**నూజివీడు 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం యుజీ అడ్మిషన్లు-24 కు సంభందించిన రెండవ విడత కౌన్సెలింగ్ ఎంపిక జాబితా శనివారం అడ్మిషన్ కన్వీనర్, ప్రొఫెసర్ ఎస్. అమరేంద్ర, ఆర్కే వ్యాలి డైరెక్టర్ ప్రొఫెసర్.ఏ వి ఎస్ ఎస్ కుమార్ స్వామి, ఆర్ కే వి క్యాంపస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. పి. రవి కుమార్ మరియు డీన్ విద్యావేత్తలు డా. సీ హెచ్ రత్నకుమారి సమక్షం లో ఆర్కే వ్యాలీ క్యాంపస్ లో రిలీజ్ చేశారు. ఈ సందర్బంగా వారు మాటలాడుతూ మొదటి దశ లో జనరల్ కేటగిరీకి సంబంధించి 753 సీట్లకు ఎంపిక జాబితా సిద్ధం చేశారు . ఎంపిక జాబితా %షుషు.తీస్త్రబన్.ఱఅ% వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసారు. ఆర్కే వ్యాలీ మరియు ఒంగోలు క్యాంపస్ లకు ఎంపిక అయిన వారికి ఆర్కే వ్యాలీ క్యాంపస్ లో అదేవిధంగా నూజివీడు మరియు శ్రీకాకుళం క్యాంపస్ లకు ఎంపిక అయిన వారికి నూజివీడు క్యాంపస్ లో 9.8.2024 తారీకున కౌన్సెలింగ్ జరుగుతుంది. వికలాంగులు, ఎన్సిసి మరియు స్పోర్ట్స్ కోటా కి సంబందించిన జాబితా వచ్చే వారంలో విడుదల అవుతుంది అని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వారు ఎంపిక చేయబడిన క్యాంపస్ ప్రకారం 9.8.2024న కౌన్సెలింగ్‌కు హాజరు కావాలని తెలిపారు.డైరెక్టర్ మాటలాడుతూ ఎంపిక చేసిన విద్యార్థులు ఆగస్టు 19 మరియు 20 తేదీల్లో సంబంధిత క్యాంపస్‌లో రిపోర్ట్ చేయాలి అదేవిధంగా తరగతులు ఆగస్టు 21న ప్రారంభమవుతాయి అని తెలిపారు.

# అక్రమ వ్యాపారంపై పోరాటానికి అంతర్జాతీయ సహకారం తప్పనిసరి



**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** ఆసియా సెక్యూరిటీ, యాంటీ కౌంటర్‌ఫీటింగ్, ట్రేడ్‌మార్క్ అండ్ బ్రాండ్ ప్రొటెక్షన్ పేరిట ఇటీవల నిర్వహించిన సదస్సులో ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ ఇల్లీసిట్ ట్రేడ్ ప్రివెన్షన్ హెడ్ రోడ్నీ వాన్ డోరెన్ మాట్లాడుతూ, ఈ ముప్పును అరికట్టేందుకు, కఠినమైన నియంత్రణ, చట్టాలను జారీ చేయడంతో పాటు అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ సహకారం మూలస్తంభంగా ఉంటుందని అన్నారు. అక్రమ వ్యాపారం, నకిలీలకు వ్యతిరేకంగా పోరాటంలో సహకారం, ఐక్యత శక్తి అనే అంశంపై ఈ సదస్సు దృష్టి సారించింది. ప్రభుత్వం, బ్రాండ్‌లు, సమాజంపై అక్రమ వ్యాపారం చూపించే ప్రభావం గురించి చర్చించే బ్రాండ్ యజమానులు, నియంత్రకాలు, చట్టాన్ని జారీ చేసే ఏజెన్సీలు, ప్రభుత్వం, విధాన రూపకర్తలు, భద్రతా పరిష్కారాలను చూపించే నిపుణుల భాగస్వామ్యంతో ఈ సదస్సును నిర్వహించారు.

ఆంధ్రపత్రిక

జిల్లాలకు విలేఖరులు కావలెను

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914

గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9849998069, 8639287624

# పేదలందరికీ పక్కా ఇంటి కల సాకారం చేస్తాం

- హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు
- ఇంటి పట్టాల పేరుతో స్కాములకు పాల్పడ్డారు
- నిర్మాణానికిచ్చే సొమ్ములో కూడా జగన్ రెడ్డి కక్కుర్తి చాటుకున్నాడు
- కేంద్రం ఇచ్చే సొమ్మును తానిస్తున్నట్లు డ్రామాలాడాడు
- ఏడాదిలో పక్కా ఇళ్లు అందించాలని అధికారులకు మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశం.

**మచిలీపట్నం ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక) ;** పేదలకు పక్కా ఇంటి కల సాకారం చేసి తీరాల్సిందేనని రాష్ట్ర గనులు, భూగర్భ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు నగరం లోని వారి నివాసంలో మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులతో సమీక్షించారు. గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాల పేరుతో డ్రామాలు తప్ప ఎక్కడా, ఎవరికీ న్యాయం చేసింది లేదు. సెంటు పట్టాల పేరుతో భారీ స్కాములకు తెరలేపారన్నారు. అగ్గిపెట్టెల్లాంటి ఇళ్లు ఇచ్చి అవే గొప్ప అన్నట్లుగా వ్యవహరించారన్నారు.

కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలందరికీ ఇంటి పట్టాల మంజూరుకు సిద్ధమయ్యాం. త్వరలోనే అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేస్తాం. ఆ మేరకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నాడు ఎన్టీఆర్ పక్కా ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఇప్పుడు మళ్లీ ఇళ్ల పండుగ ప్రారంభం కాబోతోందన్నారు. ఇళ్ల పట్టాల కేటాయింపులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు.



# కళాశాల విద్యార్థులు 2.50 లక్షలమందికి బుక్స్ పంపిణీ

## ం మంత్రి : కొలుసు పార్థసారథి

**నూజివీడు, ఆగస్టు, 3 (ఆంధ్రపత్రిక) ;** రాష్ట్రంలోని 2. 50 లక్షల మంది కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలు అందిస్తున్నామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. నూజివీడులోని మదుపల్లి తాతయ్య బాబు జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా కానుక కింద పాఠ్య, నోట్ పుస్తకాలను మంత్రి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఒక్కరూ పేదరికం కారణంగా చదువుకు దూరం కాకూడదన్నది ముఖ్యమంత్రి ఆశయమని, అందుకే విద్యాభివృద్ధికి వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు.







రాష్ట్రంలో ఇంతవరకు కళాశాల విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా అందించలేదని, విద్యా మంత్రిగా నారా లోకేష్ పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం విద్యా శాఖ సమీక్షలో అధికారులు ఈ అంశాన్ని మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే కళాశాల విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలను ఉచితంగా అందించాలని ఆదేశించారని, 10 రోజులలోగా మంత్రి ఆదేశాలను అమలు చేసి, రాష్ట్రంలోని అన్ని కళాశాలల్లోని విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పాఠ్య, నోట్ పుస్తకాలను అందించడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టి అంతా రాష్ట్రాభివృద్ధి పైనే ఉందన్నారు. యువత ఉజ్జ్వల భవిష్యత్తు గురించి వారి తల్లితండ్రుల తరవాత అంతగా ఆలోచించేది విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ అని, చదువుకున్న యువతకు మెరుగైన రీతిలో నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ అందించేందుకు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేయూతతో నేటి యువత బాగా విద్యను అభ్యసించి వృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఓ ప్రభాకర్, కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, ప్రభృతులు పాల్గొన్నారు.

# నారా చంద్రబాబు దయవలనే చిరకాల స్వప్నం నెరవేరింది

## – నూజివీడు ఎమ్, ఆర్, పి, ఎస్. నాయకులు..



**నూజివీడు, ఆగస్టు, 3 (ఆంధ్రపత్రిక) ;** ముప్పై సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ ఎమ్, ఆర్, పి, ఎస్. ఉద్యమానికి అధ్యక్షులైన మంద కృష్ణ మాధిగకు అధినుండి అండ దండ గా ఉండి ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి జీవితాంతం రుణ పడి ఉంటామని ఎమ్, ఆర్, పి, ఎస్, నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీల వర్గీకరణ కు హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి నాయకులకు ప్రభుత్వానికి మరియు ప్రధాని మంత్రి నరేంద్రమోదీ గారికి రుణ పడి ఉంటామని అన్నారు. ఇంతటి చారిత్రక తీర్పుని ఇచ్చిన సుప్రీంకోర్టు 7 గురు న్యాయమూర్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు ప్రభుత్వం నుండి ఎంతో సహాయ సహకారం అందించిన మన రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథకి రుణ పడి ఉంటానని నాయకులు అన్నారు. ఆనాడు 30 సంవత్సరాల క్రితం ప్రారంభించిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు మంద కృష్ణ మాధిగకు నాటి నుండి నేటి వరకు ఎంతో తోడ్పాటు సహాయ సహకారాలు అందించింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నాయకులు గుర్తు చేశారు మా నాయకులు మంద కృష్ణ మాధిగకు కృతజ్ఞతతో ఉంటామని ఎన్నో కష్టాలు నష్టాలు ఎన్నో ఉద్యమాలు చేసి ఎన్నోకేసులకు లోనైన తరుణంలో మా ఈ ఉద్యమానికి వెన్నుతట్టి ఎంతో సహాయ సహకారాలు అందించింది మన ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడని తెలిపారు ఈ తీర్పు ద్వారా మా జాతికి ఎన్నో ఉద్యోగ అవకాశాలు వస్తాయని తద్వారా మా జాతి ఆర్థికంగా ఎదుకుతుందని ఇక నుండి మా కష్టాలు తీరి సుఖ సంతోషాలతో ఉంటామని ఏవత్తు మా మాదిగ జాతి అంతా ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు రాజ్యాంగంలోని ఆర్టికల్ అనుసరించే ఈ షద్యూల్ కులాలలోని ఉపకులాల అభివృద్ధికి వారి సామాజిక ఆర్థిక ఎదుగుదలకు రిజర్వేషన్ ను కేటాయించ వచ్చునని తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్థులకు ధన్యవాదాలు తెలిపారు తీర్పును పురస్కరించుకుని నూజివీడు తెలుగుదేశం పార్టీ ఆఫీసు నందు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని సంతోషాన్ని హార్షాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గ ప్రసాద్ , నూజివీడు పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు , నూజివీడు నియోజకవర్గ ఎం.ఎస్.ఎఫ్ అధ్యక్షులు వేంపటి వెంకటేశ్వరరావు ముళ్ళపూడి రామారావు, తుమ్మలపల్లి అశోక్ బొడ్డు రాజుగారు,కలపాల విలియమ్స్ దుబ్బాక దేవరాజు ,బొడ్డు రాజేష్ పులపాక చంటి మరియు తదితరులు పాల్గొన్నారు.

# చదువు కొత్త ఆవిష్కరణలకు దోహదం...

## నిరంతర ప్రోత్సాహం అవసరం ... ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ...

**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** చదువుతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని అందుకు దోహదపడే విద్యకు నిరంతర ప్రోత్సాహం అవసరమని ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. మచిలీపట్నం లేడీ యాంప్తిల్ హైస్కూల్లో శనివారం ఉదయం నలుగురు విద్యార్థులకు సాయన వీర భద్రయ్య – వీరరాఘవమ్మ సేవా సమితి ద్వారా ప్రోత్సాహక 15 వేల రూపాయల నగదు బహుమతులు అందజేశారు. రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావు సచాయ్ హెూటల్ యజమాని బండి సత్యనారాయణ ఈ సాయం అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. విద్య ద్వారా సమాజ ఎదుగుదలకు అవసరమైన ఎన్నో కొత్త ఆవిష్కరణలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. విద్యార్థులు చదువుతోపాటు జీవితానికి అవసరమైన పాఠాలను నేర్చుకోవాలన్నారు. తద్వారా జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి అవసరమైన ధైర్య సాహసాలు అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ విద్యను ప్రోత్సహించాలనే తలంపుతో పేద విద్యార్థులకు నగదు సాయం చేస్తున్న రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీల్ రావు ఎంతో అభినందనీయులన్నారు. తల్లిదండ్రుల పేరు మీద సేవా సమితి ఏర్పాటు చేసి గత కొన్నేళ్లు గా విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులు అందించడం హర్షణీయమన్నారు .రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావు మాట్లాడుతూ విద్యార్థుల చదువు సమాజాభివృద్ధికి దోహదం కావాలన్నారు. కృషి పట్టుదలతో విద్యార్థులు తమ భవిష్యత్తుకు బాటలేసుకోవాలన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే విద్యార్థులు తమ చదువుకు దూరం కాకూడదనే కాంక్షతో తాను ఈ ప్రోత్సాహ బహుమతులు అందిస్తున్నామన్నారు ఇందుకు అమెరికాలో ఉన్న తన కుమార్తె సాయన సంధ్య ఎంతగానో సహకరిస్తుందని చెప్పారు .సచాయ్ హెూటల్ యజమాని బండి సత్యనారాయణ మాట్లాడుతూ చదువుకు పేదరికం ఆటంకం కాకూడదన్నారు . కష్టనష్టాలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు విద్యార్థులు నిరంతరం శ్రమించాలన్నారు . చదువుకు ప్రోత్సాహం అందించడమే నిజమైన సేవగా ఆయన అభిలాషించారు. లేడీ యాంప్తిల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. మెటిల్డా రాణి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు హర్షియా తాతూన్(9 వ తరగతి )నాగదుర్గ (10వ తరగతి)దేవి (9వ తరగతి)తో పాటు మరో విద్యార్థి జ్ఞానేశ్వర్ (5 వ తరగతి,కేరళా పబ్లిక్ స్కూల్ )కు నగదు బహుమతులు అందించడం పట్ల అభినందనలు తెలిపారు .అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావు తన తల్లిదండ్రులు పేరు మీద ఏర్పాటు చేసిన సేవా సమితి ద్వారా ఈ తరహా సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కె వి కృష్ణారావు , లేడియాంప్తిల్ పాఠశాల తెలుగు టీచర్ ఎం. హైమావతి తదితర టీచర్లు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ చేయూతతో గిరిజనులకు

# సొంతింటి కల నేరవేరింది..

## జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** లబ్దిదారులు ఇళ్ళ కేటాయింపులో చెల్లించాల్సిన వాటాను ప్రభుత్వమే చెల్లించి సొంతింటి కలను నేరవేర్చడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన తెలిపారు. జెఎన్ఎన్ఎ యుర్బం పథకం కింద ఇంటిని కేచాయించేందు కు లబ్దిదారులు చెల్లించాల్సిన వాటా కింద గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహ యాన్ని శనివారం కలెక్టర్ జి. సృజన, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి జె. సునీతలు కలెక్టరే ట్లోని ఆమె ఛాంబర్ నందు లబ్దిదారులకు చెక్కు లను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విజయవాడ అజిత్ సింగ్ నగర్ సమీపంలో నివాసం ఉంటున్న గిరిజన సామాజికవర్గం (ఎరుకుల)కు చెందిన ట్రాన్స్ జెండర్ పాలపర్తి గౌరి, విభిన్నప్రతిభావంతురాలు మిండ్యాల మరియమ్మలకు ప్రభుత్వం జెఎన్ఎన్ఎయుఆర్యం పథకం కింద రాజరాజేశ్వరిపేటలో ఇళ్ళు మంజూరు చేయడం జరిగిందన్నారు. దయనీయ ఆర్థిక పరిస్థితి ఉన్న లబ్దిదారులు గృహాలను పొందేందుకు లబ్దిదారుల వాటా కింద చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేని స్థితిలో ఉన్నామని ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయాలని ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. లబ్దిదారుల పరిస్థితిని గుర్తించి గిరిజన సంక్షేమ శాఖ నుండి ఒక్కొక్కరికి 66 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి గృహ నిర్మాణాన్ని చేయడం జరిగిందని ఆమె తెలిపారు. లబ్దిదారులు చెల్లిం చాల్సిన వాటా కింద ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని నేరుగా నగరపాలక సంస్థకు చెల్లిం చి రాజరాజేశ్వరిపేటలో గృహాన్ని కేటాయించి సొంత ఇంటి కలను నేరవేర్చినట్లు జిల్లా కలెక్టర్ జి. సృజన తెలిపారు.

# హాస్టల్‌కు ఫ్యాన్లు ఏర్పాటు చేసిన మంత్రి పార్థసారధి



**నూజివీడు, ఆగస్టు, 3 (ఆంధ్ర పత్రిక) ;** నూజివీడు పట్టణంలోని ఎంప్లాయిస్ కాలనీలో గల శ్రీ మదుపల్లి తాతయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణములోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహంలో రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శనివారం సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేయించారు. పుస్తకాలు పంపిణీ సందర్భంగా శుక్రవారం రాష్ట్ర మంత్రి పార్థసారథి హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికలు చెప్పిన సమస్యలలో ప్రధానంగా ఫ్యాన్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రహించిన మంత్రి పార్థసారథి తక్షణమే ఫ్యాన్లు అందించాలని కార్యాలయ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. హాస్టల్ తనిఖీ చేసి 24 గంటలు గడవకముందే బాలికల కష్టాలు తీర్చేందుకు ఫ్యాన్లు అందించడంతో బాలికలు, హాస్టల్ వార్డెన్ రాష్ట్ర మంత్రి పార్థసారధికి కృతజ్ఞతలు తెలిపారు.

# నగరంలో యావరేజ్ స్టూడెంట్ నాని చిత్ర యూనిట్ సందడి





**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** నగరంలో యావరేజ్ స్టూడెంట్ నాని చిత్ర యూనిట్ సందడి చేసింది. చిత్రం విజయోత్సవ యాత్రలో భాగంగా బందరు రోడ్డు లోని ఒక హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో చిత్ర హీరో పవన్ కొత్తూరి మాట్లాడుతూ యావరేజ్ స్టూడెంట్ నాని చిత్రానికి ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రొమాన్స్, కామెడీ,యాక్షన్ అన్ని అంశాలు చిత్రంలో ఉండడంతో యువత ఈ చిత్రాన్ని వీక్షించేందుకు థియేటర్స్ కు తరలి రావడం ఆనందంగా ఉందన్నారు. చిత్ర విజయవత్సవ యాత్ర విజయవాడ నగరం నుంచి ప్రారంభించామని గుంటూరు,విశాఖపట్నం మీదుగా తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని వివరించారు. తాను ఈ చిత్రానికి దర్శకుడిగా వ్యవహరించడంతోపాటు హీరోగాను నటించి నట్లు పేర్కొన్నారు. ఈ చిత్రంలో రాజీవ్ కనకాల, ఝాన్సీ నటించిన పాత్రలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయని పేర్కొన్నారు. హీరోయిన్స్ కు తెలుగు భాష రాకపోయినప్పటికీ కూడా వారి పాత్రలకు తగిన న్యాయం చేశారని చెప్పారు. తాను దర్శకుడుగా తీసిన రెండో చిత్రం యావరేజ్ స్టూడెంట్ నాని విజయవంతం కావడంతో మరో చిత్రానికి దర్శకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తనకు అవకాశం వస్తే మెగాస్టార్ చిరంజీవి సినిమాకు దర్శకత్వం వహించాలని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు. అనంతరం హీరోయిన్స్ స్నేహ, సాహిబా భాసిన్ మాట్లాడుతూ ఈ చిత్రంలో హీరోయిన్సగా నటించే అవకాశం కల్పించిన దర్శకుడు పవన్ కొత్తూరి కి వారు కృతజ్ఞతలు చెప్పారు. విడుదలైన అన్ని కేంద్రాలలో తమ చిత్రానికి ప్రేక్షకుల విశేష స్పందన లభించడం సంతోషంగా ఉందన్నారు.

## కూతురు జీవితం నాన్న కల, నాన్న కలే

# కనకమహాలక్ష్మి కథ

'కలవారి కోడలు కనకమహాలక్ష్మి', ఆగస్టు 5 నుంచి జీ తెలుగులో సరికొత్త ధారావాహిక!




**కర్నూలు, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టులతో సాగే సీరియల్స్ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. నిండు నూరేళ్ళ సావాసం, జగద్ధాత్రి, మా అన్నయ్య, మేఘసందేశం వంటి సీరియల్స్ ఆరంభం నుంచే అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న తరుణంలో మరో ఆసక్తికరమైన కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి'. నమ్మక ద్రోహానికి బలైన ఇద్దరు వ్యక్తుల జీవితమే ఇతివృత్తంగా తెరకెక్కుతున్న ఈ సీరియల్ ఆకట్టుకునే కుటుంబ కథగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తండ్రీకూతుళ్ల బంధం, భార్యాభర్తల అనుబంధం మధ్య ఉద్వేగభరితంగా సాగే సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి' ఆగస్టు 5న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే!కూతురు భవిష్యత్తు కోసం ఆరాటపడే తండ్రి, ఆయన సంతోషం కోసం పాటుపడే కూతురు, తండ్రి కోరికను గౌరవించడం తప్ప మరో కల లేని కనకమహాలక్ష్మి కథే ఈ సీరియల్. తండ్రి కోరికమేరకు డిగ్రీ పూర్తి చేసిన కనకమహాలక్ష్మి ఓ దుష్టపన్నాగానికి బలైపోతుంది. అదే ఆమె జీవితాన్ని తలకిందులు చేస్తుంది. మరోవైపు బాధ్యతాయుతమైన కొడుకుగా ఉన్న విష్ణు విహారి జీవితం నమ్మకద్రోహానికి బలవుతుంది. విష్ణు విహారిని కలుసుకున్న కనకమహాలక్ష్మి జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది. అనూహ్యంగా జరిగే వివాహంతో ఇద్దరి జీవితాలు ముడిపడతాయి. ప్రేమ, పెళ్లి, విధి నడుమ సాగే కథ ఉత్కంఠరేపే మలుపులతో ఆకట్టుకుంటుంది. విధిని ఎదిరించి కనకం, విష్ణు వారి జీవన ప్రయాణంలోని అడ్డంకులను ఎలా ఎదుర్కొంటారు? అనేది తెలియాలంటే కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ తప్పకుండా చూడాల్సిందే!

# విద్యుత్ రంగంలో సంస్కరణలు మొదలు పెట్టింది చంద్రబాబునాయుడే





**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** విద్యుత్ రంగంలో సంస్కరణలు మొదలు పెట్టింది చంద్రబాబునాయుడే 2014-19 మధ్య కాలంలో తూర్పులో 8 విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మాణం చేశాం విద్యుత్ రెవెన్యూ కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ విద్యుత్ రంగంలో సంస్కరణలు మొదటిగా మొదలు పెట్టింది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. శనివారం ఉదయం 3వ డివిజన్ పరిధిలోని కనకదుర్గా నగర్ లో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించి స్థానికులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం కనకదుర్గా నగర్లో నూతనంగా నిర్మాణం చేసిన విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విద్యుత్ రంగంలో మొట్టమొదటి సారిగా సంస్కరణలను ప్రవేశపెట్టి నాణ్యమైన విద్యుత్తు వినియోగదారులకు అందచేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేదనని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందుగా మన రాష్ట్రంలోనే విద్యుత్ సంస్కరణలను చంద్రబాబునాయుడు మొదలు పెట్టారన్నారు. గతంలో తాను ఎంపీ, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఏ గ్రామానికి వెళ్ళినా మొదటిగా ఎదురయ్యేది విద్యుత్ సమస్యలేనని అన్నారు.



సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడం లేదా నాణ్యమైన విద్యుత్ అందడం లేదని ప్రజలు చెప్పేవారని అన్నారు. ఈ వ్యవస్థలో పలు సంస్కరణలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్క వినియోగదారుడికి నాణ్యమైన విద్యుత్ అందించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భావించి ముందుకు సాగారన్నారు. ఇప్పుడు నాణ్యమైన విద్యుత్తు రాష్ట్రం మొత్తం అందివ్వగలుగుతున్నారని చెప్పారు. 2014 సంవత్సరంలో ఈ విద్యుత్ సబ్ స్టేషన్ పరిసరాల్లోకి రావడానికి కూడా స్థానికులు భయపడేవారని చెప్పారు. ఎక్కడ విద్యుత్ వైర్లు తగిలి షాక్ కొడుతుందోనని పిల్లలను ఇటువైపునకు పంపే సాహసాన్ని తల్లిదండ్రులు చేసేవారు కాదన్నారు. ఇప్పుడు పూర్తిస్థాయిలో ఆధునీకరణ చేయడంతో పిల్లలు సైతం ఈ విద్యుత్ సబ్స్టేషన్కు ధైర్యంగా రావచ్చునని అన్నారు. 2014-19 సంవత్సరంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తూర్పు నియోజకవర్గంలో 8 నూతన విద్యుత్ సబ్ స్టేషన్లను నిర్మాణం చేశానని చెప్పారు. ఈ విద్యుత్ సబ్ స్టేషన్ను మోడరన్ విద్యుత్ సబ్ స్టేషన్గా నిర్మాణం చేశామన్నారు. ఇలాంటి విద్యుత్ సబ్ స్టేషన్లను మరిన్ని నిర్మాణం చేస్తామని చెప్పారు. విద్యుత్ శాఖ ఎస్.ఈ మురళీమోహన్ మాట్లాడుతూ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ విద్యుత్ సరఫరాతో పాటుగా ఈ కేంద్రంలో విద్యుత్ బిల్లులను కూడా వినియోగదారులు చెల్లించవచ్చునని అన్నారు. 3600 సర్వీస్లతో విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించామన్నారు. డీ.ఈ. హరిబాబు మాట్లాడుతూ విద్యుత్ బిల్లుల చెల్లింపుతో పాటుగా విద్యుత్ శాఖకు సంబంధించిన ఏ ఇతర సమస్యలనైనా ఈ కేంద్రానికి వచ్చిన వినియోగదారులు పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, తాడి బాబూరావు, గుత్తికొండ కృష్ణమోహన్, గుల్లపల్లి నారాయణరావు, గుత్తికొండ మోహనరావు, యలమంచిలి పండు, దాడి సుబ్బారావు, యలమందరావు, సీతారామయ్య, గోగినేని రాజేంద్రప్రసాద్, కె. మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం గెలిచింది.. దేశం అభివృద్ధి చెందుతుంది

*ఇంద్రకీలాద్రి నుండి తిరుమల వరకు పాదయాత్రగా నాగలింగం శివాజీ మహాసంకల్ప యాత్ర ప్రారంభంలో శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామి*



**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** దేశ, రాష్ట్ర అభివృద్ధిని, ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ముచ్చటగా మూడవసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలనే తన కోరిక నేరవేరడంతో భాజపా నాయకుడు నాగలింగం శివాజీ మొక్కు చెల్లించేందుకు సిద్ధమవడం హర్షణీయం అని తాళ్ళాయపాలెం శైవక్షేత్ర పీఠాధిపతి శివ స్వామి అన్నారు. మొక్కు తీర్చుకునే క్రమంలో శనివారం ఉదయం ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మను శివ స్వామితో కలిసి నాగలింగం శివాజీ దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం ఇవ్వగా దుర్గగుడి ఈవో కె.ఎస్.రామారావు వారికి అమ్మవారి చిత్ర పటం, ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఇంద్రకీలాద్రి నుంచి తిరుమల వరకు నాగలింగం శివాజీ చేపట్టిన మహాసంకల్ప పాదయాత్రను శివ స్వామి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ, ధర్మం మరోసారి గెలిచిందని ఫలితంగా దేశం మరింత అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడం శుభపరిణామం అని తెలిపారు. నాగలింగం శివాజీ మాట్లాడుతూ, ఇంద్రకీలాద్రి నుంచి తిరుమల వరకు నిర్వహిస్తున్న మహాసంకల్ప పాదయాత్ర జగన్మాత కనకదుర్గమ్మ, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి వార్ల దయతో దిగ్విజయంగా జరగాలని ఆకాంక్షించి యాత్రను ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర సంఘటన కార్యదర్శి మధుకర్, జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పలువురు ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

# జన్మదిన వేడుకలు



**ఎ. కొండూరు ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలనుఎ. కొండూరు మండలంలోని పాత కొండూరు కంభంపాడు గ్రామాల్లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ. కేశినేని శివనాథ్ (చిన్ని) మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. మన ప్రియతమ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) విజయవాడ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల పేద ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి పేదలకు వైద్య సదుపాయాలు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఆర్థికపరంగా సహాయ సహకారాలు అందిస్తూ ఎందరికో జీవనోపాధికై కుట్టుమిషన్లు తోపుడు బండ్లు అలాగే అన్న క్యాంటీన్ లు పెట్టి నిరుపేదలకు ఆకలి తీరుస్తున్న గొప్ప మనసున్న నాయకులని కొనియాడారు. ఏడు నియోజకవర్గాల్లో ని శాసనసభ్యులను గెలిపించిన ఘనత కేశినేని శివనాథ్ కే దక్కుతుందన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే లక్ష్యంగా పేదల వైద్యానికి ఆర్థిక సహాయం పేదల శుభకార్యాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత చిన్నికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో మరెన్నో గొప్ప పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ (చిన్ని) కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు న్యాయంపల్లి రామకృష్ణ సాదం నరసింహారావు వెంకటేశ్వరరావు చిన నరసింహారావు చిట్టిబోతుల మురళీకృష్ణ (సిపాయి) హరిబాబు బి గోపిరాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యాన శాఖ నుంచి రైతులకు రావలసిన బకాయిలు చెల్లింపు



**ఎ.కొండూరు ఆగస్టు3 (ఆంధ్రపత్రిక) :** ఉద్యాన శాఖ నుంచి సంబంధిత రైతులకు రావాల్సిన బకాయలు అయినటువంటి ఆర్ కె వి వై ఆయిల్ పామ్ కు సంబందించిన రాయతీ లు 2023- 24 కి హెక్టార్ కు మొక్కలకు సంబందించి 11,040 రూపాయలు అలాగే ఎరువులకు సంబందించి హెక్టార్ కు రూ.5,250. మొత్తం ఒక హెక్టారుకు గాను 16,300 రూపాయలు రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయటం జరిగింది. రైతు సోదరులు తమ బ్యాంక్ ఖాతాల్లో చూసుకో వాలని . అలాగే 2023-24 అర్థిక సంవత్సరం గాను మామిడి ,బొప్పాయి అలాగే అరటిపండు వేసిన రైతులకు కూడా వారి ఖాతాలలో జమ చెయ్యడం జరిగిందని ఉద్యాన శాఖాధికారి బి నరేంద్ర కుమార్ తెలిపారు. 2024-25 అర్థిక సంవత్సరానికి గాను కొత్తగా మామిడి, బొప్పాయి, అరటి వేసే రైతులనుంచీ దరఖాస్తు లు స్వీకరించడం జరుగుతుందని డ్రిప్ సేద్యం కావాల్సిన రైతులు కూడా 5 ఎ కరాలు లోపు వారికి 90% రాయతీ ఇవ్వటం జరుగుతుంది. 5 ఎకరాలు పైన ఉన్న రైతులకు గాను 50% రాయతి మీద డ్రిప్ పరికరాలకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నది. కావున రైతు సోదరులు ఉద్యాన శాఖ నుండి కావలసిన రాయతీ లకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని. మండల ఉద్యాన శాఖాధికారి బి నరేంద్ర కుమార్ తెలియజేశారు.

## పార్టీ మార్పు వదంతులను ఖండించిన కొండవీటి



**పెడన 03 ఆగస్టు (ఆంధ్రపత్రిక) :** తాను వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరుతున్నట్టు జరుగుతున్న ప్రచారాన్ని వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో ఖండించారు. ఇవన్నీ కేవలం అపోహ లేనని అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలను చేయవద్దని నాగబాబు కోరారు. ఈరోజు జరిగిన ఒక సంఘటనను ఆధారంగా చేసుకుని ఈ ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. తనకు ఎలాంటి ఉద్దేశం లేదన్నారు రాజకీయాలు లేకుంటే ఇంట్లో ఉంటానే తప్ప పార్టీ మారవలసిన అవసరం లేదని అన్నారు. వైసిపి వల్లే తనకు ఒక గుర్తింపు లభించిందని అలాంటి పార్టీని వదిలి వెళ్ళవలసిన అవసరం లేదని వివరణ ఇచ్చారు. దయచేసి ఇలాంటి ప్రచారాలను చేయవద్దని కోరారు.

## 42వ డివిజన్‌లో ఘనంగా

# ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3, (ఆంధ్ర పత్రిక ) :** పార్లమెంటుసభ్యులు కేశినేని శివనాద్ చిన్ని 56వ జన్మదిన వేడుకలు తెలుగుదేశం 42వ డివిజన్ అధ్యక్షులు శివాజీ ముదిరాజ్, ఎన్టీఆర్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు ముదిగొండ శివ ఆధ్వర్యంలో శివాలయం సెంటర్ నందు శనివారం ఘనంగా జరిగాయి. కేశినేని శివనాద్ భారీ కటౌట్ ఏర్పాటు చేసి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పశ్చిమ నియోజకవర్గం టి ఎన్ టి యు సి గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల రవీంద్ర పాల్గొనీ కేక్ కటింగ్ చేసి స్థానికులకు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కామా దేవరాజు, 40వ డివిజన్ అధ్యక్షులు పొనుగుపాటి చిన్న సుబ్బయ్య, పాల్గొన్నారు. ఈ జన్మదిన వేడుకల్లో 42వ డివిజన్ కమిటీ సభ్యులు పశ్చిమ నియోజకవర్గం టి ఎన్ టి యు సి అధ్యక్షులు ఇరపాని హనుమంతరావు, మైనారిటీ సెల్ నాయకులు రెహమాన్ భాయ్, ఎన్టీఆర్ జిల్లా మహిళా కార్యదర్శి మువ్వా విజయ, పశ్చిమ నియోజకవర్గం రజక సంఘం కన్వీనర్ నాంపల్లి కోటేశ్వరరావు, డివిజన్ మహిళా నాయకురాలు యడవల్లి సంధ్యారాణి, సీనియర్ నాయకులు ఉంగరాల సత్యనారాయణ, బొరిగొర్ల వెంకట్రావు, బొల్లు అనుదీప్ కందుల సుబ్రమణ్యం, తిరుపతిరావుతో కలరవి,శ్రీమన్నారాయణ, గణేష్, కరుణాకర్ రామినేని శివ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు "ఐఆర్" వెంటనే ప్రకటించాలి

**విజయవాడ, 3 ఆగస్టు (ఆంధ్రపత్రిక) ;** విజయవాడ లో రెవిన్యూభవన్ మీటింగు హాల్ లో శనివారం ఉదయం 11 గంటల నుండి ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గసమావేశం రాష్ట్ర చైర్ పర్సన్ శ్రీమతి పారె లక్ష్మి గారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ శ్రీమతి పొన్నూరు విజయ లక్ష్మి, ఇతర రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 26 జిల్లాల మహిళా విభాగం జిల్లా చైర్ పర్సన్లు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ చైర్మన్ బొప్పరాజు, స్టేట్ సెక్రెటరీ జనరల్ పలిశెట్టి దామోదర రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళా విభాగం రాష్ట్ర చైర్ పర్సన్ శ్రీమతి పారె లక్ష్మి మాట్లాడుతూ... గత ప్రభుత్వం హయాంలో కనీసం జీతాలు, పెన్షన్లు కూడా సకాలంలో అందక ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర అవస్థలు పడ్డారని, కానీ ఈ ప్రభుత్వం రాగానే, వరుసగా రెండు నెలలుగా మా జీతాలు, పెన్షన్లు ఒకటి, రెండు తేదీల్లో అందుతున్నాయని, మా కుటుంబాలు అందరూ సంతోషంగా ఉన్నారని , అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . గత ప్రభుత్వం అమలు పరిచిన 11 వ పిఆర్సీ "రివర్సు పిఆర్సీ" గా ప్రతి ఉద్యోగి మనసులో నాటుకు పోయిన విషయం అందరికీ తెలిసిందేనని, దానికి ప్రధాన కారణం అప్పటివరకు చెల్లించిన ఐఆర్ కన్నా తక్కువ ఫిట్మెంట్ ప్రకటించడం, అప్పటివరకు చెల్లిస్తున్న ఇంటి అద్దె, అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ తగ్గించడం, సవరించిన పే స్కేల్స్ ప్రకటించకపోవడం లాంటి అనేక ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తీవ్రంగా నష్ట పోయామని తెలిపారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించిన చైల్డుకేర్ లీవ్ అమలుపై ఆర్థిక శాఖ నుండి తగు ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని కోరారు. అలాగే గ్రామ సచివాలయాల నుండి రాష్ట్ర సచివాలయం వరకు అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగినులు పనిచేస్తున్నారని, వారు పనిచేసే చోట వారిపై జరిగే లైంగిక మరియు ఇతర వేధింపులపై ఇప్పటికే ఏర్పాటు చేశామని చెప్తున్న ఇంటర్నల్ కంప్లయింట్ కమిటీ (ఐసీసీ) లు సక్రమంగా ఏర్పాటు చేయలేదని, అందువలన మహిళా ఉద్యోగినులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, కనుక వారు పనిచేసే చోట మహిళా ఉద్యోగినులపై లైంగిక మరియు ఇతర వేధింపులపై ఫిర్యాదుల కొరకు ప్రతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా "షీ బాక్స్" లు ఏర్పాటు చేస్తే, , తద్వారా జిల్లా కలెక్టర్ గారిచే బాధించిన వారిపై తగు చర్యలు తీసుకోనే అవకాశం ఉంటుందని ఆమే తెలిపారు. ఈసమావేశంలో ముఖ్య అతిథి గా పాల్గొన్న బొప్పరాజు మరియు పలి శెట్టి దామోదరరావు లు మాట్లాడుతూ .... దశాబ్దాలుగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం కనీసం ఐ.ఆర్ కూడా గత ప్రభుత్వం ప్రకటించలేదనీ, ఇప్పటికే నియమించిన 12వ పిఆర్సీ కమిషనర్ రాజీనామా చేసినందున వెంటనే కొత్త పిఆర్సీ కమిషనర్ ను నియమించాలని, ఇప్పటికే రెండు పిఆర్సీల కాలాన్ని ఉద్యోగులు నష్ట పోయినందున, 12వ పిఆర్సీ నివేదికను నిర్ణీత కాలం వ్యవధిలోపు తెప్పించుకుని, వీలైనంత త్వరగా 12వ పిఆర్సీనీ అమలు చేయాలని, ఈ లోగా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు






వెంటనే ఐ.ఆర్ ప్రకటించి లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ ప్రభుత్వం రాగానే, రాష్ట్ర సచివాలయం మరియు శాఖాధిపతి కార్యాలయాల ఉద్యోగులకు 5-రోజుల పని దినాలు, 24% ఇంటి అద్దె అలవెన్స్ లకు సంబంధించి మరొక సంవత్సరంపాటు కొనసాగింపు ఉత్తర్వులు ఇచ్చినందుకు, అలాగే జి.పి.ఎస్ అమలు ఉత్తర్వులు నిలిపివేసినందుకు రాష్ట్ర గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి ఏపీ జేఏసీ అమరావతి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు . ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ శ్రీమతి పొన్నూరు విజయ లక్ష్మి మాట్లాడుతూ ...మహిళా విభాగం రాష్ట్రం లో బలోపేతానికి కృషి చేస్తామని, ఇప్పటికే రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో బలంగా ఉన్న మహిళా విభాగాన్ని రానున్న మూడు నెలల్లో డివిజన్ స్థాయిల్లో కూడా మహిళా విభాగాన్ని బలోపేతం చేస్తామని తెలిపారు. అలాగే త్వరలో మహిళా విభాగం జోనల్ స్థాయి సమావేశాలు కూడా నిర్వహించి, తద్వారా మహిళా విభాగం పటిష్ఠతకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిజేఏసి అమరావతి మహిళా విభాగం అసోసియేట్ చైర్ పర్సన్ సైకం శివకుమారి రెడ్డి, కోశాధికారి గంటా పావని, కో చైర్ పర్సనలు సాయి లక్ష్మి, విద్యా, రత్న కుమారి, సెక్రెటరిలు శ్రీమతి కోటేశ్వరి , జి.సిరివెన్నెల,.అరుణ కుమారి, వెంకమ్మ, సుశీల మరియు అమరావతి కోశాధికారి .మురళీకృష్ణ నాయుడు మరియు అనుబంధ సంఘ నాయకులు బి.కిషోర్ కుమార్ లేబర్ ఆఫీసర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, వేల్పుల అర్లయ్య, గ్రామవార్డు సచివాలయాల రాష్ట్ర అధ్యక్షులు, మల్లేశ్వర రావు (క్లాస్- ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు) , శ్రీ సంసాని శ్రీనివాస రావు (డ్రైవర్ల సంఘ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు), దుర్గా ప్రసాద్ (చైర్మన్, క్యాపిటల్ యూనిట్) ,శంకర్ రావు, జనరల్ సెక్రెటరి, క్యాపిటల్ యూనిట్ , శ్రీ డి.శ్రీనివాస్ (ప్రెసిడెంట్ , ఎన్టీఆర్ జిల్లా) శ్రీ బత్తిన రామకృష్ణ (చైర్మన్ అమరావతి , ఎన్టీఆర్ జిల్లా) , తధితరులు పాల్గొన్నారు.



## మెడికవర్ హాస్పిటల్స్‌లో
# రోబోటిక్ టెక్నాలజీపై సదస్సు




**విశాఖపట్నం, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** స్థానిక వెంకోజీపాలెం మెడికవర్ హాస్పిటల్ లో 3, 4 తేదీల్లో హెర్నియా వ్యాధి నుద్దేసించి రెండు రోజుల సదస్సును శనివారం ప్రారంభమైంది. విశాఖపట్నం పోలీస్ కమిషనరేట్ దిశా ఏసీపీ సిచ్ వివేకానంద ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలనుండి సుమారు 300 మంది సర్జన్స్ ఈ సదస్సులో పాల్గొన్నారు. చీఫ్ కన్సల్టెంట్ జనరల్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ కే. తిరుమల ప్రసాద్ ఆద్వర్యంలో ఈ కాన్ఫరెన్స్, ఓపెన్ ఆపరేషన్స్ పాత ట్రెడిషన్ ని పక్కనపెట్టి లేటెస్ట్ రోబోటిక్ టెక్నాలజీ తో చేసే విధానం ఇప్పుడు వస్తున్న యంగ్ సర్జన్స్ కు ఉపయోగపడుతుందని, హెర్నియా లైవ్ ఆపరేటివ్ నిర్వహించి ప్రస్తుత క్రొత్త శస్త్రచికిత్స విధానాల్ని తెలియజేశారు. హెర్నియా సమస్యకు సర్జరీ చక్కని మార్గం అని. హెర్నియా సమస్యను గుర్తించకుండా అజాగ్రత్త చేస్తే అది ప్రాణానికి సమస్యగా మారుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఇతర అతిధులు ఏపీ రీజినల్ డైరెక్టర్ మెడికవర్ హాస్పిటల్స్ నిమ్మగడ్డ పద్మజ, డైరెక్టర్ అఫ్ సర్జికల్ గాస్ట్రో ఎంటరోలాజిస్ట్ డాక్టర్ బి బి దాస్, డా " జె. సి నాయుడు డా " శివ శంకర్, డా " పీఎస్ శ్రీనివాస్ రావు డా " ఎంవీఎస్ఎస్ బాపారావు డా' దీపక్ సుబ్రమణ్యం , డాక్టర్స్ హాస్పిటల్ సిబంది పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ కళాశాలలు
# ఆదివారం సెలవు పాటించాల్సిందే..



**విశాఖపట్నం,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విశాఖ ఉమ్మడి జిల్లాలో అన్ని యాజమాన్యాల ఇంటర్మీడియట్ కళాశాల లు ఆదివారం, రెండో శనివారం, ఇతర ప్రభుత్వ సెలవు దినాల్లో ఎట్టి పరిస్థితుల్లో కళాశాలలు తెరవడా నికి వీల్లేదని, సెలవులు పాటించాల్సిందే ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఒ పి.మురళీధర్ శనివారం ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు సెలవు దినాల్లో కూడా కళాశాలకు రప్పించి, క్లాసులు నిర్వహిం చడంతో వారు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో కూడా సెలవు దినాల్లో క్లాసులు నిర్వహించడానికి వీల్లేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ ఆదేశాలు ప్రకారం బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఏ కళాశాలకు ఎటువంటి మినహాయింపులు ఉండబోవని అన్నారు. వీటిని పర్యవేక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు, ఉత్తర్వులు ఉల్లంఘించిన వారి కళాశాలల గుర్తింపు రద్దుతో పాటు వివిధ చర్యలు తీసుకుంటామని అన్నారు.

## కొండప్రాంతంలో సాగు చేసుకుంటున్న
# రైతులకు న్యాయం చేయండి



**మునగపాక, ఆగస్టు 3, ఆంధ్రపత్రిక:** సుమారు ముప్పై సంవత్సరాల నుండి పాటిపల్లి, నారాయుడిపాలెం పంచాయతీ పరిధిలో గల యాభై మంది రైతులు ఈ ప్రాంతంలో గల కొండ ప్రాంతాన్ని సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. సాగు చేసుకుంటున్న రైతులకు 2009వ సంవత్సరంలో ప్రభుత్వం సర్వేచేసి పట్టాలు, పట్టాదారి పాస్ పుస్తకాలని అందచేశారు.ఈ కుటుంబా లకు కొండ ప్రాంతమే జీవన ఆధారంగా ఉంది. ఈ రైతులకు ప్రభుత్వం నుంచి సదుపాయాలు,రైతు భరోసా సహాయం కూడా అందుతున్నాయి. అయితే ఇంత వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారం ఈ బూముల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ఉన్నాయి. రెండు నెలల క్రితం నుండి ఈ భూములకి సంబంధించిన వివరాలు ఆన్లైన్ నుండి తొలగించబడ్డాయి. ఈ రకంగా భూముల వివరాలు ఆన్లైన్ నుండి ఎందుకు తొలగించి బడ్డాయో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ భూముల వివరాలు ఆన్లైన్ నుండి ఎందుకు తొలగించి బడ్డయో ఎవరు తొలగించా రో చెప్పాలని పాటిపల్లి,నారాయుడిపాలెంకి చెందిన రైతులు సుమారు యాభై మంది మునగపాక తహసీల్దార్ కార్యాలయంలో, అనకాపల్లి ఆర్డిఓ కార్యాలయంలో వినతి పత్రాలు అందజేశారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన అసైన్మెంట్ లాండ్ మేరకు వివరాలను ఆన్లైన్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాకర అప్పారావు, కాకర సింహాచలం, కాకర వీరునాయుడు, కోయిలాడ లక్ష్మి, గొన్నబతుల అప్పారావు, ఎదిరి అప్పారావు, యర్రా అప్పలనరసమ్మ, కిలారి వెంకట లక్ష్మీ, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవులు అవకాశం కల్పించాలి

### డాక్టర్ కేకేవి నారాయణరావు



**అనకాపల్లి, ఆగస్టు 3 ఆంధ్రపత్రిక :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం మంగళగిరిలో శనివారం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ కే కే వి నారాయణరావు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పళ్ళ శ్రీనివాసరావును. మర్యాదపూర్వకంగా కలిశారు పార్టీ నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తున్న నేపథ్యంలో కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని లేకుంటే ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందు కు అవకాశం కల్పించాలని శ్రీనివాసరావును కోరారు గతంలో ఏపీఎం ఎస్టిడిఎస్ రాష్ట్రంలో రెండు డైరెక్టర్ పోస్టులకు గాను ఒక డైరెక్టర్గా రెండేళ్లుగా పదవులు కొనసాగారు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి చురుకైన పాత్ర పోషిస్తున్న తనకు అవకాశం కల్పించాలని శ్రీనివాసలను కోరారు ఈ కార్యక్రమం లో బుద్ధ సోమేశ్ మళ్లీ నాగేశ్వరరావు సేనాపతి నాయుడు దేశం నాయకులు తదితరులు తన వెంట ఉన్నారు.

## మొగల్తూరు వన మల్లికార్జున స్వామి వారి ఆలయం నందు
# దక్షిణాది జలకావిడయాత్ర



**మొగల్తూరు, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామంలో వన మల్లికార్జున స్వామి వారి ఆలయం నందు ఆగస్టు 5వ తేదీ నుండి సెప్టెంబర్ రెండో తేదీ వరకు శ్రావణ మాస సోమవారములు (5 వారములు) ఉత్తరాదిన జరుగుతున్న జల కావిడి యాత్ర మాదిరిగా మన దక్షిణాదిన కూడా శ్రీ భ్రమరాంబికా సమేత వన మల్లికార్జున స్వామి వారి ఆలయం నందు ప్రతి సోమవారం జలాభిషేకం నిర్వహిస్తున్నట్లు మొగల్తూరు వడియార్ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. భక్తులు అందరూ పాల్గొని స్వామివారి దక్షిణాది జల కావిడి యాత్రలో పాల్గొనవలసినదిగా వారు కోరారు.

## సుప్రీం కోర్టు షెడ్యూల్ కులాల విభజన విషయంలో
# ఇచ్చిన తీర్పును పునః పరిశీలించాలి



**మునగపాక, ఆగస్టు 3, ఆంధ్రపత్రిక:** రాష్ట్ర ప్రభుత్వాలు వారి యొక్క రాజకీయ స్వప్రయోజనాల కొరకు సజాతీయ సమూహంగా ఏర్పడిన షెడ్యూల్డ్ కులాలను రిజర్వేషన్ పేరుతో విడగొట్టి రాజకీయ ప్రయోజనాలు పొందుతున్నారు. షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉన్నటువంటి అన్ని కులాలు అంటరానితనం అస్పృశ్యతకు గురి అవుతున్నవే. అనాది నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు షెడ్యూల్డ్ కులాల వారి సంక్షేమ అభివృద్ధి పేరుతో వేల లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్తున్నప్పటికీ నేటికీ అగ్రవర్ణాల మనోభావాలలో దళితులు పట్ల వివక్షత తొలగించలేకపోయింది. దళితులు అనేకమైన ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని పరిష్కరించకుండా వారి దళిత ప్రయోజనాల కొరకు ఏర్పాటు చేసిన రిజర్వేషన్లను విడగొట్టి వారి ఐక్యతను దెబ్బతీస్తున్నారు. అసలు ఎస్సీ రిజర్వేషన్ అంశము ఎస్సీ జాబితాలో ఉన్న 59 కులాలు మరియు కొత్తగా జాబితాలో చేర్చిన కులాలతో కలుపుకొని 63 కులాలకు సంబంధించిన అంశం. అది కేవలం మాల మాదిగల అంశంగా పరిగణించడం బాధాకరమైన విషయం. సుప్రీం కోర్టు ఆగస్టు ఒకటో తారీఖున ఇచ్చిన ఎస్సీ రిజర్వేషన్స్ ఉప- వర్గీకరణ రాజకీయాలకు తలంచినట్లు అనిపిస్తుంది. కోర్టులు కేసులను వ్యాఖ్యానిస్తాయే తప్ప పాలన చేయు. కానీ ఎస్సీ రిజర్వేషన్ ఉప వర్గీకరణ విషయంలో కోర్టులే తీర్పునిచ్చి కొన్ని ఆదేశాలను తయారు చేసే రాష్ట్రాలకు రిజర్వేషన్ పై పూర్తి హక్కును కల్పిస్తూ తీర్పు జారీ చేయడం అనేది అర్థం కాని విషయంగా ఉంది. రిజ ర్వేషన్ అనేది రాష్ట్రపతికి సంబంధించిన అంశము ఆర్టికల్ 341 ప్రకారం ఏదైనా ఒక కులం గాని ఒక జాతి ఒక సమూహం వంటివి షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉండాలన్న తీసివేయాలన్నా రాష్ట్రపతికి పూర్తిగా హక్కు ఉంది. కానీ సుప్రీంకోర్టు వంటి ఉన్నత న్యాయస్థానం తీర్పుతోపాటు రాష్ట్రాలకు రిజర్వేషన్‌పై హక్కులను జారీ చేయడం రాష్ట్రపతి హక్కులను మరియు 341 ఆర్టికల్ ను ఉల్లంఘించడం అవుతుంది. మన భారతదేశంలో షెడ్యూల్డ్ కులాల వారు జనాభా ఎంత అనే విషయం నేటికీ స్పష్టత లేదు కేవలం రాజకీయ ప్రయోజనాలకు కేంద్ర రాష్ట్రాలు ఆడుతున్న ఒక నాటకం. దీనిలో షెడ్యూల్ కులాల జాబితాలో ఉన్న మాలలు తెలివైన వాళ్ళు అభివృద్ధి చెందినవారు ఆ జాబితాలో ఉన్న అన్ని కులాలు కంటే విద్యా ఉద్యోగ రాజకీయ మరి యు ఇతర ఇతర వాటిలో అభివృద్ధి చెందారు అని చెప్తున్నారు తప్ప మాలలలో ఇంకా అట్టడుగు స్థాయిలో ఉన్నటువంటి ప్రజలను ఎందుకు పరిగణలోనికి తీసుకొని లేదు. కావున సుప్రీంకోర్టు వంటి ఉన్నత న్యాయస్థానం మేము ఎప్పుడూ గౌరవిస్తాము మీరు ఇచ్చిన తీర్పులను కూడా గౌరవిస్తాము కానీ ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ రిజర్వేషన్ ఉప- వర్గీకరణ విషయంలో పునః పరిశీలన చేయాలని తద్వారా షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలని కోరుకుంటూన్నాము.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, డీవీఎంసి మెంబర్ రేపాక మధు, పిట్టా అప్పారావు అంబేద్కరిజం పునాది గుంట్ల అప్పారావు, లంబా అప్పారావు, గొంది అప్పారావు, పిల్లి అప్పారావు, వేల శివ గణేష్, విష్ణు, కె.గణేష్, ఉషా అప్పారావు, గంజి రమణ తదితరులు పాల్గొన్నారు.

## స్థాయి సంఘం ఎన్నికల బరిలో
# 20 మంది అభ్యర్థులు ఖరారు

### - జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ



**విశాఖపట్నం, ఆగస్టు 03 (ఆంధ్రపత్రిక):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికల బరిలో 20 మంది అభ్యర్థులు కూడా పోటీలో ఉన్నట్లు జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.స్థాయి సంఘం ఎన్నికలకు 20 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని, ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటల లోపు నామినేషన్ పత్రములను ఎవరూ ఉపసంహరించుకోనందున, నామినేషన్ వేసిన 20 మంది అభ్యర్థులు ఎన్నికల పోటీలో ఉన్నారని అదనపు కమిషనర్ తెలిపారు. సంబంధిత అభ్యర్థుల జాబితాను జివిఎంసి ప్రధాన కార్యాలయం నోటీసు బోర్డు నందు ప్రదర్శించడమైనదన్నారు. ఆగస్టు 7, బుధవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఫలితాలు కూడా వెల్లడించడం జరుగునని ఆయన తెలిపారు.

## కొణతాల ఆదేశాలతో
# స్పందించిన విద్యుత్ ఉద్యోగులు



**అనకాపల్లి,ఆగస్టు3(ఆంధ్రపత్రిక):** మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలతో విద్యుత్ ఉద్యోగుల్లో కదలిక మొదలైంది. అనకాపల్లి పట్టణంలోని గవరపాలెం చాకలిపేట ట్రాన్స్ఫార్మర్ మూలంగా లోఓల్టేజ్ తో పడుతున్న ఇబ్బందులను రామకృష్ణ దృష్టికి ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు శుక్రవారం తీసుకువెళ్లారు. రింగ్రోడ్లోని పార్టీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. దీంతో ఆయన వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీపీడీసీఎల్ అధికారులను ఆదేశిస్తూ నోటు ట్రాన్స్ఫర్ చేశారు. దీంతో వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించేందుకు రంగంలోకి దిగారు.. దీంతో స్థానిక ప్రజలనుండి హర్షం వ్యక్తమవుతోంది కొన్నాళ్లుగాలో వోల్టేజీతో ఇబ్బందులు పడ్డ ప్రజలు సమస్య పరిష్కారం దిశగా వెళుతుండటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బుద్ధ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో
# తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం



**అనకాపల్లి, ఆగస్టు 3 ఆంధ్రపత్రిక:** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా విశాఖ జిల్లా చీడికాడ మండలం అప్పలరాజు పురం గ్రామంలో శనివారము అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్ర మం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు ఉద్దేశించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. సంధ్య ఏఎన్ఎం వి నాగమణి లుమాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే అరగంటలో తల్లిపాలు పట్టించడం బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమన్నారు మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు ఆహారంగా ఇవ్వాలన్నారు ఆరు నెలల నుండి తల్లిపాలుతోపాటు అనుబంధ ఆహారాన్ని కూడా ఇవ్వాలని సూచించారు పిల్లలకు ఎంత ఎక్కువగా తల్లిపాలను తాగిస్తే అంత ఎక్కువ పాలు ఉత్పత్తి అవుతాయని తల్లిలకు తెలిపారు మార్కెట్లో దొరికే కృత్రిమ పాలు తల్లిపాలుకు సాటి రావు అన్నారు బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్షాన్ని తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా మానసికంగా ఎదుగుతారని తెలిపారు తల్లిపాలు తాగించడం వలన బిడ్డలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా అంటువ్యాధులు అతిసారము శ్వాస చెవికి సంబంధించిన వ్యాధులు భార్య నుండి బిడ్డకు రక్షణ కలుగుతుందన్నారు అనంతరము పిఎస్సి సిబ్బంది గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు హెల్త్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

## కూటమి నాయకులు వేధింపులు తాళలేక
# వైసిపి వార్డు మెంబర్ మృతి



**అనకాపల్లి, ఆగస్టు 3 ఆంధ్రపత్రిక :** కసింకోట మండలం బయ్యవరం గ్రామంలో శనివారము కూటమి నాయకులు రెవిన్యూ సిబ్బంది వేధింపులకు తాళలేక వైసీపీ పార్టీకి చెందిన నాలుగో వార్డ్ మెంబర్ గొల్లవెల్లి బాబురావు(. 41) తన ఇంట్లో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. గతంలో కూడా బాబురావు పై రెవెన్యూ అధికారులు తప్పుడు ఫిర్యాదులతో వేధించే వారిని కుటుంబ సభ్యులు తెలిపారు స్థానికుల కథనం ప్రకారం గొల్లవెల్లి బాబు రావు టీ స్టాలు పెట్టుకొని తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు అయితే గత ఎన్నికల్లో వైసిపి పార్టీ విజయానికి పనిచేశాడంటూ బాబురావు పై టీ స్టాల్ తొలగించాలంటూ రెవెన్యూ సిబ్బంది కూటమ నాయకులు. గత మూడు రోజులుగా ఒత్తిడి చేస్తున్నారు సోమవారం నాటికి తొలగించుకుంటే స్వచ్ఛం దంగా మేమే తొలగిస్తామంటూ నోటీస్ అంటించారు దీంతో తీవ్ర మనస్తాపం చెందిన బాబురావు ఉరిపోసుకొని మృతి చెందాడు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందడానికి గల కారణా లు అడిగి తెలుసుకున్నారు అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నాను పోలీసులు తెలిపారు.

# రైతుల కష్టాలు గట్టెక్కేనా?

### పడని వర్షాలు - నిండని చెరువులు
### 50శాతం నాట్లు పడినా ప్రశ్నార్థకంగా వర్షాలు!
### ఆందోళనలో మండల రైతాంగం



**వేపాడ,ఆగస్టు3(ఆంధ్రపత్రిక):** తుఫాన్ ప్రభావంతో ఇటీవల కొద్దో గొప్పో కురిసిన వర్షాలకు రైతులు అప్రమత్తమై ఆత్రుతగా వరి నాట్లు వేసిన సంగతి తెలిసిందే.కేవలం పల్లపు పొలాల్లో మాత్రమే 50శాతం మేర వరి నాట్లు వేసినప్పటికీ చెరువుల్లో పుష్కలంగా నీరు చెరకపోగా వర్షాలు కూడా పడకపోవడంతో రైతులకు కష్టాలు మొదలయ్యాయి.ప్రస్తుతం వర్షాలు పడకపోగా ఎండలు మాత్రం బాగా మండిపోతున్నాయి.వర్షాలు పడకపోవడం ఎండలు బాగా పెరిగిపోవడంతో నాట్లు పడిన వరి పొలాలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయి. ఇదిలా ఉండగా మండలంలో ఇంకా 50శాతం మేర మెట్ట ప్రాంతాల్లోని పొలాల్లో నీరు లేక నాట్లు పడక మండల రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు.నారు మాత్రం బాగా ఎదిగి సిద్దంగా ఉన్నప్పటికీ వర్షాలు పుష్కలంగా పడక పోవడంతో నాట్లు వేసే అవకాశం కనిపించడం లేదని రైతులు ఆందోళనకు గురవుతున్నారు.నాట్లు వేసిన పొలాల్లో అక్కడక్కడ నీరు లేక ఎండిపోయే పరిస్థితి కనిపిస్తుండటంతో నీటి ఇంజన్లుతో కొంతమంది రైతులు నీరు తోడి పొలాలు ఎండిపోకుండా కాపాడే పనిలో ఉన్నారు.అటు 50శాతం పొలాల్లో నాట్లు పడక ఇటు నాట్లు వేసిన పొలాలకు నీరు లేక రైతులు తీవ్రంగా సతమత మవుతున్న పరిస్థితి నెలకొంది.ఇప్పటికే మండల రైతాంగం వ్యవసాయ పెట్టుబడులు అధికంగా పెట్టిన నేపథ్యంలో వరుణుడు కరుణించి పుష్కలంగా వర్షాలు కురిపించకుంటే రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోతే మండల రైతాంగం ఆర్థికంగా కుదేలు కావడం తథ్యం.

# పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం



**అనకాపల్లి ఆగస్టు 3 ఆంధ్రపత్రిక:** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా విశాఖ జిల్లా చీడికాడ మండలం అప్పలరాజు పురం గ్రామంలో శనివారము అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు ఉద్దేశించి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి. సంధ్య ఏఎన్ఎం వి నాగమణి లుమాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే అరగంటలో తల్లిపాలు పట్టించడం బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి మార్గమన్నారు మొదటి ఆరు నెలల వరకు శిశువుకు తల్లిపాలు ఆహారంగా ఇవ్వాలన్నారు ఆరు నెలల నుండి తల్లిపాలుతోపాటు అనుబంధ ఆహారాన్ని కూడా ఇవ్వాలని సూచించారు పిల్లలకు ఎంత ఎక్కువగా తల్లిపాలను తాగిస్తే అంత ఎక్కువ పాలు ఉత్పత్తి అవుతాయని తల్లిలకు తెలిపారు మార్కెట్లో దొరికే కృత్రిమ పాలు తల్లిపాలుకు సాటి రావు అన్నారు బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే రక్షాన్ని తల్లిపాలు తాగిన పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా మానసికంగా ఎదుగుతారని తెలిపారు తల్లిపాలు తాగించడం వలన బిడ్డలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తద్వారా అంటువ్యాధులు అతిసారము శ్వాస చెవికి సంబంధించిన వ్యాధులు భారి నుండి బిడ్డకు రక్షణ కలుగుతుందన్నారు అనంతరము పిఎస్సి సిబ్బంది గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు హెల్త్ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

# తల్లిపాల వారోత్సవాల అవగాహన



**అచ్యుతాపురం, ఆగస్టు 3 ఆంధ్రపత్రిక:** బిడ్డకు భూమి మీద దొరికే అమృతం ఏదైనా ఉందంటే అది తల్లి పాలే అని హరిపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ కళ్యాణి తెలియజేసారు. కార్యక్రమంలో భాగంగా పెదపాడు సచివాలయంలో జరిగిన సదస్సులో ఆమె మాట్లాడుతూ ఆరు నెలల పాటు విధిగా తల్లిపాలే ఇవ్వాలి. రెండేళ్ల వరకు పట్టాలి. తద్వారా బిడ్డ రోగనిరోధక శక్తి పెరుగుతుందని, తల్లికి బిడ్డకు అనుబంధం ఏర్పడుతుందని, గర్భనిరోధక సాధనంగా ఉపయోగపడుతుందని, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన ఇద్దరికీ ఉపయోగం అని తెలియజేశారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో గల వివిధ గ్రామాలలో ఇటువంటి సదస్సులు జరుగుతున్నాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు సునీత, ఉమామహేష్, వైద్యసిబ్బంది వరలక్ష్మి,నాగలక్ష్మి , శివమ్మా, వరలక్ష్మి, కరుణ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలందరి సమస్యలు తీరుస్తా..

(మొదటిపేజీ తరువాయి)



వినతులు సమర్పించారు. ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కార్యాలయం కిక్కిరిసింది. అక్రమాలకు పాల్పడిన అధికారులను వదిలేది లేదని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వినతులు అన్నింటిని పరిష్కరించడమే తమ లక్ష్యమన్నారు. రెవెన్యూ సంబంధిత సమస్యల పైనే అధికంగా ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సమస్యల కు కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రికార్డులను కూడా తారుమారు చేశారని చంద్రబాబు ఆరోపించారు. "రీసర్వే అస్తవ్యస్తంగా జరగడం వల్లే ప్రజలకు ఇబ్బందులు వస్తున్నాయి. ప్రతి జిల్లాలో రెవెన్యూ సంబంధిత ఫిర్యాదుల స్వీకరణకు ప్రాధాన్యం ఇస్తాం. రెవెన్యూ శాఖను గత ప్రభుత్వంలో నిర్వీర్యం చేశారు. మదనపల్లె ఘటనే రెవెన్యూ శాఖ నిర్వీర్యానికి ఉదాహరణ. వ్యవస్థలను 100 రోజుల్లో గాడిన పెడతాం. రెవెన్యూ శాఖను ప్రక్షాళన చేస్తాం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. సమస్యలను విభాగాల వారీగా విభజించి పరిష్కరిస్తాం. వినతులు ఇచ్చేందుకు అమరావతి రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తాం. నియోజకవర్గాలు, జిల్లాల్లో ఫిర్యాదులు తీసుకునేలా ఏర్పాట్లు చేస్తాం. నా పర్యటనల వల్ల ఎవరూ ఇబ్బందిప డకుండా మార్పులు తెస్తాం. శాఖల వారీగా సమీక్షలు సత్ఫలితాలు ఇస్తున్నాయి" అని చంద్రబాబు తెలిపారు.

## యామినీ కృష్ణమూర్తి సంప్రదాయానికి ప్రతీక

**విజయవాడ,ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** పద్మావిభూషణ్ యామినీ కృష్ణమూర్తి ఒక నర్తకి కంటే ఎక్కువ ఆమె నృత్యం యొక్క ఎన్సైక్లోపీడియా, సంప్రదాయం యొక్క భాండాగారం మరియు స్ఫూర్తికి దారితీసింది. యామిని కృష్ణమూర్తి వయసు 83. జనవరి నెల నుండి అనారోగ్య ఇబ్బందులతో ఢిల్లీ అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయారు. కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సి నాట్యాలలో ఎన్నో ప్రదర్శనలు చేశారు. కర్ణాటక సంగీతంలోనూ అద్భుతంగా రాణించారు. పాడుతూ నృత్యం చేయడంతో ఆమెకు అమోఘమైన పేరు వచ్చింది. ఆమె మరణం నాట్యరంగానికి ఎప్పటికీ పూరించలేని శూన్యాన్ని మిగిల్చింది. ఆమెను నటరాజ్ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ద్వారా 2015లో విజయవాడలో జరిగిన అమరావతి నృత్యోత్సవలో జీవన సాఫల్య పురస్కారం అందచేయటం జరిగింది. ఆమె విద్యార్థులు, ఆమె నాట్య ప్రదర్శనల యొక్క విలువలు ద్వారా ఆమె వారసత్వం కొనసాగుతుందని మేము ఓదార్పు పొందుతాము. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె నృత్యం రాబోయే తరాలకు స్ఫూర్తినివ్వాలని కోరుకుంటున్నాను.



2015లో విజయవాడలో జరిగిన అమరావతి నృత్యోత్సవలో జీవన సాఫల్య పురస్కార కార్యక్రమంలో ఐలాపురం రాజాని, యామినీ కృష్ణమూర్తి సన్మానించిన దృశ్యం

## అమరావతిలో ఐఐటీ బృందం పర్యటన

**అమరావతి,ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):**రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందం పర్యటించింది. ఈ ప్రాంతంలో ఐదేళ్లుగా ఎండకు ఎండి, వానకు తడిసిన నిర్మాణాలను పరిశీలించింది. సెక్రటేరియట్, హెచ్ఓడీ భవనాలు, హైకోర్టు నిర్మాణాల పటిష్టతపై ఈ బృందం అధ్యయనం చేయనుంది. ఐకానిక్ టవర్ల వద్ద రాఫ్ట్ ఫౌండేషన్ నిపుణులు పరిశీలించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో కలిసి నీటిలో మునిగిన నిర్మాణాల పరిశీలన చేపట్టారు. ఈ నిర్మాణాలను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాత నిపుణుల బృందం నివేదికను సీఆర్డీఏకు అప్పగించనుంది.

## పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు

(మొదటిపేజీ తరువాయి)

రద్దు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులకు మన రాయబార కార్యాలయం తాజా అడ్వైజరీ జారీ చేసింది. అప్రమత్తంగా ఉంటూ భద్రతా నియమాలను పాటించాలని సూచించింది. భారత పౌరుల ప్రయాణాలకు సంబంధించి లెబనాన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీ జారీచేసిన మరుసటి రోజు ఇజ్రాయెల్‌లోని కార్యాలయం మన పౌరులను అప్రమత్తం చేసింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు జాగ్రత్తగా వ్యవహరించండి. దేశంలో అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండండి. సురక్షిత ప్రదేశాలకు దగ్గర్లో ఉండండి. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. మన దేశ పౌరుల భద్రతకు సంబంధించి ఇజ్రాయెల్ అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నాం అని ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది. ఇంగ్లిష్, హిందీ, తెలుగు, కన్నడ భాషల్లోనూ అడ్వైజరీ జారీ చేసింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన నంబర్లను పోస్టు చేసింది. హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియా గత మంగళవారం ఇరాన్‌లో హత్యకు గురికావడం, మరోవైపు హమాస్ సైనిక విభాగాధిపతి మహమ్మద్ డెయిఫ్‌ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఇక, లెబనాన్‌లోని హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ ఇజ్రాయెల్ జరిపిన దాడిలో మృతిచెందినట్లు వెల్లడైంది. ఈ వరుస పరిణామాలతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే ఎయిరిండియా కూడా ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులను నిలిపివేసింది.

## డిబేట్‌కు సై..

(మొదటిపేజీ తరువాయి)

ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది. అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది. ఫాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగుతుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటారని ట్రంప్ వెల్లడించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీషన్స్‌కు హారిస్ అంగీకరించారా? లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలా హారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటికి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు. తాజాగా హారిస్ పోటీ ఖాయమవడంతో డిబేట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. కమలా హారిస్, ట్రంప్ మధ్య ముఖాముఖి చర్చ జరిగితే.. అది ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది. జూన్‌లో బైడెన్, ట్రంప్ మధ్య తొలి డిబేట్ జరిగిన సంగతి తెలిసిందే. ఆ చర్చకు ప్రేక్షకులను అనుమతించలేదు. ఆ డిబేట్ తర్వాతే బైడెన్ అభ్యర్థిత్వంపై సొంత పార్టీ నేతల నుంచి వ్యతిరేకత మరింత తీవ్రమైంది. దీంతో అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలిగి కమలా హారిస్ పేరును ప్రతిపాదించారు.

## హిమాచల్‌లో వరదల విలయం

**సిమ్లా, ఆగస్టు 3:** హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బఖ్షి రామ్‌కు ఈ విలయం తీరనినష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబసభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం ధ్వంసమైందని, పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇదిలాఉంటే.. ఉత్తరాదిని వరుణుడు వణికిస్తున్నాడు. ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌కు చేరుకొనే మార్గంలో యాత్రికులు చిక్కుకుపోవడంతో వారిని ఆదుకొనే చర్యల్లో భారత వాయుసేన హెలికాప్టర్లు కూడా పాల్గొంటున్నాయి. ప్రస్తుతానికి యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. దెబ్బతిన్న మార్గాన్ని పునరుద్ధరించేవరకు యాత్రికులు నిరీక్షించాలని జిల్లా యంత్రాంగం సూచించింది.

## రౌడీ మూకల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ప్రభుత్వానికి మాజీమంత్రి డొక్కా హెచ్చరిక



**అమరావతి, ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):**నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి ఆరు నెలల్కెనా సమయం ఇవ్వాలని అయితే ఆ సమయం ఇవ్వకుండా కల్కి సినిమాలో కమాండర్ చేసినట్టు వైకాపా నేతలు కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ కాంప్లెక్స్‌లో కూర్చుని ఆ కుట్రలు చేస్తోంది సజ్జల రామకృష్ణారెడ్డి అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న రౌడీలను అక్కడికి పిలిచి అరాచకాలు సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విషయంలో నూతన ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ రౌడీలపైన ప్రభుత్వం కన్నేసి ఉంచాలన్నారు. గతంలో ఎక్కడ శవం దొరికిన అది మాదే అని పరామర్శకు వెళ్లేవారు ఇప్పుడు ఎక్కడ మర్డర్ జరిగిన దానికికారణం టీడీపీ అంటూ వారిపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మద్యం అమ్మకాల్లో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి బాధ్యుల నుండి ఆ సొమ్మును రికవరీ చేయాలని కోరారు. మద్యం తాగి ఆరోగ్యాన్ని చెడగొట్టుకున్న కేసులు గత ఐదేళ్లలో భారీ సంఖ్యలో ఉన్నాయన్నారు. వారంతా జే బ్రాండ్ మద్యం తాగి లివర్లు చెడిపోయి ఇబ్బంది. పడుతున్నారని తెలిపారు. మద్యం కుంభకోణంలో బాధ్యుల నుంచి రికవరీ చేసిన సొమ్మును వారికి కాంపెన్సేషన్‌గా ఇవ్వాలన్నారు. గడిచిన ఐదేళ్లలో జే బ్రాండ్ మద్యం తాగి అనేక మంది యువకులు కూడా అనారోగ్యానికి లోనవుతున్నారని డొక్కా మాణిక్య వరప్రాసద్ విరుచుకుపడ్డారు.

## సమిష్టి కృషితోనే ఏపీ అభివృద్ధి

**గుంటూరు, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** ఏపీ అభివృద్ధి కావాలంటే సమష్టిగా పని చేయాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కోసం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఏ పార్టీ అయినా చర్యలు ఒకేలా ఉంటాయని చెప్పారు. శనివారం నాడు గుంటూరు జిల్లా పరిషత్ సమావేశంలో క్షేత్ర స్థాయిలో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి మంత్రి నాదెండ్ల మనోహర్ చర్చించారు. ఈ సమావేశంలో అధికారులకు మంత్రి నాందెడ్ల మనోహర్ పలు కీలక సూచనలు, సలహాలు ఇచ్చారు. పేదలకు అందించే బియ్యం పంపిణీలో వైసీపీ ప్రభుత్వంలో చాలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. రేషన్ బియ్యం దారి మళ్లించడంలో బడా బాబులు పాత్ర ఉందని విమర్శించారు. పేదలకు అందించాల్సిన రేషన్‌లో అవినీతి చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉచిత ఇసుక విధానంలో తమ నాయకుడు పవన్ కళ్యాణ్ చాలా కఠినంగా ఉన్నారని అన్నారు. ద్వితీయ శ్రేణి నాయకులు ఎవరూ కూడా ఉచిత ఇసుక విధానంలో జోక్యం చేసుకోవద్దని సూచించారు. రేషన్ వ్యవస్థ ద్వారా పేదలకు తక్కువ ధరకు కందిపప్పు అందిస్తామని హామీ ఇచ్చారు. వచ్చే నెల నుంచి బియ్యంతో పాటు నిత్యావసర వస్తువులు అందిస్తామని నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

## తృటిలో చేజారిన పతకం

**పారిస్,ఆగస్టు 3:**పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ మరో పతకాన్ని కోల్పోయింది. భారత స్టార్ షూటర్ మను భాకర్ మరో పతకం తృటిలో చేజారింది. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో నాలుగో స్థానంలో నిలవడంతో.. ఓటమి పాలయ్యారు. హోరా హోరీగా సాగిన పోరులో అద్భుతంగా రాణించిన మను.. 4వ స్థానంలో నిలవడంతో పోటీ నుంచి ఎలిమినేట్ అయింది. టాప్-3 లో ఉంటే పతకం వచ్చేది. ఈ పోటీలో మొత్తం 10 సిరీస్ షాట్లు కాల్చాల్సి ఉంది. ఒక సిరీస్‌లో మొత్తం ఐదు షాట్లు ఉన్నాయి. మూడు సిరీస్‌ల తర్వాత ఎలిమినేషన్ రౌండ్ ప్రారంభమైంది. కాగా.. ఒలింపిక్స్‌లో ఆమె ఇప్పటికే రెండు కాంస్య పతకాలు సాధించిన విషయం తెలిసిందే.. హంగేరీకి చెందిన నాల్గవ ర్యాంక్ వెరోనికా మేజర్, మను భాకర్ మధ్య పోటీ జరిగింది. ఈ సిరీస్‌లో మను మూడు షాట్లను మిస్ చేయగా, వెరోనికా రెండు షాట్లను మిస్ చేసి మూడు షాట్లతో లక్ష్యాన్ని చేధించి మను కంటే ముందుంది. ఈ విధంగా మను పతకాన్ని కోల్పోయింది. దీంతో.. వెరోనికా కాంస్యం కైవసం చేసుకుంది. దక్షిణ కొరియాకు చెందిన జిన్ యాంగ్ స్వర్ణ పతకాన్ని, ఫ్రాన్స్‌కు చెందిన కెమిల్లె రజత పతకాన్ని గెలుచుకున్నారు. అయితే.. 10 సిరీస్‌ల తర్వాత ఇద్దరి స్కోరు 37-37గా ఉంది. ఆ తర్వాత ఇద్దరి మధ్య షూటౌట్ జరిగింది. అందులో జిన్ టార్గెట్‌పై నాలుగు షాట్లు కొట్టగా, కెమిల్ ఒకే ఒక్క షాట్ లక్ష్యాన్ని చేధించింది.

## కేంద్ర నిధుల కోసం ప్రయత్నిస్తా

(మొదటిపేజీ తరువాయి)

నిలుస్తుందని రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. శనివారం స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజుతో కలిసి ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఎర్ర కాలువ వరద ఉధృతితో ముంపుకు గురైన గోపాలపురం మండలం గౌరీపట్నం, వెంకటాయపాలెం గ్రామాల్లోని నీట మునిగిన పంట పొలాలను స్థానిక నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎంపీ. పురందేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి పురందేశ్వరి రైతులను పరామర్శించి ప్రభుత్వం ఎప్పుడు మీకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారాన్ని అందించే దిశగా కృషి చేస్తామని ధైర్యం ఇవ్వడం ద్వారా రైతులకు భరోసా కల్పించారు. అనంతరం ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా ఎర్ర కాలువ, కొవ్వాడ, తాడిపూడి కాలువలు పరివాహక ప్రాంతంలో ఉన్న పంట పొలాలు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుని, అండగా ఉంటుందని తెలిపారు. గోపాలపురం మండలంలో సుమారు 5 వేల ఎకరాలకు, గాను 2,300 ఎకరాలు ముంపుకు గురైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు ప్రాథమిక. అంచనా వేయడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటికే నష్టపోయిన రైతాంగానికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం వచ్చే విధంగా స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సమస్య వివరాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ముఖ్యంగా గోపాలపురం మండలంలో ఎర్ర కాలువ, కొవ్వాడ, తాడిపూడి కాల్వలు వరద ముంపు వలన ప్రతి ఏడాది రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుతం తాత్కాలిక ఉపశమనంతో పాటు, శాశ్వత పరిష్కారం దిశగా త్వరలో చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎర్రకాలువకు సంబంధించి ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం దిశగా ప్లాన్ అఫ్ యాక్షన్ డిపిఆర్ (సమగ్ర కార్యాచరణ ప్రణాళిక) రూపొందించే విధంగా అధికారులకు సూచించామన్నారు. ఈ అంశానికి సంబంధించి రాష్ట్ర నిధులు లభ్యత ఉంటే వాటితోనూ, లేదా కేంద్రం నుంచి నిధులను తీసుకువచ్చి ఎర్ర కాలువ ముంపు నివారణకు ఏటిగట్ల పటిష్టత చేసి శాశ్వత పరిష్కారం కూటమి ప్రభుత్వం తరుపున నా సంపూర్ణ సహకారాన్ని అందిస్తానన్నారు. ఈ ప్రాంత రైతులు కూడా తాత్కాలిక ఉపశమనం కంటే శాశ్వత పరిష్కారం దిశగా ముంపు నివారణ కావాలని కోరుతున్నారన్నారు. ఎర్రకాలువతో పాటు కొవ్వాడ, తాడిపూడి కాలువ గట్లు పటిష్టత అంతంత మాత్రంగానే ఉందని ఏటిగట్లు పటిష్టత చేసి వరద ముంపు నివారణ దిశగా శాశ్వత పరిష్కారాన్ని చేసే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ముంపు నివారణకు ఈ ప్రాంతపు రైతులు ఏమాత్రం పంట నష్టపోకుండా శాశ్వత పరిష్కారం చేసే దిశగా స్థానిక శాసనసభ్యులు వెంకటరాజు కోరడం జరిగిందని, వారి అధ్యక్షతన అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి వెంటనే ఎర్రకాలువకు మరియు కొవ్వాడ కాలువకు ప్రాజెక్టు రిపోర్టులను తయారుచేసి పంపవలసిందిగా అధికారులను ఆదేశించామని, ఎంపీ పురందేశ్వరి రైతులకు తెలియ చేశారు. రైతులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ప్రధాన మంత్రి మోడీ రైతుల ఆదాయాన్ని మరింత పెంచే విధంగా పసలు బీమా యోజన, కిసాన్ సమాన్ నిధి వంటి అనేక కార్యక్రమాల ద్వారా వాటి ప్రయోజనాన్ని రైతులకు అందిస్తున్నారని ఎంపి పురందేశ్వరి పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతులను ఏ విధంగా ఆదుకున్న విషయం ప్రస్తావించారు. అటు కేంద్రంలోని రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలే ఉన్నాయని ఈ ప్రాంతపు రైతాంగాన్ని ఆదుకునే విధంగా శక్తి వంచన లేకుండా నా వంతు కర్తవ్యం నిర్వహిస్తానని ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, జిల్లా బిజెపి అధ్యక్షులు బొమ్మల దత్తు, వ్యవసాయ శాఖ ఏడి, పి.చం ద్రశేఖర్, ఏవో, బి రాజారావు, బొడ్డు వీర రాఘవులు, మద్దిపా టి రమేష్ చౌదరి, జెష్ట శ్రీనివాస్, ఈలి సరిత బాబు, కే.రాము, స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో వ్యవసాయానికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

ఉత్పత్తిలో దేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర, తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించిందన్నారు. రసాయన రహిత, సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. పెట్రోల్లో 20 శాతం ఇథనాలను కలిపి వినియోగించాలనే లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. భారత్ గత 10 ఏళ్లలో వాతావరణ పరిస్థితులు తట్టుకునే 1,900 కొత్త వంగడాలను మన వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించినట్టు తెలిపారు. ఈ సదస్సు ఈ నెల 7 వరకు జరుగనుంది. 'సుస్థిర వ్యవసాయం- ఆహార వ్యవస్థల దిశగా పరిమాణం' అనే థీమ్‌తో ఏడాది సదస్సు నిర్వహిస్తున్నారు. భారత్‌లో ఈ సదస్సు 65 ఏళ్ల తర్వాత నిర్వహించడం గమనార్హం. వ్యవసాయ రంగానికి సంబంధించి శాస్త్రవేత్తలు ఆవిష్కరించిన వాటిని ప్రదర్శించనున్నారు. విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని బలపరచడమే దీని ముఖ్య ఉద్దేశం.

## తల్లిదండ్రులను కోల్పోయిన బాలికకు అండ

### మిద్దె కూలి కుటుంబం మృతి చెందిన ఘటనపై బాబు దిగ్భ్రాంతి

### బాలిక పేరున పదిలక్షలు..నానమ్మ పేరున 2 లక్షల డిపాజిట్

### తగిన సహాయం అందించాలని కలెక్టర్‌కు సిఎం ఆదేశాలు



**అమరావతి, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** నంద్యాల జిల్లాలో మిద్దె కూలి ఓ కుటుంబంలో నలుగురు మృతి చెందిన ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. చాగలమర్రి మండలం చిన్నవంగలి గ్రామంలో అర్ధరాత్రి మట్టి మిద్దె కూలి ఒకే కుటుంబంలో నలుగురు చనిపోవడంపై చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు. అంతా నిద్రిస్తున్న సమయంలో కుటుంబంపై అర్ధరాత్రి మట్టి మిద్దె కూలింది. ఈ ఘటనలో తల్లపురెడ్డి గురుశేఖర్‌తో పాటు ఆయన భార్య, ఇద్దరు పిల్లలు మృతిచెందారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నానిపోయి మట్టి మిద్దె కూలిపోయింది. ఇంట్లో నిద్రిస్తున్న గురుశేఖర్‌తో పాటు అతడి భార్య దస్తగిరమ్మ, కుమార్తెలు గురులక్ష్మి, పవిత్ర సైతం ప్రాణాలు కోల్పోయారు. రెండో కుమార్తె తల్లపురెడ్డి గురు ప్రసన్న(15) ప్రస్తుతం ప్రొద్దుటూరులో పదో తరగతి చదువుకుంటోంది. అయితే రాత్రికి రాత్రి తల్లిదండ్రులు సహ తోబుట్టువులు మొత్తం నలుగురు చనిపోవడంతో ప్రసన్న అనాథగా మారింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమాచారం తెలుసుకుని, బాధిత బాలిక ప్రసన్నకు అండగా ఉంటామన్నారు. ఏపీ ప్రభుత్వం తరుపున రూ.10 లక్షల సాయం ప్రకటించారు. బాలిక ప్రస్తుతం తన నాయనమ్మ తల్లపురెడ్డి నాగమ్మ సంరక్షణలో ఉంది. ఈ విషయాన్ని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. దాంతో విద్యార్థిని ప్రసన్న పేరుతో రూ.10 లక్షలు డిపాజిట్ చేశారు. వృద్ధురాలు నాగమ్మకు సైతం రూ.2 లక్ష సాయం అందించా లని సీఎం చంద్రబాబు అధికారులను అదేశించారు. జిల్లా అధికారులు కుటుంబాన్ని కోల్పోయిన బాలిక ప్రసన్నను కలిసి ధైర్యం చెప్పాలని ఆయన సూచించారు. తల్లిదండ్రులను, తోబుట్టువులను కోల్పోయిన ప్రసన్నకు అండగా నిలవాలని నంద్యాల జిల్లా కలెక్టర్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. మరోవైపు పార్టీ పరంగా సైతం ప్రసన్నకు అండగా నిలుస్తామని అన్నారు. బాలిక సంరక్షణ, ఉన్నత చదువుల విషయంలో టీడీపీ కూడా అండగా ఉంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు.

## త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు

**చిత్తూరు, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సంద ర్భంగా ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల అమలుకు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఉద్ఘాటించారు. మహిళలకు త్వరలోనే ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చిత్తూరులో మూడు ఆర్టీసీ డిపోలకు చెందిన 17కొత్త బస్సులను మంత్రి రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తీసుకువస్తాం. దీని కోసం పొరుగు రాష్ట్రాలు అమలు చేస్తున్న ఉచిత బస్సు విధానాన్ని అధ్యయనం చేస్తున్నాం. పూర్తి సమాచారం సేకరించిన అనంతరం కార్యక్రమ అమలుకు శ్రీకారం చుడతాం. ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని గాలికి వదిలేసింది. ప్రజా రవాణా వ్యవస్థను నిర్లక్ష్యం చేసింది. ఆర్టీసీ సంస్థను గాడిలో పెట్టడంతోపాటు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాల అందించడం కోసమే కొత్త బస్సులు తెస్తున్నాం. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అవినీతి అక్రమాలు, భూముల దందాపై చట్టం తన పని తాను చేసుకుపోతుంది. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరు. పుంగనూరు నియోజకవర్గంలో పెద్దిరెడ్డి అవినీతి అక్రమాలను బయటకు తీసే క్షేత్రస్థాయి పర్యటనకు ఈనెల 5న శ్రీకారం చుడుతున్నామని వెల్లడించారు.

## కౌలు రైతు చట్టం రద్దు.. త్వరలో కొత్త చట్టం

(మొదటిపేజీ తరువాయి)

మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం విజయవాడలో నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వానికైనా, ప్రజలకైనా వ్యవసాయం మరియు సహకార సంఘాలు అత్యంత ప్రాధాన్యమైనవి అన్నారు. ఈ రంగాలు లేని సమాజాన్ని కూడా ఊహించలేమన్నారు. 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. భూ యజమాని అంగీకారం ఉంటేనే కార్డు ఇవ్వాలని మెలిక పెట్టడంతో, గతంలో వచ్చిన ప్రయోజనాలు కూడా అందక రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలని, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలని, నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

## హెల్త్ వర్సిటీ పేరు మార్పు

(మొదటిపేజీ తరువాయి)

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును వైసీపీ ప్రభుత్వం వైఎస్ఆర్ హెల్త్ యూనియర్సిటీగా మార్చింది. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆమోదం తెలపడంతో వైసీపీ ప్రభుత్వం ఆ బిల్లును చట్టంగా మార్చింది. గెజిట్ నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హెల్త్ యూనివర్సిటీకి తిరిగి ఎన్టీఆర్ పేరు పెట్టాలని నిర్ణయించారు. దీనిపై జూన్ 24న ఏపీ అసెంబ్లీలో వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రవేశ పెట్టిన తీర్మాణం ప్రవేశపెట్టగా.. ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. దీంతో ఇవ్వాళ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగా గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

## ఆత్మాహుతి దాడి

**మొగదీషు,ఆగస్టు 3:** సోమాలియాలో ఉగ్ర వాదులు మళ్లీ రెచ్చిపోయారు. వారాంతంలో ఉల్లాసంగా గడిపేందుకు వచ్చిన పౌరులను లక్ష్యంగా చేసుకుని కాల్పులు, బాంబు పేలుళ్లకు తెగబడ్డారు. రాజధాని మొగదీషులోని ఓ బీచ్ హోటల్లో ఉగ్రవాదులు సృష్టించిన బీభత్సంలో 32 మంది మృతిచెందారు. మరో 63 మంది గాయపడ్డారు. మొగదీషులోని లిడో బీచ్ హోటల్లోకి ఉగ్రవాదులు చొరబడ్డారు. తొలుత కాల్పులు జరిపి భయభ్రాంతులకు గురిచేశారు. అనంతరం ఉగ్రవాదుల్లో ఒకడు తనను తాను పేల్చుకుని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. పేలుడు తీవ్రతకు బీచ్ మృతదేహాలు చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. మృతుల్లో ఒక సైనికుడు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. సమాచారమందుకున్న భద్రతా సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరో దుండగుడిని పట్టుకున్నారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ దాడికి పాల్పడింది తామేనని అల్ ఖైదాతో సంబంధాలున్న అల్ షబాబ్ ఉగ్ర సంస్థ ప్రకటించుకుంది. సోమాలియాలో ఇటీవల కాలంలో జరిగిన ఉగ్రదాడుల్లో ఇదే అతిపెద్దదని పోలీసులు వెల్లడించారు.

# అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు



- భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు
- అన్ని ప్రత్యేక దర్శనాలు, అర్జిత సేవాలు రద్దు
- టిటిడి అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరి

**తిరుమల, ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** తిరుమలలో శ్రీవారి వార్షిక బ్రహ్మో త్సవాలకు రెండు నెలల సమయం ఉన్నందున, అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేయాలని టిటిడి అదనపు సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల లోని అన్నమయ్య భవన్‌లో శనివారం సాయంత్రం శ్రీవారి బ్రహ్మో త్సవ ఏర్పాట్లపై జరిగిన తొలి సమావేశంలో టీటీడీ అదనపు ఇఓ ఇంజినీరింగ్ పనులు, వాహనాల ఫిట్‌నెస్, లడ్డూ బఫర్ స్టాక్, అన్నప్రసాదం, దర్శనం, వసతి, కళాబృందాల కార్యక్రమాలు, ఉద్యానవన శాఖ, ట్రాన్స్పోర్ట్, కళ్యాణ కట్ట, గోశాల,శ్రీవారి సేవకు లు, టీటీడీ విజిలెన్స్ విభాగం భద్రతా ఏర్పాట్లపై సంబంధిత అధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కాగా ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలలో ప్రముఖంగా అక్టోబర్ 4న ధ్వజారోహణం, అక్టోబర్ 8న గరుడసేవ, అక్టోబర్ 9న స్వర్ణరథం, 11న రథో త్సవం, అక్టోబర్ 12న చక్రస్నానం నిర్వహిస్తారు. వాహన సేవలు ప్రతి రోజు ఉదయం 8 గంటలకు, సాయంత్రం 7 గంటల కు ప్రారంభమవుతాయి.

సాధారణంగా గరుడ సేవ రోజున భక్తు ల రద్దీ ఎక్కువగా ఉండే కారణంగా, అక్టోబర్ 7 రాత్రి 11 గంటల నుండి అక్టోబర్ 8 అర్ధరాత్రి వరకు ద్విచక్ర వాహనాల రాకపోకలపై నిషేధం అమలు కానుంది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరిగే సమయంలో వయోవృద్ధులు, వికలాంగులు, ఎన్ఆర్ఐలు, చిన్న పిల్లల తల్లిదండ్రులతో సహా అన్ని ఆర్జిత సేవలు మరియు ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ సమావేశంలో ఎస్‌విబిసి సిఇఓ షణ్ముఖ్‌కుమార్, సిఇ నాగేశ్వరరావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

## - గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్



**గూడూరు ,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** చదువు ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తాను కూడా పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేయడం వలన రాజకీయాల్లో ప్రవేశించేందుకు అవకాశం కలిగిందని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు . గూడూరు పట్టణంలోని ఎస్.కె. ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ప్రారంభించారు . గూడూరు పట్టణంలోని ఎస్కేఆర్ జూనియర్ కళాశాలలో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ విద్యార్థిని విద్యార్థులకు రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు యూనిఫామ్ తదితర విద్యా సామాగ్రిని అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ తాను ఈ కళాశాలలో చదువుకున్నానని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు . 1994లో గూడూరు మున్సిపల్ చైర్మన్ గా పోటీ చేసేందుకు తెలుగుదేశం పార్టీ అవకాశం కల్పించిందని ఆనాడు తాను చదువుకున్నాను కాబట్టి తనకు అవకాశం కలిగిందని వివరించారు .

విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు . చదువుల్లో రాణించడం ద్వారా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు . ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జిలాని భాష, తెలుగుదేశం పార్టీ నాయకులు చెంచురామయ్య, శ్రీపతి బాబు, భుజిగేంద్రరావు ,రెండో పట్టణ సీఐ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు .

# విమానాశ్రయంలో కేంద్రమంత్రికి ఘన స్వాగతం పలికిన బిజెపి శ్రేణులు







**రేణిగుంట ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రెటరీ, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కేంద్ర భారీపరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కి శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి శేషవస్త్రంతో సన్మానించి, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం కేంద్రమంత్రిని గజ పూలమాలతో, పుష్పగుచ్ఛాలుతో శ్రీకాళహస్తి నియోజకవర్గ బీజేపీ నేతలు, కార్యకర్తలుతో కలసి కోలా ఆనంద్ ఘన స్వాగతం పలికారు. మరియు శ్రీకాళహస్తి దేవస్థాన దర్శనానికి మంత్రిని ఆహ్వానం పలికారు.

ఈ స్వాగత కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీడీ బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు కునాటి నాగరాజు, ఈగల బాలాజీ, జీపాలెం తేజోవతి, వేదం కృష్ణయ్య, కుప్ప ప్రసాద్, జీవి అమర్నాథ్, ప్రధాన కార్యదర్శులు పుణ్యం ఢిల్లీ కుమార్, పూజారి ప్రేమ్ కుమార్, కంద్రిగ యతీంద్రా రెడ్డి, తానికొండ్ల భరత్, సజ్జల హరీష్, మురళి, కోలే షణ్ముగం, పోలూరు మధు, వెంకటేష్, వెంకట మునిరెడ్డి, సుమతీ, మునివేలు, నాని తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేది సచివాలయాలే

## మీ పని తీరుతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలి:మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



**చిలకలూరిపేట, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):**క్షేత్ర స్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేది గ్రామ, వార్డు సచివాలయాలే అని మాజీ మంత్రి వర్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియజేశారు. పట్టణ పరిధిలో 26,27,28,29 వార్డులకు సంబంధించిన 17, 18,19,20 వ సంచివాలయాలను శనివారము ఉదయం ప్రత్తిపాటి పుల్లారావు ఆకస్మికంగా పరిశీలించారు. సచివాలయ సిబ్బంది వివరాలు, వారు అందించే సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సంధర్భంగా జరిగిన పాత్రికేయుల సమావేశంలో ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ సచివాలయంలో ఉన్న సిబ్బంది అంకితభావంతో పని చేస్తే వార్డులలో సమస్యలు త్వరిత గతిన పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలో శానిటేషన్, తాగు నీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్, దోమలు లేకుండా చర్యలు,ఆక్రమణల తొలగింపు, అనధికార లే అవుట్ ల నియంత్రణ వంటి పలు అంశాలను ప్రథమ ప్రాధామ్యాలుగా పెట్టుకుని ముందుకు వెళుతున్నామని,ఈ అంశాలు అన్నీ విజయవంతంగా అమలు చేయాలంటే మీ సచివాలయ ఉద్యోగులు మరింత మెరుగైన పనితీరును ప్రదర్శించాలని తెలిపారు.

# వైసీపీ విధ్వంసకర పాలన నుంచి అభివృద్ధి దిశగా అమరావతి అడుగులు ఆనందం వ్యక్తం చేసిన రైతులు



**గుంటూరు : ఆగస్ట్ 3( ఆంధ్రపత్రిక ):** వైసిపి విధ్వంసకర పాలనలో అంధకారంలో ఉన్న అమరావతిని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తూ అమరావతి అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించటం హర్షనీయమని అమరావతి రైతు ఐక్యకార్యాచరణ సమితి అధ్యక్షుడు మాదల శ్రీనివాసు పేర్కొన్నారు. అమరావతి రైతు ఐక్యకార్యాచరణ సమితి విలేఖరుల సమావేశం చంద్రమౌళి నగర్ లోని కార్యాలయము నందు జరిగినది. ఈ సందర్బంగా అమరావతి రైతు ఐక్యకార్యాచరణ సమితి అధ్యక్షుడు మాదల శ్రీనివాసు మాట్లాడుతూ 2024 ఎన్నికల విజయంతో కూటమి విజయం సాధించి నతర్వాత ఐక్య కార్యాచరణ సమితి మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమరావతి ఉద్యమం లో అసువులు బాసిన వారికి శ్రద్ధాంజలి ఘటించారు. అమరావతి రాజధాని అభివృద్ధి కోసం నిధులు మంజూరు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా ఉండటం ముదాహం అమరావతి ఐక్యకార్యాచరణ సమితి హక్కులపై కూటమి ప్రభుత్వం అన్నిరకాల సహాయ సహకారాలు ఇవ్వడానికి సిద్ధం అని తెలపడం సంతోషంగా ఉంది అన్నారు. కేంద్రం అమరావతికి గెజిట్, బౌండ్రిలు అనగా హద్దులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు గత 5సం.ల వైసీపీ విధ్వంసకర పాలన నుంచి అమరావతి అభివృద్ధి వైపు పరుగులు పెట్టడానికి సిద్ధమైన రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో అమరావతి అభివృద్ధి ప్రణాలికను ఎలా చేస్తారనే విషయాలపై ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సీఆర్డీఏ లో ఉన్న సమస్యలపై సవరణలు చేయాల్సినవి ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి ని కోరారు. గత 8సం.ల క్రితం విజయదశమి రోజున జరిగిన అమరావతి శంకుస్థాపన తర్వాత రైతులకు టీడీపీ హయాంలో మాత్రమే పనులు ముమ్మరంగా జరిగాయి. ఇప్పటి కూటమి ప్రభుత్వం త్వరలోనే రైతులకు ఇచ్చిన ప్లాట్స్ కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మరికొన్ని సవరణలు చేయాల్సి ఉంది అని రాజధాని ఉద్యమంలో పెట్టిన కేసులను ఎత్తివేయాలి అని అమరావతి అభివృద్ధి పేరుతో కొంతమంది మోసగాళ్ళు భూముల ధరలు ఆకాశంలో ఉన్నాయని అక్రమ ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. అమరావతి రైతు ఐక్య కార్యాచరణ సమితి అధ్యక్షుడు మాదల శ్రీనివాసు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశము నందు సభ్యులు దనేకుల రామారావు, బెల్లంకొండ నరసింహారావు, కొమ్మినేని సత్యనారాయణ, చలపతిరావు, బాలమురళి, జమ్ముల శ్యాంకిషోర్, సతీష్ కొండపాటి, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థికి ఆర్థిక సహాయం



**గూడూరు ,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని బాలాజీ నగర్ లోని ప్రగతి ఆఫీస్ నందు మర్లపూడి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన వరదబండి నవ్య శ్రీ 5 తరగతి విద్యార్థిని, ఇంట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురై నారాయణాద్రి హాస్పిటల్లో చికిత్స పొందుతుంది. ఈ విషయం అధ్యక్షుల ద్వారా తెలుసుకున్న ప్రగతి కుటుంబ సభ్యులు, స్నేహితులు, దాతల ద్వారా తమ వంతు మానవతా సాయంగా ఆ చిన్నారి కుటుంబానికి 15 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆ చిన్నారి మేనమామ వెంకు రెడ్డికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమేష్ బేకరీ అధినేత రమేష్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, సెక్రెటరీ జి. చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరి శ్రీనివాసులు కార్యవర్గ సభ్యులు శ్రీ చైతన్య శ్రీనివాసులు, వాచ్ షాపు రాము, కె.అర్.ఎం, నక్క రామకృష్ణ, శివ కుమార్ రెడ్డి (శివాని స్టడీ సర్కిల్),శ్యామ్, కోట వెంకటేశ్వర్లు, పిల్లల శీను, పోతిరెడ్డి పెంచలయ్య, నాగరాజు, సంచి ముని ప్రసాద్, తుపిలి జస్వంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5వ తేదీన జరిగే ర్యాలీ నీ జయప్రదం చేయండి

## - సి.పి. ఎం నాయకులు



**గూడూరు ,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలో శనివారం సి.ఐ.టి.యు కార్యాలయం ముందు భవన నిర్మాణ కార్మికులు ఉచిత ఇసుక మరియు దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలపై ఆటో తో ప్రజలు దగ్గరికి తమ సమస్యలు తీసుకెళ్లేందుకు ప్రచారాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రధాన సెంటర్లు అయిన మాలవ్య నగర్, సాదుపేట సెంటర్, ఎస్.ఆర్.ఏ. సెంటర్, జి.ఎస్. రాయల్ సెంటర్, మసీదు సెంటర్, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ మన రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా ఇస్తామని అని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు నెలలు దాటిపోతున్నా ఇసుకను అందుబాటులోకి ఉంచక పోవడాన్ని కార్మికులకు, ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలను నాయకులు పంపిణీ చేయడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులు తమ సమస్యలపై సోమవారం 5వ తేదీ జరుగనున్న భారీ ర్యాలీని మరియు ప్రదర్శనను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ వ్యవస్థాపకులు పుట్టా శంకరయ్య, సీనియర్ నాయకులు సేలం శేఖరా చారి, గండికోట మధు, ఎన్.నాగేంద్ర, ఎస్.డి. సజాద్ మేస్త్రి, బాబు మేస్త్రి (కువైట్), బండి కృష్ణయ్య, సి.ఐ.టి.యు. నాయకులు జోగి శివకుమార్, బి.వి.రమణయ్య, ఎస్.సురేష్,అడపాల ప్రసాద్, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గుడిమల్లం పరశురామేశ్వర స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం!

## ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి



**ఏర్పేడు,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** గుడిమల్లం పరుశురామేశ్వర స్వామి దేవాలయాని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో గిరి బాబు మరియు ఈఓ ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ని కలవడం జరిగింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే స్పందిస్తూ పది రోజులలో దేవాలయాని సందర్శించి అభివృద్ధికి సంబంధించిన సూచనలను పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

# కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

**అద్దంకి ఆగస్టు3(ఆంధ్రపత్రిక ):**శనివారం పట్టణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విరాళాలు సేకరణను బాపట్ల జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి గంగయ్య ప్రారంభించారు పారి సందర్భంగా మాట్లాడుతూ కేరళలోని వైనాడు జిల్లాలో తీవ్ర వర్షాలతో కొండ చర్యలు విరిగిపడి 600 మంది పైగా గల్లంతైయ్యారు దేశంలోనూ ప్రపంచంలోనూ ఎక్కడ విపత్తు జరిగినా మొదట స్పందించే వాళ్లు కేరళవాసులనీ అన్నారు. అటువంటి గొప్ప సాంప్రదాయం కలిగిన వారు నేడు పెద్ద విపత్తును ఎదుర్కొంటున్నారనీ తెలిపారు. మన సహాయం చిన్నదే కావచ్చునీ విపత్తులో ఉన్న వారిని ఆదుకోవడం మానవతాధర్మమని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం విపత్తులో ఉన్న వారి పట్ల వ్యవహరిస్తున్న తీరు అమానవీయం అన్నారు.

600 మంది పైగా గల్లంతై 300 మంది పైగా మృతి చెంది 200 మంది గాయాలతో ఆసుపత్రిలో ఉన్న పరిస్థితుల్లో ఈ దుర్ఘటనను జాతీయ విపత్తుగా గుర్తించకపోవడం పార్లమెంటు జరుగుతున్న సందర్భంలో కనీసం చర్చించకపోవడం రాజకీయ దురుద్దేశ పూరితమైనదని అన్నారు. ఇటువంటి స్థితిలో మానవతామూర్తులైన కేరళ ప్రజలకు మన చేతనైన సాయం అందించాలనీ విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలున్నా ఇళ్ళు ఇవ్వలేకపోయారు

## పేదలకు నివాసాలు ఇవ్వలేని నాయకులపై పెమ్మసాని కామెంట్స్



**గుంటూరు ,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం పాల్గొన్న గ్రామీణ అభివృద్ధి, కమ్యూ నికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కేంద్రం దేశ వ్యాప్తం గా 2 కోట్ల ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు అనుమతులు ఇచ్చింది. గత ప్రభుత్వం తీరు వల్ల ఇంటి నిర్మాణాలు చేపట్టడంలో రాష్ట్రం వెనుకబడింది. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని, నిధులను వినియోగించుకుంటే 5-6 లక్షల ఇళ్లు కట్టించి పేదలకు ఇవ్వవచ్చు. జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది. నరేగా నిధులు సద్వినియోగం చేసుకోవడంలోనూ గత ప్రభుత్వం విఫలమైంది. ఈ అంశంపై ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి వీలైనంత ఎక్కువ పనులు చేయించాలి. జల్ జీవన్ మిషన్ కోసం కేంద్రం నుంచి రూ. 14 వేల కోట్లు కేటాయింపులు జరిగాయి. గత ప్రభుత్వంలో కేవలం రూ. 2-3 వేల కోట్ల పనులు మాత్రమే జరిగాయి. పూర్తిస్థాయిలో ఈ నిధులను వినియోగించుకుని జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి చేసుకోవాలి. జడ్పీ చైర్ పర్సన్ క్రిస్టినా మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరగలేదు. గత ఐదేళ్లుగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేని దుస్థితిలో జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉండటం దారుణం అన్నారు. ఎన్నోసార్లు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలసిన ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు నిధులు మంజూరు చేయకుండా నిర్వీర్యం అయింది. దానిపై విసిగిపోయి వైసీపీ పార్టీకి రాజీనామా చేసి టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, జూలకంటి బ్రహ్మారెడ్డి, నరేంద్ర వర్మ,, తెనాలి శ్రావణ్ కుమార్, అరవింద్ బాబు, ఎమ్మెల్సీలు వైసీపీ చంద్రగిరి ఏసు రత్నం, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కే ఎస్ లక్ష్మణరావు, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశం

## గత ప్రభుత్వ మాదిరిగా కమిషన్లు అడిగే వారు ఎవరు లేరని ఎద్దేవా.

## పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి.



**గుంటూరు ,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో వైసీపీ నేతలు అధికారాన్ని ఉపయోగించి ఇష్టానుసారం వ్యవహ రించి, సామాన్యులకు అయి తే ఒక న్యాయం, వైసీపీ నేతలకు అయితే న్యాయం అనేటట్లు చేశా రని గుం టూరు పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధ వి ఆగ్రహం వ్యక్తం చేశారు శనివా రం 31 డివి జన్ లో ఆమె పర్యటిం చారు తొలుత ఏటి అగ్రహారం మెయిన్ రోడ్డు లోని నీళ్ల ట్యాంక్ ని పరిశీలించారు. నీళ్లు ట్యాంక వివరాలను అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం డివిజన్లోని నాలుగో లైన్ లో గతంలో రోడ్డు విస్తరణలో అనేక ఇళ్లను పడగొట్టారు. అయితే అయితే విస్తరణ పనులు సవ్యంగా జరగలేదని,కాలువల నిర్మాణం ఎందుకు ఇలా వంకరగా ఎందుకు ఉన్నదని అధికారులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రశ్నించారు. ఇందులో వైసీపీ నేతల ఇళ్ళు ఉండటంతోటే ఇలా ఇష్టానుసారం రోడ్డు నిర్మాణాన్ని మార్చారని స్థానిక ప్రజలు ఆరోపించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పందిస్తూ వైసిపి నేతల అక్రమాలకు కాదేదీ అనర్హం అన్నట్లు ఉన్నదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. అదేవిధంగా 4వ లైన్ చివర మున్సిపల్ స్థలాన్ని ఆక్రమించి రేకుల షెడ్డును ఏర్పారుచేసారని,దీనిని వెంటనే తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఏటి అగ్రహారం 4వ లైన్ బోరింగ్ పంపు సెంటర్ నుండి జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరిశీలించారు.ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రోడ్డు నిర్మాణములో నాణ్యత ప్రమాణాలు పాటించాలని,గత పాలకుల మాదిరిగా కమిషన్లు అడిగే వారు లేరని కాబట్టి పనులలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా ఉండాల్సిందేనని, పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి రమణ, జ్యోతి, మధులాల్ మరియు అడపా మాణిక్యాలరావు టీడీపీ, జనసేన, బీజేపి నేతలు చెరుకూరి తిరుపతి రావు పాల్గొన్నారు.

# సమర్ధులైన పోలీసు అధికారులను నియమించండి ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వారిని దూరం పెట్టాలి

## శాంతి భద్రతల విషయంలో ఏ స్థాయిలోనూ రాజీపడొద్దు.

## గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి.



**గుంటూరు ,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** ఉమ్మడి గుంటూరు జిల్లాలో త్వరలో జరగనున్న పోలీసు అధికారుల నియామకాల్లో నిజాయితీ నిబద్ధతతో కూడిన సమర్థులైన అధికారులకు కూటమి నేతలు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. వివాద రహితులు, విధి నిర్వహణలో పక్షపాతం చూపని, ప్రలోభాలకి లొంగని అధికారులకు పోస్టింగులు ఇవ్వాలని ఆయన కోరారు. సీఐల నియామకంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సంఘటనలపై ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. గత అరాచక వైసీపీ ప్రభుత్వంలో జగన్ చేసిందే చట్టం, చెప్పినవే సెక్షన్లు అన్నట్లుగా వ్యవహరించిన అధికారులకు మరలా అదే స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వటాన్ని కూటమి కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ, జనసేన నేతలపై అక్రమ కేసులు పెట్టడం, ప్రజల పక్షాన గొంతు ఎత్తకుండా ఇబ్బందులకు గురి చేసిన సంఘటనలను అప్పుడే మరిచారా అంటూ ప్రశ్నించారు. వైసీపీ నేతల అండతో పోలీసు అధికారులు కొందరు చేసిన అరాచకాలు, అమానుషాలు ఇప్పటికీ కళ్ళముందే కదులుతున్నాయని వ్యాఖ్యానించారు. వైసీపీ నేతల అడుగులకు మడుగులొత్తుతూ కొంతమంది పోలీసులు ఖాకీ దుస్తులకు కళంకం తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని కంటికి రెప్పలా కాపాడాల్సిన వారే వైసీపీ నేతల కనుసన్నల్లో విధులు నిర్వహిస్తూ ప్రజా రక్షణను గాలికొదిలేసిన విషయం జగమెరిగిన సత్యమేనన్నారు. ఆనాడు వైసీపీ నీడలో అక్రమాలకు పాల్పడిన వారు అధికారం పోగానే కూటమి నేతల నీడలో చేరే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఏ ఎండకు ఆ గొడుగు పట్టేవారిని దూరం పెట్టాలన్నారు. ఇదే క్రమంలో వైసీపీ నేతల అక్రమాలకు సహకరించని అధికారులు ఐదేళ్లుగా వీ ఆర్ లోనే ఉన్నారని వారి సామర్థ్యాన్ని బట్టి ప్రాధాన్యత స్థానాల్లో పోస్టింగ్ ఇవ్వాలన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఏ స్థాయిలోనూ రాజీ పడొద్దన్నారు. వైకాపా పాలనలో జరిగిన దాష్టీకాలను భరించలేకే ప్రజలు కూటమికి అధికారాన్ని కట్టబెట్టిన విషయాన్ని ఎవరూ మరచిపోకూడదన్నారు. వైసీపీ హయాంలో పోలీసు వ్యవస్థపై కోల్పోయిన నమ్మకాన్ని మరలా ప్రజల్లో కలిగించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. కూటమి నేతలపై ప్రజలు పెట్టుకున్న అపారమైన విశ్వాసాన్ని ఏ దశలోనూ కోల్పోకుండా కాపాడుకోవాల్సిన గురుతర బాధ్యత కూటమిలోని ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జఠిలంగా, వివాదాస్పదంగా మారిన వివిధ. స్థాయి పోలీసు అధికారుల నియామకంలో నేతలు ఆచీ తూచి నిర్ణయాలు తీసుకోవాలని పేర్కొన్నారు. పరిపాలనా వ్యవస్థలో కీలకమైన పోలీసు వ్యవస్థపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆళ్ళ హరి కోరారు.

# నాణ్యమైన విద్యుత్ పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## మంత్రి గొట్టిపాటి రవికుమార్



**జె పంగులూరు ఆగస్టు 3( ఆంధ్రపత్రిక):** శనివారం ఉదయం.జె పంగులూరు మండలంలోని ముప్పవరం వద్ద గల క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ హాజరయ్యారు. సమావేశానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకం విద్యుత్ పంపిణీ చేసి ప్రజలపై భారం మోపిందని. ఎన్ డిఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎగువ రాష్ట్రాల్లో వర్షాలుపడటం వలన శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి దిగువుకు నాగార్జునసాగర్ నీళ్లు రావడం వల్ల శ్రీశైలం ప్రాజెక్టులో ప్రాజెక్టులో ఇప్పటికే 775 మేఘవాట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని మంత్రి తెలిపారు. నా సిరకం విద్యుత్ ఉత్పత్తికి స్వస్తి చెప్పి నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తి చేయాలని ముఖ్యమంత్రి తెలిపారని. విలేకరుల సమావేశం లో మంత్రి తెలియజేశారు. విద్యుత్ వ్యవస్థ ను గాడిలో పెట్టడానికి పెట్టడానికి రాష్ట్రస్థాయిలో సోలార్ మోటార్లు సోలార్ సబ్ స్టేషన్లు నిర్మించాలని ప్రభుత్వ సంకల్పించిందని ఇప్పటికే శ్రీశైలం ప్రాజెక్టులో రోజుకు 98 మిలియన్ విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఎగువ రాష్టాల్లో వర్షాలు పడటం వలన శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాలు పూర్తి స్థాయి లో నిండటం వలన వరి ఆయకట్టు దారులకు ఈ సంవత్సరం వరి అపరాలు పంటలు పండించుకునే అవకాశం ఉందని మంత్రి తెలిపారు .

విద్యుత్ కంపెనీలు విద్యుత్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు విద్యుత్ సరఫరా గురించి పర్యవేక్షణ చేస్తూ విపత్తుల సమయంలో మరి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.ముఖ్యమంత్రి కూడా విద్యుత్ సమస్యల మీద రాజీ పడవద్దని చెప్పారని సమావేశం లో తెలిపారు. విలేకరుల సమా వేశం అనంతరం వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులతో కార్యకర్తలు తో సమావేశమయ్యారు. గ్రామాల్లో నాయకులు మధ్య ఉన్న సమస్యలను మంత్రి దృష్టి తీసుకువచ్చారు పార్టీ కోసం కష్టప డిన వారు కాకుండా మిగతావారు పెత్తనం చేస్తున్నారని వివిధ గ్రామాల నాయకులు మంత్రివద్ద వాపోయారు. అన్ని గ్రామాల సమస్యలను పరిష్కారం చేసుకొని పార్టీ కోసం పనిచేసిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ టిడిపి పార్టీలో ప్రాధాన్యత ఉంటుందని ఆయా గ్రామాల నాయకులు ఉద్దేశించి మాట్లాడారు.

ముఖ్యంగా గ్రామల్లో పనిచేస్తున్న చిరు ఉద్యోగులు డ్వాక్రా యానిమేటర్లు (విఓఏ) అంగన్వాడి టీచర్లు రేషన్ షాప్ డీలర్లు ఎక్కువ సంఖ్యలో వారి సమస్యలను మంత్రిగారి దృష్టికి తీసుకొచ్చారు. అన్ని సమస్యలను సావధానంగా ఆలకించిన మంత్రిగారు నేను మీ గ్రామ స్థాయిలో నాయకులతో మాట్లాడుకుని ఒక నిర్ణయం రావాలని తెలియజేశారు. త్వరలో అన్ని మండలాలకి పర్యటన ఉంటుందని ఏ మండలం వారు ఆ మండలంలోని సమస్యలను చెప్పుకోవడం సులువుగా ఉంటుందని పార్టీ కార్యకర్తలు నాయకులు వారి సమస్యలు చెప్పుకోవడానికి వీలుగా ఉంటుందని. ప్రతి మండలంలో మంత్రిగారు పర్యటిస్తారని కార్యాలయ సిబ్బంది తెలియజేశారు.

సమావేశానికి. మంత్రి తో పాటు ఓబుల్ రెడ్డి గుర్రం ఆదిశేఖర్ కుక్కపల్లి ఏడుకొ ండలు అల్లం నేని బ్రహ్మానంద స్వామి, చింతల సహదేవుడు, రావూరి రమేష్ తెలగ తోటి రాధాకృష్ణమూర్తి రామకూరు ఉపసర్పంచి పెదవల్లి అశోక్ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# జిజిహెచ్ అభివృద్ధికి వైద్యులు పెద్ద మనసుతో సహకరించండి

**అమెరికాలో ఉన్న డాక్టర్లు గుంటూరు మెడికల్ కాలేజీ నుంచి వెళ్లిన వాళ్లే**

**జిజిహెచ్ వైద్యుల సమావేశంలో పెమ్మసాని.**



**గుంటూరు , ఆగస్టు 3( ఆంధ్రపత్రిక):** విధుల నిర్వహణలో వైద్యులు సమయపాలన పాటించాలి. ఇది కొందరికి ఇబ్బంది కలిగించినా, పెద్ద మనసుతో సహకరించాలి. ప్రజలకు భద్రత కల్పించిన రోజే మనం మన బాధ్యత సరిగా నిర్వహించగలుగుతాం.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు జి.జి.హెచ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన సి.టి స్కాన్ కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి అనగాని సత్య కుమార్ యాదవ్ తో కలిసి పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం జి.జి.హెచ్ లోని పలు వార్డులు, అక్కడి సమస్యలను పెమ్మసాని స్వయంగా పరిశీలించారు. అనంతరం సుశ్రుత హాల్లో ఏర్పాటు చేసిన వైద్యుల సమావేశంలో పెమ్మసాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు వైద్యం అందించే క్రమంలో వైద్యులు కూడా క్రమశిక్షణతో విధులకు హాజరు కావడం తప్పనిసరి అన్నారు. అలాగే పలు ఘటనల్లో వైద్యులపై దాడులు భద్రత లేని పరిస్థితులపై పార్లమెంట్ లో తాను మాట్లాడబోతున్నట్లుగా వివారించారు. వైద్యుల సౌకర్యాలు, భద్రత పైనా దృష్టి సారించే బాధ్యత తమదని ఆయన భరోసా ఇచ్చారు. అలాగే నర్సింగ్ కాలేజీలను సంప్రదించి, అక్కడి నర్సింగ్ విద్యార్థినులకు ట్రైనింగ్ అందిస్తే జి జి హెచ్ లో వైద్య సేవలకు ఉపయోగపడతారని ఆయన సూచించారు. అవసరాన్ని బట్టి నర్సరీ విద్యార్థులకు ఇంటర్న్ షిప్ కూడా ఇస్తే ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు..ఈ సమావేశంలో హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి కృష్ణబాబు, ఎమ్మెల్యేలు మొహమ్మద్ నశీర్ అహ్మద్, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్ కుమార్, కలెక్టర్ నాగలక్ష్మి, డిప్యూటీ మేయర్ సజీల, జి.జి.హెచ్ సూపరిండెంట్ డా. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# తల్లిపాలు అమృతం వంటివి



**బాపట్ల, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక) :** తల్లిపాలు అమృతం వంటివి అని పట్టణ ఆరోగ్య పర్యవేక్షకులు జూగంటి రాంబాబు అన్నారు. తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా శనివారం బాపట్ల పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి అంగన్వాడి కేంద్రం నందు జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తల్లిపాల గురించి బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, తల్లిపాలు యొక్క ఆవశ్యకత - ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు.తల్లిపాలు అనేవి బిడ్డకు దేవుడు ప్రసాదించిన వరం, గర్భిణీ స్త్రీ ప్రసవం అయిన అరగంట లోపే బిడ్డకు తల్లిపాలు పట్టించవలెను. మొదటిసారిగా తల్లి నుండి వచ్చే పాలను ముర్రు పాలు అంటారు. వీటినే కొలెస్ట్రామ్ అంటారు. ఈ ముర్రుపాలులో మినరల్స్, వ్యాధి నిరోధక శక్తి కలిగిన యాంటీ బాడీస్, విటమిన్- ఏ , ప్రోటీన్లు, లాక్టోజ్ చెక్కెరలు, నీరు, సమృద్ధిగా లభ్యం అగును. ఈ ముర్రు పాలు త్రాగించడం వలన బిడ్డకు నీళ్ల విరోచనాలు, డయోరి యా, న్యూమోనియా, శ్వాసకోశ వ్యాధులు రాకుండా సమర్థవం తంగా నిరోధించును. అందువలన ఈ ముర్రుపాలును బిడ్డకు తల్లి ముందుగా ఇచ్చే మొదటి వ్యాధి నిరోధిక టీకా గా అభివర్ణి స్తారు. ఈ మురుపాలు ప్రసవమైన ప్రతి తల్లికి మొదటి మూడు రోజులు వరకు లభ్యమగును. ఇవి పసుపు వర్ణంలో ,చిక్కగా, అతి తక్కువ మోతాదులో మాత్రమే తల్లి నుండి బిడ్డకు లభించును. కావున ప్రతి తల్లి తప్పనిసరిగా తన బిడ్డకు ఈ మురుపాలను త్రాగించవలెను. తల్లిపాలు చాలా సురక్షితమైనవి, ఏ విధమైన అంటూ సోకకుండా ఉంటాయి , బిడ్డకు కావలసినప్పుడల్లా తల్లి బిడ్డకు ఇవ్వవచ్చును, ఎప్పుడైనా ఇవ్వచ్చును, ఎక్కడైనా ఇవ్వవచ్చును, బిడ్డ ఏడ్చిన ప్రతిసారి తల్లి పాలు ఇవ్వవలెను దీనినే డిమాండ్ ఫీడింగ్ అంటారు, ప్రతి తల్లి తన బిడ్డకు నాలుగు నెలల వరకు ఏ ఇతర ద్రవ ఘన ఆహార పదార్థాలు ఇవ్వకుండా కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వడాన్ని "ఎక్స్ క్లూజువ్ - బ్రెస్ట్ ఫీడింగ్ "అంటారు. తల్లి బ్రెస్ట్ ఫీడింగ్ ప్రాక్టీస్ చేయటం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సరు, గర్భాశయ క్యాన్సరు, రాకుండా నిరోధించవచ్చును, ఎక్కువ కాలం బిడ్డకు తల్లి పాలు ఇవ్వడం వలన రుతుస్రావము అనగా అండము విడుదలను ఆప వచ్చును దీనివలన మరల తల్లి వెంటనే గర్భం ధరించకుండా తాత్కాలికంగా కొన్ని నెలలపాటు వాయిదా వేయటానికి మంచి అవకాశం కలుగును. ఇది తాత్కాలిక గర్భనిరోధక పద్ధతిలో ఒక భాగముగా పనిచేయును. అదేవిధంగా స్త్రీలలో మాతృత్వము నకు సంబంధించిన పూర్తిస్థాయి హార్మోనులు విడుదల అయ్యి వారిలో స్త్రీ తత్వము మూర్తి భావించును. తల్లికి బిడ్డకు మధ్య అనుబంధము పెరుగును పిల్లలలో మానసిక పెరుగుదల వికాసము పెంపొందించవచ్చును . బిడ్డకు పోత పాలు గాని, తేనె, మీరు, గ్లూకోజ్ కలిపిన నీరుగాని, గేదె పాలు గాని, మరి ఏ ఇతర ద్రవ ఆహారం ఇవ్వకూడదు ఇలా ఇచ్చినచో బిడ్డ అనారోగ్యానికి గురై పోషకాహార లోపంతో వాషియర్కర్, మేరాస్మస్, అనే పోషకాహార లోపం గల వ్యాధులు వచ్చును, ఒక్కోసారి శిశు మరణం కూడా సంభవించును. బిడ్డకు ఆరు నెలలు పూర్తయిన తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అన్నప్రాసము కల్పించి మెల్లగా రోజువారి ఆహారంతో కొద్ది మోతాదులో అలవాటు చేయవలెను .దీనినే వీనింగ్ అంటారు కావున ప్రతి తల్లి మరియు బాలింతలు, గర్భిణీలు , ఇంటిలో ఉండే కుటుంబ సభ్యులు అందరూ కూడా ఈ విషయాన్ని తెలుసుకుని బిడ్డకు తల్లిపాలు ఇవ్వటకు ఆసక్తి చూపి బిడ్డ పెరుగుదలకు అభివృద్ధికి తోడ్పడవల సినదిగా ప్రజలను కోరుచున్నాము.ఈ కార్యక్రమములో హెల్త్ విజిటర్ : అన్నపూర్ణ, మహిళఆరోగ్య కార్యకర్త: భారతి, అంగనవాడి వర్కర్: అంజలి, ఆశా కార్యకర్త: సుభాషిని , ప్రజలు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల శిక్షణ పూర్తి



**బాపట్ల,ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక) :**జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం ఆశ ఇండికేషన్ ఆరు, ఏడు మాడ్యూల్ శిక్షణ పూర్తి అయింది. గత నెల 18 నుండి 4 వరకు 42 మంది ఆశాలకు 18 రోజుల పాటు బాపట్ల ఏరియా హాస్పిటల్ నందు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న ఆశలకు ట్రైనింగ్ సర్టిఫికెట్స్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ టి వెంకటేశ్వర్లు , డిస్టిక్ ఆశ నోడల్ ఆఫీసర్ రూపస్ పాల్, డి పి హెచ్ ఎన్ ఓ టి ఓ టి లు పాల్గొన్నారు.

# ఉప్పరపాలెం రైల్వే గేటు అండర్ పాస్ ఏర్పాటుకు సన్నాహాలు



**బాపట్ల,ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల పట్టణం ఉప్పరపాలెం రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ పాస్ ఏర్పాటు కొరకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శనివారం అధికారుల బృందం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులు సమీక్షించారు.ప్లాన్ ను పరిశీలించారు.సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిసింది. అండర్ పాస్ ఏర్పాటు అయితే ఇక్కడి ప్రజల కష్టాలు తీరుతాయి.రైళ్ల రాకపోకలు వచ్చే వరకు గేటు తెరవడం కోసం వేచి ఛూడల్సిన పని తప్పుతుందని స్థానికులు అన్నారు. ఈ కార్యక్రమంలోఆర్డీవో రవీంద్ర , తహశీల్దార్ పీ. కృష్ణ కాంత్,మునిసిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

# భీమనాధం అంజిరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన అద్దంకి వైసీపీ ఇంచార్జి హనిమిరెడ్డి



**జె.పంగులూరు ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** జె. పంగులూరు మండలం,కొండమూరు గ్రామం నందు వైఎస్ఆర్సీపీ నాయకులు భీమనాథం అంజిరెడ్డిపెద్ద కర్మకు హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పిం చిన అద్దంకి వైసీపీ ఇంచార్జి పానెం చిన్న హనిమిరెడ్డి నివాళులు అర్పించిన అనంతరం గ్రామంలో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి గారు మరియు అంజిరెడ్డి విగ్రహాలను ఆవిష్కరించి పూల మాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అద్దంకి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి వ ర్యులు పానెం చిన్న హనిమి రెడ్డిపాల్గొన్నారు వీరి వెంట నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సీపీ నాయకులు, వివిధ హొదాలలో ఉన్న వైఎస్ఆర్సీపీ నాయకులు,గ్రామస్తులు ఉన్నారు.

## ఏల్చూరు ఎంపీ యుపి పాటశాల తనిఖీ చేసిన డిప్యూటి ఇన్స్పెక్టర్



**సంతమాగులూరు,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** సంత మాగులూరు మండలం పరిధిలోని ఏల్చూరు గ్రామ ఎంపీపీ పాఠశాలను బాపట్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఉర్దూ రేంజ్ శనివారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా పాఠశాలలోని రికార్డు లను పరిశీలి ంచారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తెన్నిలను పరిశీలించి విద్యార్థుల తో కలిసి మధ్యా హ్న భోజనం చేశారు. అనంతరం విద్యార్థులకు స్టూడెంట్ కిడ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉర్దూ పాఠశాలల బలోపే తం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. ఆ కార్యక్రమంలో భాగంగా బుక్స్ బ్యాగు షూస్ యూనిఫామ్ అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఆదర్శంగా ఉండాలి

## నగర కమిషనర్ ఎఫ్ఏసి ఎస్.హరికృష్ణ



**గుంటూరు , ఆగస్టు 3( ఆంధ్రపత్రిక):** గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయాన్నిపరిశుభ్రంగా ఉంచడంలో ఆదర్శంగా ఉండాలని, నగర కమిషనర్ ఎఫ్ఏసి ఎస్.హరికృష్ణ అధికారులను ఆదేశించారు. శనివారం డిప్యూటీ కమిషనర్ సిహెచ్. శ్రీనివాస్, మేనేజర్ ప్రసాద్ లతో కలిసి జిఎంసి ప్రధాన కార్యాలయాన్ని, పార్కింగ్ పనులను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిఎంసి ప్రధాన కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ఇతర కార్యాలయాలకు ఆదర్శంగా ఉండాలన్నారు. ఇప్పటికే వినియోగంలో లేని బీరువాలు, బల్లలు సూపర్వైజరి అధికారుల పర్యవేక్షణలో వెహికల్ షెడ్ కి తరలించడం జరిగిందన్నారు. అన్ని విభాగాల్లో వినియోగంలో లేని వస్తువుల వివరాలను విభాగాధిపతి సమక్షంలో రిపోర్ట్ చేసి, వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వినియోగంలో లేని వస్తువులను విభాగాధిపతులు క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటిలో కార్యాలయానికి సంబందించిన ఏ ఫైల్ లేకుండా చూడాలని, తరలించే సమయంలో వీడియోలు, ఫొటోలు తీయాలని స్పష్టం చేశారు. అలాగే పార్కింగ్ అభివృద్ధి పనులను తనిఖీ చేసి, పార్కింగ్ కు కేటాయించిన స్థలంలో కొంత మేర మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.

# త్రిబుల్ ఐటీల్లో సీట్లు సాధించిన తిమ్మాయిపాలెం హై స్కూల్ విద్యార్థులు



**అద్దంకి ఆగస్టు3( ఆంధ్ర పత్రిక):**మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాయపాలెం నందు విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల కు ప్రభుత్వం వారు శనివారం విడుదల చేసిన రెండవ విడత త్రిబుల్ ఐటీ సీట్లు సాధించిన పిల్లి మెట్ల వెన్నెల సంధి రెడ్డి హేమలతవీరు ఇద్దరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతూ పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని త్రిబుల్ ఐటీ ఒంగోలు నందు సీట్లు సాధించినందుకు మాకు మా ఉపాధ్యాయులకు ఎంతో గర్వంగా ఉందన్నారు ఆ విద్యార్థులు త్రిబుల్ ఐటీ లో కూడా మంచి మార్కులు సాధించాలని వారు ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# గుంటూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదన్ రావును సస్పెండ్ చేయాలి

**ఎన్ ఎస్ యు ఐ గుంటూరు జిల్లా అధ్యక్షుడు షేక్.కరీం డిమాండ్.**



**గుంటూరు , ఆగస్టు 3( ఆంధ్రపత్రిక):** గుంటూరు నగరంలో హిందూ కాలేజ్ సెంటర్ వద్ద ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ కరీం మాట్లా డుతూ గుంటూరు జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడి మధుసూదన్ రావు పై అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఎసిబి వారు అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని. కేసు ముగిసే వరకు ప్రధాన బాధ్యతలు ఇవ్వకూడదని నిబంధన ఉన్నా కూడా ఆనాడు జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ గా ఉన్న వారితో మాట్లాడుకొని సోషల్ వెల్ఫేర్ తో పాటు బీసీ వెల్ఫేర్, గిరిజన సంక్షేమ శాఖల ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నారని అన్నారు. ప్రతి నెలలో కనీసం 20 హాస్టల్స్ పర్యవేక్షించి విద్యార్థుల సమస్యలు తెలుసుకోవాలని కానీ డిడి మధుసూదన్ రావు గారు ఇప్పుడు వరకు ఎన్ని హాస్టల్స్ పర్యవేక్షించారని ప్రశ్నించారు. కనీసం జిల్లా కార్యాలయంలో వారంలో రెండు రోజులు కూడా ఉండరని అన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేసే క్రమంలో అభ్యర్థుల వయోపరిమితి ప్రకారం భర్తీ చేయాల్సి ఉంటే కొంత మంది అభ్యర్థులు దగ్గర లక్షలాది రూపాయలు ముడుపులు తీసుకొని అభ్యర్థుల మార్కులు ప్రకారం పోస్టులు భర్తీ చేశారని. ఇందులో పెద్ద అవినీతి జరిగిందని ఆరోపించారు. తక్షణమే సంబంధిత అధికా రులు వారం రోజులలో దీనిపై సమగ్ర విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. విచారణ చేయకు ండా కాలయాపన చేస్తే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతారని హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో నగర ఇంచార్జి ఏసు రాజు, తూర్పు నియోజకవర్గం ఇంచార్జి సుమంత్, పశ్చిమ నియోజకవర్గం ఇంచార్జి మదన్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలరావు, జానీ, ఏసు, తన్వీర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే లక్ష్యం



**గుంటూరు , ఆగస్టు 3( ఆంధ్రపత్రిక):** తమ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తును అందించడమే తమ లక్ష్యమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. 2024-25 విద్యా సంవత్సర నూతన బ్యాచ్, బి.టెక్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులకు తరగతి బోధన ప్రారంభాన్ని పురస్కరించుకొని కళాశాలలో ఏ.ఐ.సి.టి ఈ ఇండక్షన్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఇందులో ఇంజినీరింగ్ ఎడ్యుకేషన్, ఉద్యోగ అవకాశాలు, అంకుర పరిశ్రమల స్థాపన, నూతన ఆవిష్కరణలు, మేధా శక్తి మెరుగుదల, నైతిక అంశాలు, సామాజిక సేవా, మానవ సంబంధాలు వాటి విలువలు, ఆరోగ్య సంరక్షణ మరియు వివిధ అంశాల మీద అవగా హన కార్యక్రమాలను నిపుణులచే నిర్వహించి, గీతాలాపన, సాంస్కృతిక నృత్యం, రంగోలి, ఫేస్ పెయింటింగ్, చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ వంటి వివిధ వినోద కార్య క్రమ పోటీలను నిర్వహించి వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్ లను మరియు ప్రోత్సాహక నగదు బహుమతులను అందజేశారు. ఉన్నత విద్యా ప్రమాణాలతో కూడిన బోధనతో పాటూగా, నిపుణుల పర్యవేక్షణలో విద్యార్థులను పరిశోధనల వైపు ప్రోత్సహించడం ద్వారానే తమ కళాశాల ఉత్తమ ఫలితాలను సాధిస్తూ, ప్రాంగణ ఎంపికలలో భారీ ప్యాకేజీలతో వివిధ అంతర్జాతీయ కంపినీలలో తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు లభిస్తున్నాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల కల్చరల్ కమిటీ కన్వీనర్ డా: పొన్నం కిషోర్, కార్య నిర్వాహక కమిటీ సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్




**అద్దంకి ఆగస్టు3( ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం అన్నా క్యాంటీన్లను పునర్ ప్రారంభించాలని ఇందులో భాగంగా నగరంలో నరసరావుపేట రోడ్డు ఎన్ఎస్పి ఆఫీస్ వద్ద గల అన్నా క్యాంటీన్ ను ఆగస్టు 15వ తేదీన ప్రారంభించడానికి జరుగుతున్న పనులను పరిశీలించి న అద్దంకి మున్సిపల్ కమిషనర్ ఎం సత్యనారాయణ వారు మాట్లాడుతూ అన్న క్యాంటీన్ వద్ద జరుగుతున్న పనులు త్వరగా తిన నాణ్యతతో చేయాలని తెలిపారు ఈ క్యాంటీన్ ద్వారా రిక్షా కార్మికులకు దినసరి కార్మికులకు పేదవారికి ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని వారు సందర్భంగా తెలియజేశారు.

## చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర బాలికలకు బాల్యవివాహాలపై అవగాహన సదస్సు



**ఎ. కొండూరు,ఆగస్టు 3( ఆంధ్రపత్రిక):** ఐసిడిఎస్ తిరువూరు ప్రాజెక్టు పరిధిలోని ఎ. కొండూరు మండలంలోని చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషోర్ బాలికలకు బాల్యవివాహాలు బాలల చట్టాలు బాలికలపై లైంగిక వేధింపులు బాల కార్మికులు బాల నేరస్తులు బేటి బచావో బేటి పడావో బాలల అక్రమ రవాణా బాలల భిక్షాటన పిల్లల దత్తత అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ సత్యవతి బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆడపిల్లకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపించాలని లేకపోతే అనేక అనర్థాలకు దారితీస్తుందన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు జరిపిం చాలన్నారు. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. బేటి పడావో. బేటి బచావో . గుడ్ టచ్. బ్యాడ్ టచ్ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమన్నారు ప్రతి ఒక్కరు బాల్యవివాహాలపై అవగాహన కలిగి ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ టి శివకుమారి అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ వర్గీకరణ విజయం

# అమరవీరులకు అంకితం



**మొగల్తూరు ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కార్యకర్తల సమావేశం శనివారం సాయంత్రం స్థానిక గుబ్బల నాగరాజు కాంప్లెక్స్ నందు నిర్వహించారు. ఎమ్మార్పీ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 సంవత్సరాలు సుదీర్ఘ పోరాటం ద్వారా వర్గీకరణ సాధించడం జరిగిందని ఈ విజయం మాదిగ అమరవీరులకు అంకితం చేస్తున్నామని రాష్ట్ర ఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారుమంచి జీవరత్నం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం అభిమానులు ఘనంగా నిర్వహించి అభినందనలు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును వెంటనే రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం అమలు తీసుకురావాలని విద్యా ఉద్యోగ రంగాలలో అమలు చేసే బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే పూర్తి చేయాలని అన్ని రంగాలలోనూ ప్రైవేటీకరణ చేశారు కానీ వాటిలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని పలువురు నాయకులు కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగను పలువురు అభినందించారు. కష్టపడి పని చేసిన నాయకులకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అజీమ్స్ జిల్లా మహిళా అధ్యక్షురాలు సెట్టెం ఝాన్సీ మొగల్తూరు మండల అధ్యక్షులు బాలన్ శ్రీను, తెన్నేటి శేఖర్ చిర్రా జయరాజు మోటూరి గంగాజలం తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అవతారంలో శ్రీశ్రీశ్రీ బండి ముత్యాలమ్మ

# అమ్మవారు



**మొగల్తూరు, ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారు ఆషాడ మాసం ఆదివారం భక్తులకు శాఖాంబరి అవతారంలో దర్శనం ఇచ్చేందుకు ఆలయ కార్యనిర్వహణాధికారి దెందుకూరు రామ కృష్ణం రాజు ఆధ్వర్యంలో సిబ్బంది ఏర్పాట్లు ఘనంగా చేశారు. ఆదివారం ఉదయం నుండి శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు సిబ్బంది చేశారు.

## పెద్ద పల్లవ పాలెం అంగనవాడి కేంద్రంలో

# ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**మొగల్తూరు, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మూడవ సచివాలయం పరిధిలోని పెద్ద పల్లవ పాలెం అంగన్వాడి కేంద్రం నందు మొగల్తూరు శ్రీ పెనుమత్స రంగరాజు మెమోరియల్ ప్రాథమిక ఆరో గ్య కేంద్రం డాక్టర్ ఓ దినేష్ ఆదేశాల మేరకు సిబ్బంది ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమం శనివారం నిర్వహించారు వైద్య సిబ్బంది గర్భవతులకు బాలింతలకు తల్లిపాలు ఆవశ్యకత గూర్చి వివరించారు మురిపాలు మొదటి టీకా అనే వివరించారు ఈ కార్యక్రమంలో ఎం వి వి హెచ్ ఎం సావిత్రి వి సునీత హెల్త్ కార్యదర్శి సిహెచ్ఓ ఐ దివ్యశ్రీ, ఎం పి హెచ్ ఎ కుక్కల సాంబశివరావు మరియు అంగన్వాడి కార్యకర్త బి కృష్ణవేణి ఏ డబ్ల్యూ డబ్ల్యూ ఆశా కార్యకర్తలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## గిడజం గ్రామంలో భారతీయ జనతా పార్టీ

# కిసాన్ మోర్చ సమావేశం



**రౌతులపూడి,ఆగస్టు 3 ఆంధ్రపత్రిక :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం రౌతులపూడి మండలం గిడజం గ్రామంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ జిల్లా ఉప అధ్యక్షులు తంటపురెడ్డి మాణిక్యం మరియు మండల అధ్యక్షులు ఊట శ్రీను ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేయడమై నది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి రామకృష్ణ, రాష్ట్ర కిసాన్ మోర్చా ఇన్సూరెన్స్ కన్వీనర్ పెండెం సత్యనారాయణ (బాబ్జి), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనం నాగరాజు, ప్రత్తిపాడు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ సింగిలిదేవి సత్తిరాజు పాల్గొని గవర్నమెంట్ వారు అందిస్తున్న ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు, రైతులకు సబ్సిడీతో అందిస్తున్న పథకాలు గురించి గర్భిణీ స్త్రీలకు, చదువుకునే పిల్లలకు పోషణ పథకాలు గురించి, వ్యవసాయం చేసుకునే రైతులకు, కూలి పని చేసుకునే పేదవారికి, ద్వార అందిస్తున్న పథకాలు మరియు యువతకిల ద్వారా అందిస్తున్న వివిధ పథకాలపై అవగాహన కల్పించ డం అయినది. అక్కడికి వచ్చిన ప్రజలు పలు సమస్యలు, వారికి చెప్పగా అవన్నీ నోట్ చేసుకొని, గ్రామంలో పర్యటించి, స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి, సంబంధించిన అధికారులకు తెలియ పరచడమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు,లవుడు శ్రీనివాసరావు, ఎనుముల రాజా, మేడపురెడ్డి మల్లయ్య నాయుడు, మానేల్తి వెంకటరమణ, దాసరి వీరబాబు, శివరామ కృష్ణ, శెట్టి గణేష్, రమణ, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క రేటు



**ఎటపాక ఆగస్టు03(ఆంధ్రపత్రిక):** సారపాక ఐ టి సి పేపర్ బోర్డుకి ముడి సరుకు అయిన జామాయిల్ కర్రను ఒక్కొక్క ప్రాంతానికి ఒక్కొక్క రేటును ఇస్తూ రైతులను మోసం చేస్తున్న కంపెనీ రా మెటీరియల్ యాజమాన్యం. సారపాక నుండి ములకలపల్లి, మణుగూరు, బూర్గంపాడు మరియు కంపెనీకు తెలంగాణలో ఉన్న 50 కిలోమీటర్ల పరిధిలో కంపెనీకి వచ్చేటువంటి జామాయిల్ కర్రను రైతుల నుండి టన్ను 8000 రూపాయలకు కొంటున్నారు అలానే ఆంధ్ర ప్రాంతం అయిన కూనవరం, వి ఆర్ పురం, చింతూరు, ఎటపాక మండలాలు కూడా సారపాక నుండి 50 నుండి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి కానీ ఈ ప్రాంతం నుండి కంపెనీకి కర్ర తీసుకువెళ్తే టన్నుకు 7500 రూపాయలు ఇస్తున్నారు సారపాకకు ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చే కర్రకు తెలంగాణ కంటే 500 రూపాయలు తక్కువ ఇస్తున్నారు. కంపెనీకి కోర్ ఏరియా అయిన ఆంధ్ర ప్రాంతం నాలుగు మండలాలకి కూడా తెలంగాణలో కోర్ ఏరియాకి ఇస్తున్నట్లే టన్నుకు ఎనిమిది వేల రూపాయలను ఇవ్వాలి అని నాలుగు మండలాల జామాయిల్ కర్ర రైతులు కంపెనీ కర్ర అధికారులను డిమాండ్ చేయడం జరుగుతుంది. అల్లూరి సీతా రామరాజు జిల్లాలో ఉన్న నాలుగు మండలాలకు కూడా టన్నుకు ఎనిమిది వేల రూపాయలను ఇవ్వవల సిందిగా డిమాండ్ చేస్తున్నాము లేనియెడల నాలుగు మండలాల యొక్క జామాయిల్ రైతులము కంపెనీ ముందుకు వచ్చి ధర్నా చేస్తాము. జామాయిల్ కర్ర రైతులు అందరికీ ఒకటే న్యాయం జరిగేలా చూడాలి అని కంపెనీ రా మెటీరియల్ యాజమాన్యం వారికి విన్నపించుకుంటున్నాము.

## విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

# జన్మదిన వేడుకలు



**ఎ. కొండూరు ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదిన వేడుకలను ఎ. కొండూరు మండలంలోని కుమ్మరికుంట తండా గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరువూరు ఏఎంసి మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి మాట్లాడుతూ కేశినేని శివనాథ్ (చిన్ని) మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రియతమ నాయకులు ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఆర్థికపరంగా సహాయ సహకారాలు అందిస్తూ ఎందరికో జీవనోపాధికై ఉపాధి కల్పించారు.అన్న క్యాంటీన్లు పెట్టి నిరుపేదలఆకలి తీరుస్తున్న గొప్ప మనసున్న నాయకులని కొనియాడారు. రాజకీయాలతో సంబంధం లేకుండా సేవే లక్ష్యంగా పేదల వైద్యానికి ఆర్థిక సహాయం పేదల శుభకార్యాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న ఘనత చిన్నికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో మరెన్నో గొప్ప పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ (చిన్ని)కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కుమ్మరి కుంట తండా మాజీ సర్పంచ్ చందు నాయక్ బాణావతు జాన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అంతకుముందు కేక్ కట్ చేసి పంచిపెట్టారు.

# చదువుకు పేదరికం అడ్డు కాకూడదు

**విద్యార్థుల ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం**

**రూ1. లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే కొలికపూడి**



**తిరువూరు ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** బీటెక్, ఎంబిబిఎస్ చదువుతున్న ఇద్దరు నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున శనివారం ఆర్థికసాయం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అందజేశారు. పిల్లల చదువుకు పేదరికం అడ్డు కాకూడదని ఆర్థికసహాయం కోసం తన వద్దకు వచ్చిన వారికి ఆర్థిక సహాయం చేస్తూ పేద కుటుంబాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఎల్లప్పుడూ అండగా ఉంటున్నారు. తిరువూరు నియోజవర్గంలోని పుట్రెల గ్రామంలో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన తల్లిదండ్రులు వాళ్ళ కుమారుడు వైజాగ్ లో ఎంబిబిఎస్ సెకండియర్ చదువుతున్న నేపథ్యంలో చదువుకు ఆర్థిక సహాయం కోసం కొలికపూడి శ్రీనివాసరావు స్వగృహం వద్దకు రావడంతో రూ. 50వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం ఎంబీబీఎస్ పూర్తయ్యే వరకు చదువుకు అయ్యే ఖర్చును తానే ఇస్తానని విద్యార్థి తల్లిదండ్రులకు భరోసా కల్పించారు.అలాగే తిరువూరు పట్టణానికి చెందిన మహారాష్ట్ర చెందిన సుమారు తిరువూరులోనే గత 24 సంవత్సరాలగా నివాసం ఉంటున్నారు గుంటూరు విజ్ఞాన్ యూనివర్సిటీలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న వాళ్ల కుమారుడు చదువుకు ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావును కోరగా వెంటనే స్పందించి రూ.50,000 ఆర్థిక సహాయాన్ని తల్లిదండ్రులకు అందజేశారు. అలాగే బీటెక్ పూర్తయ్యే వరకు తానే చదువుకు అయ్యే ఖర్చులు భరిస్తానని విద్యార్థి తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు.తమ సమస్యను చెప్పగానే తక్షణమే స్పందించి తమ కుమారుల చదువుకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు జీవితాంతం రుణపడి ఉంటామని విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదములు తెలియజేశారు.

# తల్లిపాలు బిడ్డకు ఎంతో మేలు



**అనంతగిరి, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని పుట్టిన వెంటనే పిల్లలకు ముర్రిపాలు తాగిస్తే ఎంతో మేలు చేస్తాయని అల్లూరు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యలక్ష్మి అన్నారు .అనంతగిరి మండలంలో ఐసిడిఎస్ పిఓ సంతోష్ కుమారి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్య కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలే మొదటి టీకా అని తల్లిపాలే బిడ్డకు ఎంత శ్రేయస్కారమని ఆమె అన్నారు. పిల్లలకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలన్నారు. బాలింతలకు తల్లిపాలు యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బాలింత లకు తల్లిపాలు యొక్క ప్రతిజ్ఞ చేయించి గర్భిణీలకు సీమంతాలు,ఆరు నెలల నిండిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమాన్ని పిడి సూర్యలక్ష్మి నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు, గ్రామస్తులకు ,అంగన్వాడీ కార్యకర్తలకు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల మరియు చట్టాలను వివరించారు..ఈ కార్యక్రమంలోఎంపీడీవో నగేష్ ,తహసిల్దార్ మాణిక్యం,అనంతగిరి పిహెచ్సి వైద్యాధికారి జ్ఞానేశ్వరి ,వెలుగు ఏపీఎం శ్రీరాములు, ఐసిడి సూపర్వైజర్స్ లక్ష్మి లావణ్య, సునీత, శాంతి ప్రియ, అంగన్వాడి కార్యకర్తలు కమిది లక్ష్మి, సుమిత్ర ,తులసి,శాంతి కుమారి ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ నిధులు దుర్వినియోగంపై

# శాఖల వారి విచారణ జరిపించాలి

**బి ఎమ్మెల్యే వనమాడి**



**కాకినాడ, ఆగస్ట్ 3 (ఆంధ్రపత్రిక):** వైకాపా పాలనలో 2019 నుండి 2024 వరకు జరిగిన నగరపాలక సంస్థ నిధుల దుర్వినియోగంపై శాఖల వారీగా విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) వినతిపత్రం సమర్పించారు. గత ఐదేళ్ల అవినీతి వైసీపీ పాలనలో అప్పటి ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సుమారుగా 600 కోట్ల రూపాయలు పైనే నగరపాలక సంస్థకు చెందిన ప్రజల సొమ్మును దోచుకున్నాడని వనమాడి చెప్పారు. శనివారం కాకినాడలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వనమాడి జిల్లా కలెక్టర్ షాన్మోహన్కు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వనమాడి విలేకరులతో మాట్లాడుతూ కాకినాడ నగరపాలక సంస్థ టీడీపీ హయాంలో స్మార్ట్ సిటీ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. స్మార్ట్ సిటీలో వేసిన రోడ్లకు ద్వారంపూడి తన అనుచరుల ద్వారా కార్పొరేషన్లో వేసిన పనులకు దొంగ బిల్లులు సృష్టించి వాటిని దోచేశాడన్నారు. కాకినాడ ప్రజల కష్టాన్ని దోచుకున్న ద్వారంపూడికి ప్రజలు తగురీతిలో బుద్ధి చెప్పారన్నారు. శాఖల వారీగా జరిగిన అవినీతిపై ప్రత్యేక అధికారి నియమించి విచారణ చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు చెప్పారు. గతంలో తాను ద్వారంపూడి అవినీతిపై ఆరోపణలు చేశానని వాటిని ఆధారాలతో కలెక్టర్కు వినతి పత్రాన్ని ఇచ్చినట్లు వనమాడి చెప్పారు. ద్వారంపూడి అవినీతిపై విడతల వారీగా బయటకు తెలియజేస్తామని వనమాడి చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ నగర అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, బచ్చు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుకున్న భర్తయే కడతేర్చాడు



**డుంబ్రిగూడ ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** స్థానిక మండలంలోని బల్లుగుడ సమీపంలో గత నెల 31న అనుమాన స్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటనపై దర్యాప్తు చేయగా కట్టుకున్న తన భర్తయే హతమార్చినట్లు స్థానిక సీఐ రుద్ర శేఖర్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో హత్య చేసిన నిందితుడిని అదుపులో తీసుకొని శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 31న తన భార్యను హత్య చేసి నిందితుడైన భర్త పరారయ్యా రన్నారు. మృతురాలి కుటుంబీకులు ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేయగా తన భర్త హత్య చేసినట్లు దర్యాప్తులో రుజువు కావడంతో ఒడిస్సా వైపు నుంచి వస్తున్న అతనిని జైపూర్ జంక్షన్ లో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించడం జరుగుతుందని సిఐ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాల ర్యాలీ



**డుంబ్రిగుడ, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** ఈనెల ఒకటి నుంచి ఏడు వరకు జరుగుతున్న తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని స్థానిక మండల కేంద్రంలోని ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయంలో తల్లిపాల వల్ల కలిగే లాభాలపై గర్భిణీలు,మహిళలకు అధికారులు అవగాహన పరచడంతో పాటు శానిటేషన్ పనులు చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయ ఉమా, సిడిపిఓ నీలిమ, ఎంపీఈవో శౌరి, ఐసిడిఎస్,సూపర్వైజర్లు వైద్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రజెండ ముద్దుబిడ్డ కామ్రేడ్

# సున్నం రాజయ్య 4వ వర్ధంతి..!





**వి ఆర్ పురం,ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** మండలంలోని చిన్న మట్టపల్లి పంచాయతీలోని సున్న వారి గూడెం గ్రామంలో, స్థూపం వద్ద ప్రియతమ నేత అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య 4వ వర్ధంతిని సందర్భంగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్గ సభ్యులు మంతెన. సీతారాం, సున్నం రాజయ్య తల్లి కన్నమ్మ, భార్య సుక్కమ్మ, చందర్రావు, చిన్న కొడుకు సీతారామరాజు, రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన. కిరణ్. జిల్లా వర్గ సభ్యులు మర్లపాటి. నాగేశ్వరావు, సున్నం రాజయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు తదుపరి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం. సత్య నారాయణ జెండా ఆవిష్కరించారు అక్కడనుండి సున్నం రాజయ్య గృహం వద్ద సభ ఏర్పాటు చేయడం జరిగింది. సభలో మంతెన సీతారాం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ మర్లపాటి నాగేశ్వరరావు పూనం. నారాయణ. వారు మాట్లాడుతూ మన మాజీ ఎమ్మెల్యే ఎర్రజెండ ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత కామ్రేడ్ సున్నం రాజయ్య ఉమ్మడిగా ఆంధ్రప్రదేశ్ లోని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని పోలవరం ప్రాజెక్టుపై పోరాటం చేశారని ప్రజలు ఆపద అంటే అర్ధరాత్రి అయిన వారి వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించే వాడని ఇలా మధ్యనే ఉంటూ వారి సమస్యలు తీర్చేవాడని ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారని ఆయన జీవితం ప్రజలకు అంకితం అని వారు కొనియాడారు వారు చేసిన ఉద్యమాలు మరువలేనివని సున్నం రాజయ్య ఆశయాలను నిలబెట్టాలని నాయకులకు, కార్యకర్తలకు, పిలుపునిచ్చారు. ఈ సభలో పాల్గొన్నవారు వి ఆర్ పురం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, చింతూరు సి ఐ టి యు జిల్లా కార్యదర్శి పల్లపు వెంకట్, కార్యదర్శి సీసం రమేష్, మండల నాయకులు పంకు. సత్తిబాబు, కుంజ. నాగిరెడ్డి, కారం. సుందరయ్య, కారం. సత్యం, పులి. ధర్మరాజు, కారం.సత్తిబాబు, పులి బుజ్జి, తుర్రం. బాబురావు చిక్కాల. రామారావు, కాంతారావు, సత్యనారాయణ, జి నాగేంద్రబాబు. ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కారం లక్ష్మి, ఎంపీటీసీ ప్రదీప్ కుమార్, కారం బుచ్చమ్మ, పులి సంతోష్ కుమార్, పూనం. సరోజిని, నాయకులు తాతబాబు రెడ్డి, కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా ఎంపీ చిన్ని జన్మదిన వేడుకలు

**నిరుపేద మహిళలకు చీరలను పంపిణీ చేసిన రమణ**



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) పుట్టినరోజు సందర్భంగా 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ జరిగింది. శనివారం చిట్టినగర్ సెంటర్లోని రమణ కార్యాలయం వద్ద కేశినేని చిన్ని పేరిట భారీ కేక్ ను ఏర్పాటు చేయగా తెలుగుదేశం యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర కేక్ కట్ చేసి చీరల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ ఎంపీ కేసినేని కేశినేని చిన్ని ప్రజా నాయకుడని, ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అలాగే నిరుపేద మహిళలకు పేరాబత్తుల రమణ చీరలను పంపిణీ చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పేరా బత్తుల రమణ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తాను ఎంపీ కాక ముందు నుంచే అనేక ప్రజాహిత కార్యక్రమాలను తమ కేశినేని ఫౌండేషన్ ద్వారా అమలు చేశారని కొనియాడారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో చిన్ని ముందు ఉంటారని చెప్పారు. నిరుపేదల జీవనోపాధికి అవసరమైన ఆర్థిక హార్దిక సహాయాలను అందజేశారని, అలాగే వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం ద్వారా పేదల ఆరోగ్య సంరక్షణకు చర్యలు తీసుకున్నారని కొనియాడారు. ఎంపీ కేశినేని చిన్ని ఆయురారోగ్య ఐశ్వర్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు మద్దినేని చెంచయ్య, ఉప్పాడి రాము, కోన నాగు, బి. జోగేష్ ,ఎస్ కె. సుభాని, ముచ్చిపల్లి శ్రీను, పొన్నాడ రాము, నెర్జి రామారావు, నెర్జి పోలయ్య, అడ్డూరి శంకర్, తెలుగుదేశం మహిళా నాయకురాళు ్ళ పేరా బత్తుల రాజేశ్వరి, ఈది పార్వతి, బంక సీత, దాసరి నాగమణి ,వీర్ల వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ ఎన్నికలపై అవగాహన



**ఆగిరిపల్లి ఆగస్టు 3 ఆంధ్రపత్రిక :** ఆగిరిపల్లి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నికల గురించి ఎంఈఓ 1 సర్వేశ్వరరావు, ఎంఈఓ 2 ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఎఎల్ ఎస్ఓ రాధాకృష్ణ, ఏ ఈ ఆర్ టి కోఆర్డినేట్ భాస్కర్ పాల్గొని పేరెంట్స్ కమిటీ ఎన్నిక లపై ప్రధానో పాధ్యాయులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్వేశ్వరరావు మాట్లాడుతూ గవర్నమెంట్ వారు ఇచ్చిన గైడ్లైన్స్ ప్రకారం ఎన్నికలు జాగ్రత్తగా నిర్వహించాలని తెలియజేశారు. ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ప్రతి తరగతి నుంచి ముగ్గురు ఎన్నిక అవుతారని, ఎన్ని క్లాసులు ఉంటాయి అంతమంది ఉంటారని వారిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక అవుతారని మిగతావారు నామి లేటెడ్ పోస్టులని, ఈ కమిటీలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఒక సీనియర్ ఉపాధ్యాయుడు, వార్డు మెంబరు, ఏ ఎం ఎం మహిళా సమాఖ్య వీళ్ళు ఆరుగురు కలిపి వీరందరితో విద్యా కమిటీ ఫామ్ అవుతుందని తెలియజేశారు. ఈ అవగాహన సదస్సులో మండలంలోని ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

## జీళ్లకుంట గ్రామంలో మెగా వైద్య శిబిరం



**ఎ. కొండూరు, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** జిల్లా న్యాయ సేవలసంస్థ.మచిలీపట్నం వారి అధ్వర్యంలో తిరువూరు న్యాయ సేవలు సంస్థ గిరిజన సంక్షేమ శాఖ వారు ఎ.కొండూరు మండలం జీళ్ళకుంట గ్రామంలో శనివారం గిరిజన ప్రజల సంక్షేమం కోసం నిర్వహించిన సదస్సులో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని తిరువూరు ప్రిన్స్ పల్ జూనియర్ సివిల్ జడ్జి మోతీలాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిథిగా తిరువూరు శాసనసభ్యులు శ్రీ కొలికపూడి శ్రీనివాసరావు హాజరై ఎ.కొండూరు మండలంలో గిరిజన సంక్షేమం కోసం ఈ సదస్సులో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ఉపయెగకరం అని ముఖ్యంగా దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారికి ఈ వైద్యశిబిరం ఏంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ఎం. సుహాసిని, జిల్లా మలేరియా వైద్య అధికారి డాక్టర్ మోతీబాబు, జిల్లా ఎన్.సిడిసిడి కార్యక్రమ అధికారి డాక్టర్ జి.మాధవి నాయుడు,మండల అభివృద్ధిఅధికారి ఇన్ చార్జ శ్రీకృష్ణ పరమాత్మ, మండల రెవెన్యూ అధికారి ఆశయ్య, వైద్యాధికారి డాక్టర్ స్వాతి, డాక్టర్ శృతి పాల్గొన్నారు.

## తల్లి పాల ప్రాముఖ్యత, గర్భవతులకు సీమంతం



**ఆగిరిపల్లి, ఆగస్టు 3 ఆంధ్రపత్రిక:** ఆగస్టు 1 నుండి 7వ తారీకు వరకు తల్లిపాల వారోత్సవాల సందర్భం గా ఆగిరిపల్లి మండలం ఈదర సెక్టార్ పరిధిలోని ఈదర గ్రామంలో ఈరోజు ఐ సి డి ఎస్ బిసిడిపిఓ ఎస్ వై నూ రాణి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన తెలియజేస్తూ బాలింతలకు సీమంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని, ఆ పాల లో పిల్లల ఎదుగుదలకు తోడ్పడతాయని, ఆ పాలల్లో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందని, ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం కూడా ఇవ్వాలని తెలియ జేశారు. ఈదర గ్రామ సర్పంచి డి అనిత మాట్లాడుతూ తల్లిపాల యొక్క విశిష్టతను మరియు గర్భవతిగా ఉన్నప్పటి నుడి పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. సూపర్వైజర్ రాగమయి మాట్లా డుతూ గర్భవతులు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన తెలియజేస్తూ వారికి సీమంతాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ నాగేశ్వరి, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు మండలంలో మరికొన్ని గ్రామాల్లో నిర్వహించామని రాగమయి తెలిపారు.

# ఆకర్షించే విధంగా కడియపు లంక నర్సరీ..

**ఏకో పార్క్, కాటేజేస్ నిర్మాణం..**
**వేమగిరి – కడియాపు లంక బోటింగ్ సౌకర్యం ...**
**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం తరపున తగిన సహకారం అందిస్తాం..**
**మంత్రి కందుల దుర్గేష్**




**రాజమహేంద్రవరం, ఆగస్టు 3(ఆంధ్రపత్రిక):** కడియం నర్సరీలను పర్యటక పరంగా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా అడుగులు వేయడం తద్వారా అదనపు ఆదాయతో పాటు సేవా రంగంగా గుర్తింపు తీసుకుని రావడం జరుగుతుందని రాష్ట్ర పర్యటక సాం స్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శనివారం ప్రస్తుతానికి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో కడియం నర్సరీ పర్యాటకంగా అభివృద్ధి పై నర్సరీ అసోసియేషన్ సభ్యులతో మంత్రి దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరిలతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, కడియం నర్సరీలలో కొనుగోలు చేసే వారి కంటే వీక్షించడానికి ఎక్కువ మంది వొస్తూ ఉండడం జరుగుతోందన్నారు. ఆ పర్యాటకులను విశేషంగా ఆకట్టు కునీ, ఆకర్షణ కేంద్రంగా తీర్చి దిద్దాలంటే అదనపు సౌకర్యాలు కల్పించి పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నం చెయ్యాల్సి ఉంద న్నారు. ఈ ప్రాంతాన్ని పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వము సిద్ధంగా ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. పూల నుంచి సుగంధ పరిమళం కలుగచేసే సుగంధ ద్రవ్యాలు తయారు చేసే పద్ధతి అభివృద్ధి చేయడం నర్సరీ యాజమాన్యాలు ముందుకు రావాలని తెలియ చేశారు. ఈ ప్రాంతం అభివృద్ధిలో రహదారుల నిర్మాణం అత్యంత ప్రధానమైనదని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. అందుకోసం నర్సరీ యాజమాన్యాలు ఆక్రమణలు తొలగింపు విధానం లో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని, ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధి కోసం అడుగులు వేద్దాం అని మంత్రి పిలుపు నిచ్చారు. కడియం నర్సరీలు పర్యాటక కేంద్రంగా, ఆర్థిక పరిపుష్టి వనరుగా రూపుదిద్దే చక్కటి అవకాశం ఉందని జిల్లా కలక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే చక్కటి ఆదరణ కలిగిన నర్సరీలను మరింతగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా చేసుకుని ప్రతిపాదనకు ప్రణాళిక రూపొందించడం జరుగుతోందని అన్నారు. బోటు షికారు, ఏరియల్ సర్వే కేబుల్ కార్ ఏర్పాటు చేయాలన్నారు. ఒక గంట రెండు గంటల పాటు అక్కడ గడిపే విధంగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కాటేజస్ నిర్మాణాలు చేపట్టి ఒకటి రెండు రోజులు ఉండేలా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. 200 ఎకరాల స్థలంలో కెఫ్టేరియా, ఆర్టిస్టిక్ ప్రదర్శ న ఏర్పాటు ఆలోచన చేయనున్నట్లు పేర్కొన్నారు. కడియం నర్సరీలు ఆధ్వర్యంలో ఎఫ్ పీ వో లుగా గుర్తింపు తీసుకుని రావడం ద్వారా వారు రూపొందించే ఉత్పత్తులకి అంతర్జాతీయ గుర్తింపు సాధ్యం అవుతుందన్నారు. శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, కడియం నర్సరీలకు అంతర్జాతీయ గుర్తింపు ఉన్నా సరైన ప్రోత్సాహం లభించడం లేదని పేర్కొన్నారు. అదే సమయం లో కడియం నర్సరీ యాజమాన్యాలు ఆక్రమణలు తొలగింపు కోసం ప్రభుత్వానికి సహకారం ఇవ్వవలసిన అవసరం ఉందని కోరారు. నర్సరీ అసోసియేషన్ ప్రతినిధులు సత్యనారాయణ మాట్లాడుతూ, కడియం నర్సరీలు పర్యాటక రంగం ద్వారా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలను స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. కడియం నర్సరీ లు అనుసంధానంగా రహదారుల అభివృద్ధి, పొట్టిలంక వరకూ నిర్మాణం చేపట్టాలని కోరారు.

బ్యాంకర్లు కడియం నర్సరీలు పట్ల కొంచెం సానుకూలంగా వ్యవహ రించాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్చార్జి జెసి జి నరసింహు లు, టూరిజం ఆర్ డి వి. స్వామి నాయుడు, పలువురు నర్సరీ యాజమాన్యాలు, అసోసియేషన్ ప్రతినిధులు అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమలో చౌక దుకాణాల ఆకస్మిక తనిఖీ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3, (ఆంధ్రపత్రిక):** స్థానిక 44 వ డివిజన్ చెరువు సెంటర్ లోని చౌక దుకాణాలను ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాల మేరకు శనివారం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తనిఖీ చేశారు. రేషన్ షాపుల పనితీరు నిత్యవసర సరుకుల నాణ్యతను పరిశీలించి రేషన్ డీలర్ కోట గురునాథరావుతో ముఖాముఖి చర్చించారు. క్షేత్రస్థాయిలో చౌక దుకాణాల పనితీరుపై ప్రత్యేక పరిశీలన చేస్తున్నామన్నారు. పశ్చిమ లోని 120 చౌక డిపోల ద్వారా పదివేల మంది లబ్ధి పొందుతున్నారని, అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే కొత్త రేషన్ కార్డులు అందించేలా కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతానికి బియ్యం, పంచదార, సరఫరా జరుగుతుందని త్వరలోనే అన్ని రకాల సరుకులు ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి శ్రీనివాసరావు, బిజెపి మండల అధ్యక్షులు పచ్చిపులుసు శివప్రసాద్ పాల్గొన్నారు.

## 47వ డివిజన్‌లో ఎంపీ చిన్ని పుట్టినరోజు వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని జన్మదినం సందర్భంగా స్థానిక 47వ డివిజన్ లో టిడిపి నియోజకవర్గం,బీసీ సెల్ అధ్యక్షులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మక్కెన భాస్కర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ఎమ్ ఎస్ బేగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి స్థానికులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజవర్గం సీనియర్ నాయకులు ధారా సైదులు, కంబాల దుర్గారావు, కిలాడి కామేష్, ఎస్కే భాషాభాయ్, చిలకపల్లి దుర్గారావు, ఎస్కే జిలాని, కానుళ్ళ చంద్రశేఖర్, దారా దేవానంద్ ,బాలరాజు హరి వర్మ, కొరగంజు ఉగాది, చిలక రాంబాబు, సయ్యద్ అహ్మద్, ఇరుగు రత్న శేఖర్, పైలా వెంకటేష్, మరిపిళ్ళ దుర్గారావు, మరుపిల్ల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మృతిచెందిన బాయన లావణ్య కుటుంబాన్ని పరామర్శించిన బీసీ సంఘం నాయకులు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3, (ఆంధ్రపత్రిక):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాయన లావణ్య కుటుంబ సభ్యులను జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఇన్చార్జి వై .నూకాలమ్మ ,సంఘం రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు, విజయవాడ నగర అధ్యక్షులు కనిశెట్టి లక్ష్మణరావు పరామర్శించారు. శనివారం చిట్టినగర్ లోని బాయన లావణ్య ఇంటికి వెళ్లిన బీసీ సంఘం నాయకులు ఆమెకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లారీ ఢీకొని ఆకస్మిక మృతి చెందిన లావణ్య కుటుంబానికి న్యాయపరంగా అవసరమైన సహాయ సహకారాలను తమ సంఘం తరఫున అందజేస్తామని చెప్పారు. లావణ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుయువత ఆధ్వర్యంలో ఎంపీ కేశినేని చిన్ని జన్మదిన వేడుకలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3 (ఆంధ్రపత్రిక):** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) జన్మదినో త్సవ సంబరాలు తెలుగు యువత ఆధ్వర్యంలో శనివారం చిట్టినగర్ సెంటర్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎంఎస్.బేగ్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్చేసిన అనంతరం స్థానిక మట్టా లాజరస్ పాఠశాల నందు గల 100 మంది విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు,బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీచేసారు. ఈసందర్భంగా బేగ్ మాట్లాడుతూ కేశినేని చిన్ని ఎంపీగా పార్లమెంట్లో విజయవాడ అభివృద్ధి కొరకు ఆయన అనేక అంశా లు ప్రస్థావించడం, ప్రజల ఆశలు నెరవేర్చే నిజమైన నాయకుడుగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి పైలా సతీష్ ,ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి మైలపల్లి రాజు , తెలుగు యువత పశ్చిమ నియోజకవర్గం అధికార ప్రతినిధి తమ్మిన శేఖర్ మాట్లాడుతూ విజయవాడ నగరాభి వృద్ధికి ఎంపీ కేశినేని చిన్ని చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు సారిపల్లి రాధా కృష్ణ, దనేకుల సుబ్బారావు, బెవర సాయిసుధాకర్,ఈది నాగేశ్వరావు,గుంటుపల్లి సుధాకర్,బెవర రవికుమార్,బంక సురేష్, రాంపిళ్ళ సూరిబాబు, పోతిన కొండా, పైలా దుర్గారావు,పూజల శ్రీను, వేల్పుల నరసింహ, తమ్మిన ఆనంద్ కుమార్,మైలపిల్లి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## కెఎల్‌రావు పార్క్ వాకర్స్ నూతన కమిటీ ఎన్నిక



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3, (ఆంధ్రపత్రిక):** స్థానిక కేఎల్ రావు పార్క్ నందు జరిగిన సమావేశంలో అబ్దుల్ కలాం వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కొత్త కమిటీ అధ్యక్షునిగా బలివాడ శివకుమార్ పట్నాయక్, కార్యదర్శిగా జగ్గు పిల్ల శ్రీనివాసరావు ,కోశాధికారిగా బీరం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా పోతిన రమేష్ ,జంగాల సురేష్ ,సహాయ కార్యదర్శులుగా అడ్డూరి పాపారావు, జ్ఞానదేవ్ ,గౌరవ అధ్యక్షులుగా గుగ్గిలం విజయకుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శివకుమార్ పట్నాయక్ మాట్లాడు తూ కేఎల్ రావు పార్కు నందు మన కృషి ఫలితంగా ఇండో ర్ షటిల్ కోర్టుల ఏర్పాటు,వాకింగ్ ట్రాక్ నిర్మాణం జరిగాయన్నారు. అలాగే నూతన బాత్రూములను, ప్రత్యేక జిమ్లను ఐక్యతతో ఇవి అన్ని సాధించు కోగలిగామన్నారు. రాబోయే కాలంలో అసోసియేషన్ మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లే విధంగా ప్రయత్నం చేస్తామని చెప్పారు.

## 45వ డివిజన్‌లో ఎంపీ చిన్ని పుట్టినరోజు వేడుక



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 3, (ఆంధ్రపత్రిక):** విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని పుట్టినరోజు వేడుకల్లో భాగంగా 45వ డివిజన్ లో దేవరకొండ చక్రవర్తి సర్కిల్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం ఎస్ బేగ్ పాల్గొన్నారు. అలాగే టిడిపి పార్లమెంటు కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకృష్ణ ,జిల్లా అధికారి ప్రతినిధి సాయి సుధాకర్, నాయకులు బాబి, సతీష్, సాయి, దుర్గారావు, అనంత్,బాలు, వేణు,వెంకటేశ్వరరావు.,కిషోర్,దశరథ తదితరులు పాల్గొన్నారు.







ఒంగోలులోని ప్రకాశం భవనంలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియాని మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఈ సందర్భంగా పలు సమస్యలు మరియు అభివృద్ధి పనుల గురుంచి కలెక్టర్‌తో చర్చ.

# సీఎం చంద్రబాబుతో ఎస్ఆర్ఎం కులపతి భేటీ

- యూనివర్సిటీ అభివృద్ధి, విస్తరణ ప్రాజెక్టులపై చర్చ
- అన్ని విధాలా యూనివర్సిటీకి సహకరిస్తామని సీఎం హామీ

**అమరావతి, ఆగస్టు 03 (ఆంధ్రపత్రిక) :** ఎస్ఆర్ఎం విశ్వ విద్యాలయం వ్యవస్థాపక కులపతి, మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ టీఆర్ పారివేందర్, వర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ లు శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో భేటీ అయ్యారు. సచివాలయంలోని ముఖ్య మంత్రి కార్యాలయంలో సీఎం ను కలిసిన డాక్టర్ పారివేందర్ అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అభివృద్ధి, నూతన విస్తరణ ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, స్కిల్లింగ్ అకాడమీల ప్రాముఖ్యతలను ముఖ్యమంత్రికి వివరించిన డాక్టర్ సత్యనారాయణన్ ఇందుకోసం యూనివర్సిటీ చేపట్టనున్న నూతన ప్రాజెక్టులకు ప్రభుత్వ పరమైన సహకారం అవసరమని కోరారు.

యూనివర్సిటీ ఏర్పాటు సమయంలో జరిగిన ఒప్పందం మేరకు యూనివర్సిటీకి మరో 100 ఎకరాలను కేటాయించాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యూనివర్సిటీకి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబును కలిసిన వారిలో ఎస్ఆర్ఎం వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్కుమార్ అరోరా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (గ్రూప్) ఆచార్య డి నారాయణరావు, వైస్ ప్రెసిడెంట్ జానకిరామన్, రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్ లు ఉన్నారు.

# అమ్మ వారిని దర్శించుకున్న తాళ్ళాయపాలెం శివ స్వామిజీ



**ఇంద్రకీలాద్రి, విజయవాడ, ఆగస్టు 03 (ఆంధ్రపత్రిక) :** శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేసిన తాళ్ళాయపాలెం శివ స్వామిజీ వారు.. వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, శ్రీ అమ్మవారి దర్శనం కల్పించిన ఆలయ కార్యనిర్వాహనాధికారి కె ఎస్ రామరావు..శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ కార్యనిర్వాహణాధికారి గారు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు అందజేసినారు.





# శ్రీ మాతే నమః







విజయవాడలోని బుడమేరు వాగును వీఎంసీ ఆధ్వర్యంలో శనివారం శుభ్రం చేశారు.

ఆంధ్రపత్రిక ఫోటో : సి. హెచ్. విజయ భాస్కర్

## అటు విన్నపాలు...
# ఇటు విరాళాలు



- పార్టీ కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు, కార్యకర్తలు గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల నుండి విముక్తి కల్పించండి వైసీపీ నేతలు కబ్జా చేసిన భూములు తిరిగి ఇప్పించండి సీఎం చంద్రబాబుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చి అర్జీలు ఇచ్చిన బాధితులు రాజధాని, అన్నా క్యాంటీన్లకు పలువురు విరాళాలు
- అందజేత అమరావతికి గాజులు విరాళంగా ఇచ్చిన విజయవాడకు చెందిన మాణిక్యమ్మ అనే వృద్ధురాలు
- టీడీపీ సెంట్రల్ ఆఫీసులో వేల మంది ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన సీఎం
- మూడు గంటలకు పైగా నిలబడి వేల మంది సాధక బాధకాలు విన్న ముఖ్యమంత్రి

















Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com